


www.voodayam.com

Estd :1999

# వుదయం




సోమవారం, నవంబర్ 24 , 2025 | హైదరాబాద్ | సంపుటి : 26 | సంచిక :259| వెల : రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM TELUGU DAILY

/VOODAYAM Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

## స్వయంగా నేనే పర్యవేక్షిస్తా

- కనీవినీ ఎరుగని రీతిలో ఏర్పాట్లు ఉండాలి
- ప్రతినిధులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందీ కలగొద్దు
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్ల పరిశీలనలో సీఎం రేవంత్





హైదరాబాద్ ,నవంబర్ 23 (వుదయం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం డిసెంబరు 8,9 తేదీల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు తానే స్వయంగా పరిశీలిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆ సమ్మిట్‌కు సంబంధించి కనీవినీ ఎరుగని రీతిలో ఏర్పాట్లు ఉండాలని ఆయన ఆదేశించారు. ప్రతినిధులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందీ కలగొద్దని సూచించారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలోని భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబరులో నిర్వహించబోయే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను ఆదివారం ఆయన పరిశీలించారు. సమ్మిట్ కు ప్రపంచ వ్యాప్తం గా ప్రతినిధులు హాజరవుతారని సీఎం ఈ సందర్భంగా తెలిపారు. వివిధ దేశాల అంబాసిడర్లు కూడా పాల్గొనే అవకాశముందని చెప్పారు. అందువల్ల ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలనీ, పాస్ లు లేకుండా ఎవరు ఎంట్రీ కావడానికి వీలు లేదని స్పష్టం చేశారు. సమ్మిట్ కు సంబంధం లేని వారికి ఎట్టి పరిస్థితుల్లో ఎంట్రీ ఇవ్వకూడదని సూచించారు. శాఖల వారీగా పకడ్బందీగా అధికారులకు ఎంట్రీ ఉంటుందని అన్నారు. పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, పార్కింగ్ కు ఇబ్బందులు రాకుండా చూడాలని ఆదేశించారు. బందో బస్తు కు వచ్చే పోలీస్ సిబ్బంది కి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు. సమ్మిట్ కు హాజరయ్యే మీడియా కు తగిన ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు.

## ప్రముఖ రచయిత్రి డాక్టర్ సుధా దేవి ఆకస్మిక మృతి

- పలువురు సాహితీవేత్తలు సాంస్కృతిక సంస్థలు, రచయితల సంతాపం
- నేడు అంత్యక్రియలు



హైదరాబాద్ ,నవంబర్ 23 (వుదయం ప్రతినిధి): ప్రముఖ రచయిత్రి డాక్టర్ తెన్నేటిసుధా దేవి రామ రాజు ఆదివారం సాయంత్రం హైదరాబాద్ నల్ల కుంట లోని స్వగృహం లో ఆకస్మిక మృతి చెందారు. ఆమె వయస్సు 73ఏళ్ళు. సుధాదేవికి ఇద్దరు కుమారులున్నారు. ఆమె వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు సతీమణి. తెలుగు అకాడమీ లో ఉప సంచాలకులు గా 32 సంవత్సరాలు పని చేసి పదవీ విరమణ చేసిన తరువాత కూడా రచనా వ్యాసంగం వదల కుండా తెలుగు సామెతలు, నాటికలు రాశారు.. ఉదయ కాంతి అమ్మ కవితా సంపుటి, వ్యాస కదంబ, ఇలా పలు సాహిత్య ప్రక్రియలలో ఇరవైకి పైగా రచనలు చేసి పలు సంస్థల ద్వారా అవార్డులు అందుకున్నారు. డాక్టర్ సి నారాయణ రెడ్డి సతీమణి సుశీలా నారాయణ రెడ్డి అవార్డ్ ను కూడా ఆమె పొందారు. పది రోజుల క్రితం కూడా సుధా దేవి కథల సంపుటిని ఆమె ప్రచురణకు ఇచ్చారు. సుధా రామ రాజు మృతి వార్త తెలిసిన వెంటనే...పలువురు సాహితీ వేత్త లు పెద్ద ఎత్తున పార్థివ దేహాన్ని సందర్శించారు. సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు, నిర్మాత రామ సత్య నారాయణ సహా పలువురు ప్రముఖులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె వి రమణ, సాంస్కృతిక శాఖ పూర్వ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ ,ప్రస్తుత సంచాలకుడు డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి, డాక్టర్ సినారె కుమార్తె గంగ,
గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి, రసమయి సంస్థ డాక్టర్ ఏం కె రాము, యువ కళా వాహిని లంక లక్ష్మీ నారాయణ, కిన్నెర సంస్థ రఘురాం, అభినందన సంస్థ భవాని రాగ, సప్త స్వరాలు సంస్థ రాజ్య లక్ష్మి, కళా నిలయం సంస్థ సురేందర్, శ్రీ రామ సంస్థ చంద్రశేఖర్, సాహితీ వేత్త లు డాక్టర్ శంకరం, డాక్టర్ వోలేటి పార్వతీశం, పొత్తూరి సుబ్బారావు, పెద్దూరి వెంకట దాసు, మౌన్యశ్రీ, మల్లిక్, ఉగాండా తెలుగు సంఘం అధ్యక్షుడు బూరుగు పల్లి రాధా కృష్ణ, ప్రచురణ కర్త జ్యోతి వ ల్లభోజ్యుల, గాయని గాయకులు అమనీ, బాల కామేశ్వర రావు, రామా చారి, వినోద్ బాబు, రాధా రాణి, వై ఎస్ రామ కృష్ణ, చెన్నై నుంచి సినీ గీత రచయిత భువన చంద్ర తదితరులు తో పాటు సాంస్కృతిక విలేకరులు సంతాపం తెలిపారు. సుధాదేవి అంత్యక్రియలను సోమ వారం ఉదయం అంబర్ పేట లోని శ్మశాన వాటికలో నిర్వహిస్తున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఏబీపీ నెట్‌వర్క్ 'సదరన్ రైజింగ్ సమ్మిట్ 2025కు కేటీఆర్

**చెన్నైలో జరగనున్న సదస్సులో దక్షిణ భారతదేశ భవిష్యత్తుపై కీలక ప్రసంగం**



హైదరాబాద్ ,నవంబర్ 23 (వుదయం ప్రతినిధి): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఏబీపీ నెట్‌వర్క్ నిర్వహించనున్న ప్రతిష్టాత్మక సదరన్ రైజింగ్ సమ్మిట్ 2025'లో ప్రసంగించనున్నారు. ఈ సదస్సు మంగళవారం చెన్నైలోని ఐటీసీ గ్రాండ్ చోళాలో జరగనుంది. ఈ సందర్భంగా అక్కడి వేదికపై జరిగే చర్చా కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొని, దక్షిణ భారతదేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక మరియు సాంకేతిక పరిణామాలపై తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. 'సదరన్ రైజింగ్ సమ్మిట్' యొక్క మూడవ ఎడిషన్ ఈసారి "భవిష్యత్తుకు సిద్ధం: ఆవిష్కరణ, పరివర్తన, స్ఫూర్తి" అనే ఇతివృత్తంతో జరగనుంది. ఆర్థిక వృద్ధి, ఆరోగ్యం, విద్య, మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్యం, మరియు స్థిరమైన అభివృద్ధి వంటి అంశాలలో దక్షిణ రాష్ట్రాలు ఈ విధంగా ముందుకు సాగుతున్నాయో అంశంపై చర్చించడానికి ప్రభుత్వ ప్రతినిధులు, పరిశ్రమలు మరియు పౌర సమాజానికి చెందిన ప్రముఖులను ఈ సదస్సు ఒకే వేదికపైకి తీసుకురానుంది.

ఏబీపీ నెట్‌వర్క్ తమ ఆహ్వానంలో, కేటీఆర్ వంటి నాయకులు పాల్గొనడం కేవలం తెలంగాణకే కాకుండా, యావత్ భారతదేశ భవిష్యత్తును నిర్దేశించడానికి దోహదపడుతుందని పేర్కొంది. ఈ కార్యక్రమంలో కేటీఆర్ తెలంగాణ సాధించిన ప్రగతి, భారతదేశ వృద్ధిలో దక్షిణ రాష్ట్రాల పాత్ర, అలాగే తయారీ , ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ.ఐ.), ఆవిష్కరణల ఆధారిత రంగాలలో వస్తున్న కొత్త అవకాశాలపై తన అభిప్రాయాలను పంచుకోనున్నారు.




## సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలు-హాజరైన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ ,నవంబర్ 23 (వుదయం ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ లోని పుట్టపర్తిలో ఆదివారం నిర్వహించిన సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనటం తనకు దక్కిన అరుదైన గౌరవం, అవకాశమని సీఎం ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రేమతో ఏదైనా సాధించొచ్చని సాయిబాబా నిరూపించారని తెలిపారు. మానవ సేవే మాధవ సేవ అని నమ్మి విద్య, వైద్యంతో పాటు ప్రజలకు మంచినీటి కష్టాలను దూరం చేసిన ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. శతజయంతి ఉత్సవాల్లో ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు అమూల్యం

- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ.చిన్నా రెడ్డి
- మేవా ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్మారక రాష్ట్ర సదస్సు




హైదరాబాద్ ,నవంబర్ 23 (వుదయం ప్రతినిధి): భారతదేశ స్వాతంత్ర సమరంలో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చేసిన సేవలు అమూల్యమైనవని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్ టోలిచౌకిలోని వీఐపీ పాఠశాల కాన్ఫరెన్స్ హాల్ లో తెలంగాణ ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ ( మేవా ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ పేరిట నిర్వహించిన స్మారక సదస్సులో చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సమరం దండి సత్యాగ్రహం నిర్వహించినప్పుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులుగా ఉన్నారని, మౌలానా నెహ్రూ, గాంధీల సమకాలికుడని, ఆధునిక భారత నిర్మాణంలో ఆయన ప్రవేశ పెట్టిన సంస్కరణలు విద్యా విధానానికి ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పేర్కొన్నారు.ప్రత్యేక ఆహ్వానితుగా పాల్గొన్న రిటైర్డ్ ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటివ్ ఎంజి అక్బర్ మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యా విలువలు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో సేవలు అందించిన 65 మంది అన్ని క్యాడర్ల ప్రభుత్వ ముస్లిం, ముస్లిమేతర ఉద్యోగ ఉపాధ్యాయులకు ఉత్తమ సేవా అవార్డులతో సత్కరించారు. ఈ సమావేశానికి మేవా రాష్ట్ర శాఖ అధ్యక్షులు షేక్ ఫరూక్ హుస్సేన్ అధ్యక్షత వహించగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వహీద్ షా, వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ మౌజమ్ అలీ ఖాన్, రాష్ట్ర నాయకులు మహమ్మద్ జావిద్ అలీ, తఫియోద్దీన్, హిదాయతలి ఆరిఫ్, అమీర్ పాష, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు అధిక సంఖ్యలో ముస్లిం ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నెల రోజులైంది..

- మీరిచ్చిన మాట నిలబెట్టుకుంటారా? లేదా?
- టిమ్స్ నిర్మాణాన్ని పూర్తి చేయటంలో సర్కారు విఫలం
- మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శలు



హైదరాబాద్ ,నవంబర్ 23 (వుదయం ప్రతినిధి): నెల రోజుల్లో హైదరాబాద్‌లోని సనత్ నగర్ టిమ్స్ లో రోగులకు వైద్య సేవలు ప్రారంభమవుతాయని అక్టోబర్ 23న ప్రభుత్వం ప్రకటించిందని మాజీ మంత్రి, బీఆర్ ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు గుర్తు చేశారు. ప్రభుత్వం చెప్పిన గడువు ఆదివారంతో పూర్తయిందని ఆయన తెలిపారు. మరి టిమ్స్‌ను ప్రారంభిస్తున్నారా? లేదా? అని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో గప్పాలు కొట్టడం తప్ప, టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవడానికి ప్రభుత్వం చేస్తున్న కృషి శూన్యమని విమర్శించారు. ఆసుపత్రుల ప్రారంభం పై రెండేళ్లుగా డేట్లు, డెడ్ లైన్లు మార్చడం తప్ప సర్కారు చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరు చూస్తే తనికెళ్ళ భరణి చెప్పే కవిత్వం లాగా చెల్లికి పెళ్లి.. జరగాలి మళ్ళీ మళ్ళీ అన్నట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ భూములను తెగనమ్మడంపై ఉన్న శ్రద్ధ, ప్రజలకు వైద్య సేవలు అందించే ఆసుపత్రుల మీద లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. సనత్ నగర్, అల్వాల్, ఎల్బీ నగర్ టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణ పనుల విషయంలో ప్రభుత్వ తీరు చూస్తే నత్త కూడా ఆత్మహత్య చేసుకుంటుందని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## ఢిల్లీ పేలుడు కేసులో వెలుగులోకి వెన్నులో వణుకు పుట్టించే కుట్రలు



న్యూ ఢిల్లీ: ఢిల్లీ పేలుడు కేసులో దర్యాప్తు సాగుతున్నా కొద్ది వెన్నులో వణుకు పుట్టించే కుట్రలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా ఆత్మాహుతి బాంబర్ ఉమర్ మొహమ్మద్ తనను తాను కరుడుగట్టిన ఉగ్రవాదులు బుర్హాన్ వానీ, జకీర్ మూసాకు వారసుడిగా భావించేవాడని తేలింది. అతడు 2023 నుంచే ఐఈడీల తయారీపై పరిశోధన చేస్తున్నట్లు వెల్లడైంది.అతడు పేలుడు పదార్థాలతో చాలా ప్రయోగాలు చేసేవాడని పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. దాడుల విషయంలో మిగిలిన వారితో అభిప్రాయభేదాలు రావడంతో మరో ఉగ్రవాది ఆదిల్ రాథర్ పెళ్లికి ఉమర్ హాజరుకానట్లు గుర్తించారు.

కశ్మీర్‌లో ముఫ్తీ ఇర్ఫాన్ అరెస్టు విషయం తెలియగానే అక్టోబర్ 18న హడావుడిగా ఖాజీగుండకు వెళ్లి మిగిలిన తమ గ్రూప్‌లోని సభ్యులను అప్రమత్తం చేసినట్లు తెలిసింది.ఫరీదాబాద్ ఉగ్రకుట్రలో పాత్ర ఉన్న ముజమ్మిల్, ఆదిల్, ముఫ్తీ ఇర్ఫాన్‌లు అల్‌ఖైదా భావజాలంతో పనిచేస్తుంటే.. ఉమర్ మాత్రం ఐసిస్ తరహాలో పని చేయాలని భావించేవాడు. ఈ బృందంలో కొందరు అఫ్గానిస్థాన్‌కు కూడా వెళ్లేందుకు విఫలయత్నం చేశారు. ఈ గ్రూపులో ఉమర్ లెక్కలేకుండా నిధులు ఖర్చుపెట్టడంపై అభిప్రాయభేదాలున్నాయి. ఈ నిధుల్లో అత్యధిక భాగం మహిళా సభ్యురాలైన డాక్టర్ షాహీన్ నుంచి లభించాయి.

## పెళ్లి బాజాలు మోగాల్సిన ఇంట్లో చావు డప్పులు

**కన్న కూతురుకు పెళ్లి ఏర్పాట్లు చేస్తుండగా తండ్రి రోడ్డు ప్రమాదంలో మృతి**

వికారాబాద్ ,నవంబర్ 23 (వుదయం ప్రతినిధి): పెళ్లి బాజాలు మోగాల్సిన ఇంట్లో చావు డప్పులు మోగుతున్నాయి. కన్న కూతురుకు పెళ్లి ఏర్పాట్లు చేస్తుండగా తండ్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా తాండూరులో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సగెంకుర్దు గ్రామంలో అనంతప్ప అనే వ్యక్తి తన కూతురు అవంతి పెళ్లి ఘనంగా చేయాలనుకున్నాడు. దగ్గర బంధువుతో ఆదివారం పెళ్లి చేయాలని నిర్ణయం తీసుకున్నారు. పెళ్లి పనులలో భాగంగా అనంతప్ప యాలాల్ కు వెళ్లి తిరిగి వస్తుండగా అతడి బైక్ స్కిడ్ అయ్యింది. వెంటనే అతడిని తాండూరులోని ఓ ఆస్పత్రికి తరలించారు. తలకు బలమైన గాయం కావడంతో మెరుగైన చికిత్సనిమిత్తం హైదరాబాద్ కు తరలించారు. హైదరాబాద్ లో ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశాడు. దీంతో మృతదేహాన్ని సొంతూరు తీసుకొచ్చారు. పెళ్లి కోసం వేసిన టెంట్ కిందనే తండ్రి మృతదేహం కనిపించడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. సగెంకుర్ధ గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

## విద్యుత్ బస్ లను ఆర్టీసీలే నడిపించేలా విధాన మార్పు చేయాలి

- నిధులు, సబ్సిడీలు, వయబిలిటీ గ్యాప్ ఫండ్ ఆర్‌టీసీలకు ఇవ్వాలి
- ఆర్‌టీసీల రక్షణ కోసం ప్రజలను కలుపుకొని కార్మికులు ఐక్యంగా పోరాడాలి.
- ఏ.ఐ.ఆర్.టీ.డబ్ల్యూ.ఎఫ్. ఆధ్వర్యంలో చెన్నై లో జరిగిన సదస్సు పిలుపు

హైదరాబాద్ ,నవంబర్ 23 (వుదయం ప్రతినిధి): దేశం లోని మొత్తం 56 ఆర్టీసి లను ప్రైవేట్ పెట్టుబడుదారులకు అప్పచెప్పడానికే పొల్యూషన్ కంట్రోల్ పేరుతో విద్యుత్ బస్ లను తీసుకు వస్తున్నారని, ఈ విధానం లో మార్పులు చేసి విద్యుత్ బస్ లను కొనేందుకు, నిర్వహించేందుకు, ఆపరేట్ చేసేందుకు అవకాశం ఇవ్వాలని, ఇందుకోసం ప్రజలను కలుపుకొని పోరాటం చేయాలని సీఐటీయూ అఖిల భారత ఉపాధ్యక్షులు సౌందర్ రాజన్ పిలుపు ఇచ్చారు."విద్యుత్ బస్ ల విధానం లో మార్పులు చేయాలి – ఆర్టీసీ లను రక్షించాలని" చెన్నై లో ఆదివారం జరిగిన సదస్సు కు ఏ.ఐ.ఆర్.టీ.డబ్ల్యూ.ఎఫ్. జాతీయ అధ్యక్షులు ఆర్. కరుమలయన్ అధ్యక్షోపన్యాసం చేసారు. సదస్సు ప్రారంభ ఉపన్యాసం చేస్తూ ప్రభుత్వ వైఖరులు– ప్రజా రవాణా పై ప్రభావం గురించి వివరించారు. ఏ.ఐ.ఆర్.టీ.డబ్ల్యూ.ఎఫ్. వైస్ ప్రెసిడెంట్, ఎస్.టీ.యూ. సెక్టార్ కమిటీ కన్వీనర్ కామ్రేడ్ అరుముగ్ నాయనార్ సదస్సు ముసాయిదా ను ప్రవేశ పెట్టారు. ఆర్టీసీలు, ఆర్టీసీ కార్మికులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు– పరిష్కారా లు ఆ ముసాయిదాలో వివరించారు.

## సోషల్ మీడియా ఇంచార్జిని పరామర్శించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



అచ్చంపేట ,నవంబర్ 23 (వుదయం ప్రతినిధి): అచ్చంపేట మండలం సోషల్ మీడియా ఇంచార్జిని పరామర్శించి, వారి బాగోగులు అడిగి తెలుసుకుంటూ,మనోధైర్యం తెలుపుతున్న.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, తమిళనాడు రాష్ట్ర ఎఐసిసి పరిశీలకులు, జిల్లా డిసిసి అధ్యక్షులు, అచ్చంపేట శాసనసభ్యులు డా. చిక్కుడు వంశీకృష్ణ

## దౌలాపూర్ లో ఇందిరమ్మ చీరలు పంపిణీ

**జిల్లా యువజన నాయకులు చిలుకూరి మహేందర్ రెడ్డి**



జగదేవపూర్, నవంబర్ 23 (వుదయం ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వం మహిళా ఉన్నతి – తెలంగాణ ప్రగతి ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగాసిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామపంచాయతీ వద్ద ఆదివారం ద్వాక గ్రూప్ మహిళా సంఘాలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చిలుకూరి మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనచేతుల మీదుగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఒక ఆడపడుచుకు ప్రభుత్వం ఇచ్చే చీర ఆడపడుచు లాంఛనంగా భావించి ఇందిరమ్మ స్ఫూర్తితో చీరను స్వీకరించాలని ఆయన కోరారు. వచ్చే రోజుల్లో రేవంత్ రెడ్డి సర్కార్ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో మహిళలకు మంచి గౌరవం దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో ఇటిక్యాల సుధాకర్ రెడ్డి, కుకునూరి కృష్ణ, పోకల ఐ లేని, కొన్నే జయమ్మ మహేందర్ యాదవ్, పోకల మంజుల, గొడుగు పుష్పలత, మంజే నర్సమ్మ, శివ దాస్,జూపల్లి భాస్కర్, దేశెట్టి భాస్కర్, గోదల శ్రీనివాస్ రెడ్డి, ఇరమైన దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జయంతి ఉత్సవాలు



పెద్దపల్లి ,నవంబర్ 23(వుదయం ప్రతినిధి) :ఈరోజు పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా గారి జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా సత్య సాయి బాబా గారి చిత్రపటానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు గారు పూలమాలవేసి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి సురేష్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్ జిల్లా సత్యసాయి సేవా ట్రస్ట్ కన్వీనర్ లక్ష్మీనారాయణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## గర్భిణీ స్త్రీ మిస్సింగ్ కేస్

హైదరాబాద్/గోషామహల్ డేట్ లైన్ పెట్టాండీ ,నవంబర్ 23 (వుదయం ప్రతినిధి): తేదీ: 18-11-2025 రోజు తన భార్య కనిపించడం లేదని శివ కుమార్ అనే వ్యక్తి సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. విచారణలో, ప్రెగ్నెన్సీ విషయంపై తానే సృష్టించిన అబద్ధం బయటపడుతుందనే మనస్తాపంతో శివ భార్య ఎవరికి చెప్పకుండా తిరుపతి దేవస్థానానికి వెళ్లినట్లు తెలిసింది. పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేసి సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా ఆమె ప్రయాణాన్ని గుర్తించారు. తేదీ 22-11-2025 రాత్రి తిరుపతిలో ఆమెను గుర్తించి సురక్షితంగా సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి, కౌన్సిలింగ్ ఇచ్చి అనంతరం బంధువుల సంరక్షణకు అప్పగించారు. సుల్తాన్‌బజార్ పోలీసుల వేగవంతమైన చర్య వల్ల మిస్టరీ మిస్సింగ్ కేసు విజయవంతంగా పరిష్కరించబడింది అని సుల్తాన్ బజార్ పోలీసులను ఉన్నతాధికారులు ప్రశంసించడం జరిగింది.

## ఉట్నూరులో ఆదివాసీల ధర్మయుద్ధం బహిరంగ సభ

ఉట్నూరు ,నవంబర్ 23 (వుదయం ప్రతినిధి): ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరులో నిర్వహించిన ఆదివాసీల ధర్మయుద్ధ బహిరంగ సభకు ప్రజలు భారీగా తరలి వచ్చారు. ఎస్టీ జాబితా నుంచి చట్ట బద్ధతలేని వారిని తొలగించాలనే ప్రధాన డిమాండ్‌తో ఈ బహిరంగ సభ నిర్వహించారు. బహిరంగ సభ ఏర్పాట్లను లా అండ్ ఆర్డర్ డీజీ మహేశ్ భగవత్ పరిశీలించారు.

# ఘనంగా సత్య సాయి బాబా శతజయంతి జన్మదినోత్సవ వేడుకలు....

**బాబా వారికి సామూహిక అభిషేక పూజలు..వేద పఠనం..**
**శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేశ్ రెడ్డి ప్రత్యేక పూజలు.. ఘనంగా సన్మానం..**
**ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో వస్త్రాలు, రగ్గులు పంపిణీ...**
**ఆస్పత్రి ఆవరణలో 1500 మందికి అన్న ప్రసాదం పంపిణీ.....**



నాగర్ కర్నూల్ నవంబర్ 23(వుదయం ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని భగవాన్ శ్రీ సత్యసాయి మందిరంలో శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నాడు తెల్లవారుజామున పట్టణంలో మహానగర సంకీర్తన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆలయంలో స్వామివారికి విశేష ద్రవ్యాలతో సామూహిక అభిషేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక సాయి భజనలు చేశారు. సత్య సాయి సేవా సమితి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్ మాట్లాడుతూ బాబా వారి శతజయంతి ఉత్సవాలలో సేవా కార్యక్రమాల విశిష్టతను తెలిపారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సత్యసాయి అన్నప్రసాద హాల్ లో బాబా వారికి హారతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సత్యసాయి సేవా సమితి, సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ వారు నిర్వహిస్తున్న అన్న ప్రసాద కార్యక్రమాన్ని అన్న ప్రసాద పంపిణీ చేస్తూ రాజేష్ రెడ్డి స్వయంగా ప్రారంభించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగి సహాయకులు మరియు పట్టణ వాసులు 1500 మంది పైగా అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఆస్పత్రిలో రోగులకు వస్త్రాలు మరియు రగ్గుల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కుచ్చుకుల్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు.శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు హాకీం మురళి, ప్రధాన కార్యదర్శి ఏలిమే ఈశ్వరయ్య లు ఘనంగా శాలువలతో సన్మానించారు.ఆయన వెంట మార్కెట్ చైర్మన్ రమణారావు, ముఖ్య కార్యకర్తలు ఉన్నారు. సాయంత్రం సాయి బాబా మందిరంలో వేదమును పటిస్తూ బాబా జన్మదిన కార్యక్రమాలను ప్రారంభించారు. ప్రత్యేకంగా సాయి భజనలు సామూహికంగా చేశారు. బాల వికాస్ విద్యార్థులచే నిర్వహించిన సంస్కృతి క కార్యక్రమాలు పలువురిని అలరించాయి. బాబ వేషధారణలో తో కేక్ కటింగ్ నిర్వహించారు. ప్రసాద పంపిణీ చేశారు. ఆలయ పూజారి రాజశేఖర్ శర్మ మరియు పలు విభాగాల కన్వీనర్లు స్వామి వారికి ప్రత్యేకంగా మహా మంగళ హారతిని సమర్పించారు.ఈ కార్యక్రమంలో సత్య సాయి సంస్థ విభాగాల కన్వీనర్లు, సభ్యులు, భక్తులు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**టీయూడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి**
**ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్ల ప్రక్రియ ప్రారంభించాలని కోరిన జర్నలిస్టులు**




పెద్దపల్లి ,నవంబర్ 23(వుదయం ప్రతినిధి) :దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని శనివారం టీయూడబ్లుజేఫ్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి పైడాకుల భిక్షపతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు దారుణంగా మారాయని, అనేక ఒడిదొడుకుల మధ్య వృత్తి బాధ్యతలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండే మీడియాకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకారం అందించాలని, జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

**ఇండ్ల స్థలాలు కేటాయించాలి..**

రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో ఏళ్లుగా వృత్తి బాధ్యతలు నిర్వహిస్తున్న అనేక మంది జర్నలిస్టులకు కేటాయించేలా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో జర్నలిస్టులకు అనుకూలంగా కొత్త విధానం ద్వారా ఇండ్ల స్థలాలు ఇచ్చేలా ప్రభుత్వం ఆలోచించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జర్నలిస్టులకు కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని, వెంటనే హెల్త్ కార్డులు జారీ చేసి ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం అందేలా ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరారు.

అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలి..

కొత్త అక్రిడిటేషన్ కమిటీలను ఏర్పాటు చేసి వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త అక్రిడిటేషన్ కార్డులివ్వాలివ్వాలని ఆ వినతిపత్రంలో కోరారు. దీంతో పాటు ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలన్నారు. పలు సంఘటనల్లో రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని, దీని కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తేవాలని కోరారు.

**మహిళా జర్నలిస్టులను ప్రోత్సహించాలి..**

జర్నలిజంలో మహిళలది ప్రత్యేక స్థానమని ఆ జర్నలిస్టులకు పని చేసే కార్యాలయం నుంచి ఇంటి వరకు రాత్రి పూట రవాణా సదుపాయం కల్పించాలని, ప్రభుత్వం మీడియా సంస్థలు వారికి ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కోరారు.

**ఎంపానల్‌లో చేర్చాలి..**

అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలన్నింటికి అవకాశం కల్పించి వాటిని ఎంపానెల్మెంట్లో చేర్చి వారికి కూడా ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని అవకాశాలు కల్పించాలి. జర్నలిస్టుల దయనీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వెంటనే పై సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకునేలా ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కోరారు. టీయూడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భిక్షపతి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కమిటీ, కలెక్టరేట్ ఏవో దురుశెట్టి శ్రీనివాసకు ఈ వినతిపత్రాన్ని అందజేశారు. ఆయన వెంట జర్నలిస్టులు, కమిటీ సభ్యులు రమేష్, రాజు, శివ, లింగన్న, పూసల రవి, కోటేష్, క్రాంతికిరణ్, రాజ్ కుమార్, సంపత్ కుమార్,శోభన్ బాబు, ఉన్నారు.

# మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం



రంగారెడ్డి జిల్లా ,నవంబర్ 23 (వుదయం ప్రతినిధి): మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ వారిని ఉన్నత స్థానంలో నిలుపుతామని రాష్ట్ర ఐటిచ, పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన "ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ" కార్యక్రమంలో రాష్ట్ర ఐటిశ పరిశ్రమల శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం. ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయాలని ప్రజాప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 108 వ జయంతి సందర్భంగా రాష్ట్రంలోని దాదాపు కోటి మంది మహిళలకు ఇందిరా మహిళా శక్తి పంపిణీకి శ్రీకారం చుట్టారు. రాష్ట్రవ్యాప్తంగా "మహిళల ఉన్నతి–తెలంగాణ ప్రగతి" ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం పేరిట చీరలను పంపిణీ చేయడం జరుగుతుందని, మహిళా సంఘాల సభ్యులకు, అలాగే 18 ఏళ్లు నిండిన ఆడపడుచులందరికీ గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల చీరలు, పట్టణాల్లో 35 లక్షల చీరల చొప్పున మొత్తం దాదాపు కోటి చీరలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాలు నిర్ణయించిన మోడల్ చీరలను పంపిణీకి ఎంపిక చేశామని తెలిపారు. గ్రామ, మండల సమాఖ్య బాధ్యులు చీరల పంపిణీ బాధ్యతను తీసుకొని ప్రతి మహిళకూ చీరలు అందేలా చూడాలని అన్నారు. మహిళలు ఐక్యంగా ఉండాలనే సందేశంతో చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఎటువంటి సమస్యలున్నా పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని అన్నారు. రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు, క్యాంటీన్లు, పెట్రోల్ బంకుల ఏర్పాటు, బస్సుల కొనుగోలు వంటి వ్యాపారంలో మహిళా సంఘాలకు ప్రభుత్వం తోడ్పాటునిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూస్తోందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లలోపు ఉచిత కరెంటు, సన్న బియ్యం పంపిణీ, తదితర సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.

ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా ఎదిగాలని మహిళలు అన్ని రంగాలలో ముందుండాలనే ఉద్దేశంతో సోలార్ పవర్ ప్లాంట్ లు, ఆర్టీసీ బస్సుల కేటాయింపు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ లో భాగస్వామ్యం చేస్తుందన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధిని సాధించి రాష్ట్ర ప్రగతికి తోడ్పాటు అందించాలన్నారు.

అనంతరం మంత్రి శ్రీధర్ బాబు కార్యక్రమానికి హాజరైన వారితో కలిసి జిల్లాలోని మహిళా సమాఖ్య సంఘాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల లాంఛనంగా పంపిణీ చేశారు. జీవన్ జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య సంఘానికి 6 వందల 34 కోట్ల 68 లక్షల చెక్కును మంత్రి ఈ సందర్భంగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, టియుఎఫ్ఐడిసి ఛైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డి, శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, ఆర్ అండ్ బి ఛైర్మన్ మాల్ రెడ్డి రాంరెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీ చిలుక మధుసూదన్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత, సంబంధిత అధికారులు, జిల్లాకు చెందిన డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి కొప్పుల.ఈశ్వర్



ధర్మపురి నవంబర్ 23(వుదయం విలేకరి):ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామ వాస్తవ్యులు,శ్రీనివాస పారాబోయిల్డ్ రైస్ మిల్ యజమాని సాయిని శ్రీనివాస్ కనిష్ఠ పుత్రిక లక్ష్మీ శివసాయి ల వివాహ మహోత్సవానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి,సంగి సత్తెమ్మ, హరిచరణ్ రావు,సౌళ్ళ భీమయ్య, అయ్యోరి రాజేష్,ఓడ్నాల.మల్లేశం, మహిపాల్ రెడ్డి ఉన్నారు.

## పుట్టపర్తి సత్యసాయి బాబా శతజయంతి వేడుకలు పురస్కరించుకొని..






సంగారెడ్డి జిల్లా, పటాన్చేరు టౌన్ ,నవంబర్ 23 (వుదయం ప్రతినిధి): పటాన్చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో గల సత్యసాయిబాబా దేవాలయాన్ని దర్శించుకుని.. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. మనుషుల్లో దేవుడిని చూసిన మహోన్నత వ్యక్తి సత్య సాయి బాబా అని కొనియాడారు. ప్రభుత్వాలు చేయని పనులు సైతం ప్రజల కోసం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. హాజరైన అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, రామిరెడ్డి, తదితరులు.

## విద్యార్థుల పాఠశాలలను క్షేత్ర స్థాయిలో పరిశీలన కలెక్టర్




సిద్దిపేట, 23 నవంబర్ (వుదయం ప్రతినిధి) : సిద్దిపేట అర్బన్ మండలం ఆదివారం కేసిఆర్ నగర్ లోని డబుల్ బెడ్ రూమ్ లలో కొనసాగుతున్న ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల (ఉర్దూ మీడియం) లను జిల్లా కలెక్టర్ హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డబుల్ బెడ్ రూం లలో కొనసాగడంలో చాలా ఇబ్బందులు, సమస్యలు ఎదురవుతున్నాయని విద్యాధికారి కలెక్టర్ దృష్టికి తెచ్చారు. 3 పాఠశాలలు కలిసి 350పైగా విద్యార్థులు చదువుతున్నారు. కెసిఆర్ నగర్ ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలం ఉన్నందున శాశ్వత భవనం కోసం ఇంజనీరింగ్ అధికారులతో కావలసిన గదుల ఆధారంగా ఎస్టిమేట్ తయారుచేయాలని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు. అంతకుముందు కె సి ఆర్ నగర్ లో గల ఫంక్షన్ హాల్ ను పరిశీలించి నైపుణ్య శిక్షణ కేంద్రం మూసివేసిన తర్వాత ఎవ్వరు పట్టించుకోకుండా నిరుపయోగంగా ఉన్నందున ఫంక్షన్ హాల్ మొత్తం శుభ్రం చెయ్యాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత కుమార్ ను ఆదేశించారు. ఎవరైనా ప్రభుత్వ భవనాలను, ఆస్తులను ధ్వంసం చేస్తే చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## చిన్నారికి పెద్ద కష్టం..

రంగశాయిపేట, ,నవంబర్ 23 (వుదయం ప్రతినిధి): ఆడిపాడాల్సిన వయసులో ఏడేళ్ల వేదిత్ ప్రాణాంతకమైన బ్రెయిన్ ట్యూమర్‌తో పోరాడుతున్నాడు. వరంగల్ శివనగర్ ప్రాంతానికి చెందిన కల్వచెర్ల శ్రీను–సౌజన్య దంపతుల చిన్న కుమారుడు వేదిత్ రెండు నెలల క్రితం అకస్మాత్తుగా తీవ్రమైన తలనొప్పి, పదేపదే వాంతులు, మైకం, అస్పష్టమైన దృష్టితో విలవిల్లాడాడు. తల్లిదండ్రులు హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తీసుకెళ్లి పరీక్షలు చేయించారు. ఎంఆర్ఐ స్కానింగ్ చేసిన వైద్యులు మెదడులో పెద్ద కణితి ఉన్నట్లు గుర్తించారు. ఈ వ్యాధి పిల్లల్లో కనిపించే అరుదైన, తీవ్రమైన మెదడు క్యాన్సర్ అని తేలింది. వైద్యబృందం అక్టోబరు 19న న్యూరోసర్జరీ చేశారు. శస్త్రచికిత్సతో 70 శాతం సమస్య తీరింది. ప్రస్తుతం ఇంటివద్ద ఉన్న వేదిత్ ఎడమ వైపు అవయవాలు పనిచేయక అచేతన స్థితిలో ఉన్నాడు. ఫిజియోథెరపీ, స్పీచ్‌థెరపీ చేయిస్తున్నారు. రాబోయే రోజుల్లో రేడియేషన్, కీమోథెరపీ చేయించాలని, బాలుడికి రూ.50–70 వేల విలువైన ఇంజెక్షన్లు చేయించాల్సి ఉంటుందని, రూ.10 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పినట్లు బాలుడి తండ్రి తెలిపారు. మెడికల్ రిప్రజంటేటివ్‌గా పనిచేస్తున్న తాను కుమారుడి ఆరోగ్యం కోసం ఇప్పటికే రూ.5 లక్షలకు పైగా ఖర్చు చేశానని, ఈ చికిత్సకు ఆరోగ్యశ్రీ కూడా వర్తించదని, మానవతావాదులు స్పందించి తన బిడ్డను కాపాడాలని ఆయన వేడుకుంటున్నారు. వివరాలకు 77806 07790 నంబరును సంప్రదించాలని కోరారు.

# తీగుల్ లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం - భానుప్రకాష్‌రావు**



జగదేవపూర్, నవంబర్ 23 (వుదయం ప్రతినిధి)మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా సీఎం రేవంత్ రెడ్డి మహిళల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు అన్నారు, ఇందిరా మహిళ శక్తి చీరాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భాను ప్రకాష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి పని చేస్తుందని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలను తీసుకొంరావడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో అందించిన చీరల కంటే కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న చీరలు నాణ్యతగా ఉన్నాయని మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. చీరలను ప్రతి మహిళకు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసి వైస్ మాజీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులుయువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బూనరీ రాజు, చౌదరి కరుణాకర్, గోవిందు మనోజ్ , తోందూరి వెంకట్ రెడ్డి, ఐలయ్య, సి పి సి నాయకుడు భిక్షపతి, మహిళా సంఘాలు, గ్రామ మహిళలు,గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరాయ జాతరకు భారీ ఏర్పాట్లు బందోబస్తు ఏర్పాట్లపై ఏసీబీ సదానందం

**సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్**




హుస్నాబాద్ కోహెడ ,నవంబర్ 23 (వుదయం ప్రతినిధి): ?చారిత్రక ప్రాధాన్యత కలిగిన శ్రీ ప్రతాప సింగరాయ లక్ష్మీనరసింహస్వామి జాతర నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్న నేపథ్యంలో, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పటిష్టమైన భద్రతా ఏర్పాట్లపై ఉన్నతాధికారులు నేడు సమీక్ష నిర్వహించారు.?హుస్నాబాద్ ఏసీపి సదానందం , హుస్నాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కొద్ర శ్రీనివాస్, కోహెడ ఎస్సై గారు బందోబస్తు ప్రణాళికలో భాగంగా కోహెడ మండలంలోని కూరెళ్ల, తంగళ్లపల్లి, గుండారెడ్డిపల్లి, బస్వాపూర్ గ్రామాలకు మధ్య ఉన్న గుట్ట పరిసరాలను సందర్శించారు. కొండ గుహలో కొలువై ఉన్న స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన చర్యలు, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, క్యూలైన్ల నిర్వహణపై అధికారుల బృందం క్షుణ్ణంగా పరిశీలన జరిపింది.??ప్రతి ఏటా మాఘ శుద్ధ అమావాస్య రోజున సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు కేవలం ఒక్కరోజు మాత్రమే జరిగే ఈ జాతరకు స్థానికులతో పాటు మహారాష్ట్రలోని పూణే, సోలాపూర్ వంటి సుదూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తారు. ఈ ఏకదిన జాతర సందర్భంగా లక్షలాది మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు.?కాకతీయుల కాలంలో, అంటే 11 నుంచి 13వ శతాబ్దం మధ్యలో, సింగరాయ అనే ఇంజనీరు ఇక్కడ ప్రాజెక్టు నిర్మాణం కోసం వచ్చి, ప్రకృతి సౌందర్యానికి ముగ్ధుడై కొండపై లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని నిర్మించి కొలువుదీరినట్లు చరిత్రకారులు వెల్లడించారు. స్వామివారిని దర్శించుకుంటే ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అంతేగాక, పశ్చిమ దిశగా ప్రవహించే మోయతుమ్మెద వాగు పవిత్ర జలాల్లో స్నానం ఆచరిస్తే సర్వ రోగాలు నయమవుతాయని భక్తుల నమ్మకం. దూర ప్రాంతాల నుంచి వచ్చేవారు ఒక్కరోజు ముందే బంధువుల ఇళ్లకు చేరుకుని, ఉదయాన్నే అందరూ కలిసి సింగరాయ జాతరకు బయలుదేరడం ఇక్కడ ఆనవాయితీ.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అవినాష్ జన్మదిన వేడుకలు



పెద్దపల్లి,నవంబర్ 23:(వుదయం ప్రతినిధి) :యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి అవినాష్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు ఆయన స్నేహితులు ఆదివారం పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బొంకూరి అవినాష్ కేక్ కట్ చేశారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై అవినాష్‌కి పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.యువతకు ఆదర్శంగా నిలుస్తూ,పార్టీ బలోపేతానికి ఆయన అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు.ఈ వేడుకల్లో అసెంబ్లీ అధ్యక్షుడు ముత్యాల నరేష్,మండల అధ్యక్షుడు జడల రాజు, కాల్వ శ్రీరాంపూర్ మండల అధ్యక్షుడు సోన్నాయి టెంకం శివరామకృష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శి మనోజ్,పట్టణ అధ్యక్షుడు శ్రావణ్,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి తిరుమలేష్ తోపాటు యూత్ కాంగ్రెస్ ఆయుబ్,రాజ్ కుమార్,నతీష్,పవన్ కుమార్,ప్రణయ్,సాయిరాం,రాహుల్ తదితరులు పాల్గొని బొంకూరి అవినాష్‌కి తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం



నిజాంసాగర్, నవంబర్ 23(వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామంలో ఆదివారం పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ మనోజ్‌కుమార్ చేతుల మీదుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపడుచులకు అందజేస్తున్న ఇందిరమ్మ చీరలను ఆయన మహిళలకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి కొరకు ఎనలేని కృషి చేస్తుందని కొనియాడారు. అందుకే ప్రజలు కూడా ఎల్లప్పుడు కాంగ్రెస్ వెంటే నడుస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుర్రపు శ్రీనివాస్ పటేల్, వెంకటేశంపటేల్, డీఆర్‌డీఏ డీపీఎం సాయిలు,
ఐకేపీ ఏపీఎం ప్రసన్న రాణి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమమే ప్రజాప్రభుత్వ లక్ష్యం

**కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు కా సారపు.బాలగౌడ్**




ధర్మపురి నవంబర్ 23 (వుదయం విలేఖరి): మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యం గా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని నేరెళ్ల కాంగ్రెస్ గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు కాసారపు బాల గౌడ్ పేర్కొన్నారు.శనివారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదే శాల మేరకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మత్స్యకారులతో కలిసి గ్రామ తుంగమందం కొండవేణి కుంట చెరువు,గుండి కుంట చెరు వులలో 51వేల2వందల చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా బాలగౌడ్ మాట్లా డుతూ మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అందులో భాగంగానే ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ షేర్ల.రాజేశం,బొడిగే మల్లేశం,మత్స్యకారులు పాల్గొన్నారు.

# ఆంక్షరెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన మేరుగు ప్రభాస్



కొనపాక ,నవంబర్ 23 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కొన్ని జిల్లాల పార్టీ అధ్యక్షులను మార్చిన సందర్భంగా సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అయినా ఆంక్ష రెడ్డి కి అధ్యక్ష పదవి వరించింది. ఈ సందర్భంగా గజ్వేల్ లోని తన నివాసంలో కొండపాక మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మేర్గు ప్రభాస్, త్రినేష్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మాంచి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదిం చిన మంత్రి అడ్లూరి.లక్ష్మణ్



ధర్మపురి ,నవంబర్ 23(వుదయం విలేకరి):ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామ వాస్తవ్యులు,శ్రీనివాస పారా బోయిల్డ్ రైస్ మిల్ యజమాని సాయిని శ్రీనివాస్ కనిష్ఠ పుత్రిక లక్ష్మీ శివసాయి ల వివాహం ఆదివారం జరుగగా మంత్రి అడ్లూరి.లక్ష్మణ్ వివాహ మహో త్సవానికి హాజరై నూతన వధూవరు లను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపారు.
వారి వెంట కాంగ్రెస్ నాయ కులు వావిలాల. జగదీష్,కుమ్మరి. నవీన్,కడారి.సంపత్ రెడ్డి ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల నవంబర్ 23 (వుదయం ప్రతినిధి) కోరుట్ల సాక్షి ఆర్సి రిపోర్టర్ ముక్కెర చంద్రశేఖర్ లత కుమారుడు హేమంత్ శ్రీవేద వివాహ వేడుకలకు కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలోని ముదిరాజ్ ఫంక్షన్ హాల్లో జరగగా ఇట్టి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం కోరుట్ల నియోజకవర్గంలో జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బాధ్యతలు చేపట్టిన డీసీపీ భూక్యా రామ్ రెడ్డి



పెద్దపల్లి ,నవంబర్ 23(వుదయం ప్రతినిధి) : రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ నూతన డీసీపీగా భూక్యా రామ్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. డీసీపి పుల్ల కరుణాకర్ స్థానం లో సీఐడీ విభాగం లో ఎస్పీ గా పనిచేస్తున్న భూక్యా రామ్ రెడ్డి ని డీసీపీ గా నియమితులయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా సిరిసిల్ల లోని గర్జనపల్లి కి చెందిన ఆయన 1989 బ్యాచ్ ఎస్ఐ గా పోలీస్ శాఖలో చేరి అంచలంచలుగా ఎదిగి 2020 లో ఐపీఎస్ హొదా సాధించారు. డీసీపీ మాట్లాడుతూ...ప్రజల భద్రత, శాంతి భద్రతా పరిరక్షణ, మహిళా, శిశు రక్షణ, సైబర్ నేరాల నియంత్రణ, యువతలో నేర ప్రవృత్తుల నివారణ, కమ్యూనిటీ పోలీసింగ్ వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకొని, ప్రతి పోలీసు సిబ్బంది సహకారంతో సమర్థవంతమైన పోలీసింగ్ ప్రజలకు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని, ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ లలో, సీఐ ల వద్ద, ఏసీపీ లను సంప్రదించాలని, సమస్య పరిష్కారం కాకపోతే డీసీపీ ఆఫీసు కు రావాలని అన్నారు. ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా చేసే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని, గంజాయి సేవించేవారిని , నిషేదిత మత్తు పదార్థాలు అక్రమ రవాణా, సరఫరా, నిల్వ చేయడం వంటి వాటిని ఉక్కుపాదం తో అణిచివేస్తామని తెలిపారు. ఏదైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం ఉంటే ఫోన్లో నేరుగా సంప్రదించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల కోసం కాంగ్రెస్ కొత్త డ్రామా..!



బెల్లంపల్లి, నవంబర్23 (వుదయం ప్రతినిధి) : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లుగా గుర్తుకు రాని మహిళలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వేళ గుర్తుకు రావడం విడ్డూరంగా ఉందని బిఆర్ఎస్ సీనియర్ లీడర్ తాండూరు మాజీ ఎంపీపీ మాసాడి శ్రీదేవి శ్రీరాములు ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వేళ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళ ఓట్ల కోసం చీరల పంపిణీ చేపట్టిందని, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి బతుకమ్మ పండుగకు ఆడపడుచులను గౌరవించి చీరెలు పంపిణీ చేశారని గుర్తుకు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 18 సంవత్సరాల నుంచి ప్రతి ఒక్క మహిళకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళ సంఘంలో ఉన్న మహిళలకు మాత్రమే అని మరోమారు మహిళలను మోసం చేసి కుట్ర చేస్తుందని తెలిపారు. మహిళలకు ప్రతి నెల రూ.2500 రూపాయలు, ఆడబిడ్డల పెళ్లికి కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం, బాలిక విద్యార్థులకు స్కూటీలు అంటూ ఓట్లు పొందిన కాంగ్రెస్ పార్టీ మరోసారి స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయని మభ్యపెట్టి మళ్లీ మహిళలను మోసం చేస్తున్నారని, అన్ని వర్గాల మహిళలకు చీరల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ



లక్షెట్టిపేట, నవంబర్ 23 (వుదయం ప్రతినిధి): పట్టణంలోని స్థానిక శ్రీ సాయి ప్రగతి మండల సమాఖ్య కార్యాలయంలో ఆదివారం ఇందిర మహిళా శక్తి చీరలను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...మహిళ శక్తితో కుటుంబం అభివృద్ధి సాధిస్తుందని, మహిళలు స్వశక్తితో ఆర్థికంగా పురోగతి సాధించాలని ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. కోటి మంది మహిళలను కోటేశ్వరులను చేయడమే లక్ష్యంగా పని చేస్తోందని వివరించారు. మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి అనే నినాదం తో ముందుకు వెళుతున్నామని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పథకం అమలులో మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. అంతకుముందు తహసీల్దార్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ... మండలానికి మొత్తం 7160 చీరలు వచ్చాయని తెలిపారు. రెండు రోజుల్లో పంపిణీ కార్యక్రమం పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టిఏ నెంబర్ అంకతి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి ఆరీఫ్, మండల అధ్యక్షులు పింగళి రమేష్, ఏఎంసి డైరెక్టర్ రవీందర్ రావు, నాయకులు సుమన్, హఫీజ్, ఏ పీ ఏం భూమక్క, సీసీ లు లచ్చన్న, సురేందర్, వసంత లక్ష్మీ, జనార్దన్, సుమలత, విఓ లు, సభ్యులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ఎస్పీ నితికా పంత్.**




ఆసిఫాబాద్, నవంబర్ 23, (వుదయం ప్రతినిధి): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదివారం రోజు జైనూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, నమోదు చేసిన రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి, స్టేషన్ హాజరు రిజిస్టర్, స్టేషన్ శుభ్రత తదితర విభాగాలను పరిశీలించారు.
ఎస్పీ , ఎస్‌హెచ్ఓ రవికుమార్, స్టేషన్ సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు సిబ్బందీ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో చట్టవ్యతిరేకచర్యలు, అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, మాదకద్రవ్యాలపై దృష్టి సారించాలని ఆదేశించారు.
స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదిదారుడితో, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు.
మహిళలు, బాలికల భద్రతకు సంబంధించిన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, లా అండ్ ఆర్డర్ విషయంలో రాత్రిపూట పర్యవేక్షణ, పికెటింగ్, ప్యాట్రోలింగ్‌ను కచ్చితంగా కొనసాగించాలని సూచించారు.
ప్రజాభద్రతకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్, జైనూర్ సీఐ రమేష్ ఉన్నారు.

# సంపాదకీయం


## అతి పెద్ద యూనిఫామ్ బలగం యువ సైనిక దళం - ఎన్‌సిసి

హెచ్. ఎన్. కుంజ్రూ కమిటీ సిఫార్సుల ఆధారంగా 15 జూలై 1948న పార్లమెంట్‌లో 31వ చట్టం ద్వారా 38,500 యువ కెడెట్లతో ప్రారంభమైన నేషనల్ కెడెట్ కోర్ప్స్(ఎన్‌సిసి) లేదా జాతీయ యువసైనిక దళం గత 76 ఏండ్లుగా నేడు 20 లక్షల మంది యువతకు ఎన్‌సిసి శిక్షణనిస్తూ దేశ యువతను సుశిక్షితులను చేయడంలో ఘన విజయాలు నమోదు చేసుకుంటూ నేడు 23 నవంబర్ 2025న (నవంబర్ నాలుగవ ఆదివారం రోజున) 77వ "ఎన్‌సిసి దినోత్సవాన్ని" ఘనంగా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నది. ప్రపంచంలోనే అత్యధిక యువశక్తి కలిగిన యువభారతంలో నేటి యువతకు అవసరమైన క్రమశిక్షణ, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం, నిస్వార్థ సేవానిరతి, దేహదారుఢ్యం, స్పోర్ట్ క్రీడల స్ఫూర్తి పెంపొందించడం, యువతను త్రివిధ దళాల పట్ల ఆకర్షించడం, మానసిక వికాసం, బాధ్యతగల పౌరుల నిర్మాణం లాంటి ఉత్తమ గుణాలు అలవడే విధంగా నిర్దిష్టమైన కార్యాచరణ అమలు చేస్తూ నేడు ప్రపంచంలోనే అతి పెద్ద యూనిఫామ్ ధరించే యువశక్తిగా ఎన్‌సిసి అందరి మన్ననలు పొందడం హర్షదాయకం. "ఏకత – క్రమశిక్షణ" లేదా "యునిటీ అండ్ డిసిప్లెన్" అనే నినాదంలో ముందుకు సాగుతున్న ఎన్‌సిసిలో ఆర్మీ, నావీ, ఏయిర్ ఫోర్స్ అనే త్రివిధ యువదళాలు ఉన్నాయి.

ఎన్‌సిసి మహోన్నత లక్ష్యాలు: ప్రతి ఏట నవంబర్ మాసం నాలుగవ ఆదివారం రోజున, అనగా 23 నవంబర్ 2025న దేశవ్యాప్తంగా 77వ జాతీయ యువ సైనిక దళం దినోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఎన్‌సిసి శిక్షణ, పాఠ్యాంశాల్లో త్రివిధ దళాల పరిచయం, దేశ మిలటరీ చరిత్ర, యుద్ధ నైపుణ్యాలు, దేశ సమగ్రత, ఆయుధాల శిక్షణ, సాయుధ కవాతులు, జాతీయ సమైక్యత ప్రాధాన్యం, మత సామరస్యం, లౌకిక వాదం, పర్యావరణ పరిరక్షణ, ప్రథమ చికిత్స, యుద్ధనీతి లాంటి అనేక అంశాల్లో బోధనతో పాటు శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుంది. శిక్షణ పొందిన యువతకు పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్ ఏ, బి, సి అనే పత్రాలను అందజేస్తారు. ఈ సర్టిఫికెట్లు పొందిన యువతకు పలు ప్రభుత్వరంగ సంస్థలు కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో శిక్షణలు కల్పిస్తారు. ఎన్‌సిసి విస్తరణ: ఢిల్లీ ప్రధాన కేంద్రంగా సేవలందిస్తున్న ఎన్‌సిసిలో దేశవ్యాప్తంగా 17 డైరెక్టరేట్లు, 96 ఎన్‌సిసి గ్రూపులు, 684 ఆర్మీ యూనిట్లు, 69 నావల్ యూనిట్లు, 61 ఎయిర్‌ఫోర్స్ యూనిట్ల ద్వారా పాఠశాల (8,9,10 తరగతులు), కళాశాల(11, 12, డిగ్రీ, పిజీ)లకు చెందిన ఎంపిక చేసిన విద్యార్థినీవిద్యార్థులకు శిక్షణ సేవలను అందుతున్నాయి. ఆర్మీ యువతకు ఖాకీ, నావల్ కెడెట్లకు తెలుపు, ఏయిర్‌ఫోర్స్ కెడెట్లకు స్కై బ్లూ రంగు యూనిఫామ్ డ్రస్సులు ఉంటాయి. శిక్షణలో భాగంగా విద్యాలయాల్లో తరగతులు/కవాతులు, శిబిరాల ద్వారా ఆయుధ శిక్షణలు, యూత్ ఎక్స్ఛేంజ్ పథకాలు లాంటి పలు అంశాలు అమలు పరుస్తారు. నేడు కేంద్ర ప్రభుత్వం చొరవతో గతంలో 14 లక్షల కెడెట్ల నుంచి ప్రస్తుతం 20 లక్షల కెడెట్లకు శిక్షణలు ఇస్తూ, రానున్న రోజుల్లో 30 లక్షల వరకు పెంచడానికి దశాబ్దకాల ప్రణాళికలు అమలు పరుస్తున్నారు. ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల్లో ఎన్‌సిసి: నేడు తెలంగాణ/ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల ఎన్‌సిసి సేవలు హైదరాబాదు కేంద్రంగా ఎన్‌సిసి డైరెక్టరేట్ నాయకత్వంలో ప్రతి ఏట 1.4 లక్షల మంది కెడెట్లు శిక్షణ పొందుతున్నారు. తెలంగాణలో 4 ఎన్‌సిసి గ్రూపులు, ఆంధ్రలో 5 గ్రూపులతో 67 ఎన్‌సిసి బెటాలియన్లు శిక్షణలో నిమగ్నం అయ్యాయి. ప్రతి విద్యార్థికి ఎన్‌సిసి శిక్షణను విధిగా నేర్పించాలనే వాదం ఎంతో కాలంగా వినిపిస్తున్నది. దీనిని వాలంటరీ సంస్థగా కాకుండా కంపల్సరీ శిక్షణగా నేటి యువతకు దేశభక్తిని నూరి పోయాల్సి ఉందనే వాదనలు సర్వత్ర వినిపిస్తున్నాయి. కొన్ని దేశా?ో విద్యా విధానంలోనే ఇలాంటి శిక్షణలను సెలబస్‌గా అమలు చేయడం, డిగ్రీ తర్వాత కొంత కాలం పాటు తప్పనిసరిగా సైన్యంలో పని తేయడం అమలు జరుగుతున్న విషయాలను మరువరాదు.

ఒక అమాయక యువకుడు లేదా యువతిని బాధ్యతగల ఆకర్షణీయ వ్యక్తిత్వం కలిగిన పౌరుడిగా తీర్చి దిద్దడంలో ఎన్‌సిసి చేస్తున్న కృషిని ప్రస్తుతిద్దాం, మన పిల్లలకు ఎన్‌సిసి శిక్షణను తప్పనిసరి చేద్దాం.

# నిస్వార్థ ప్రజా సేవకుడు పట్టాభి



భారత స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్మా గాంధీ కి సన్నిహితునిగా పట్టాభి సీతారామయ్య నిర్వహిం చిన పాత్ర మరవ లేనిది. డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్వాతంత్ర్య సమరయోధునిగా, భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షు నిగా, ఆంధ్రా బ్యాంకు వ్యవస్థాప కునిగా, తెలుగు భాషాభిమానిగా, ప్రత్యేక రాష్ట్ర సాధకునిగా, ఖద్దరు దారిగా, స్వాతంత్ర్య సమరశీలిగా, మహాత్మా గాంధీకి ఆప్తునిగా, రాజకీయ చతురునిగా, గవర్నర్ గా, నిరంతర ప్రజా సేవకునిగా, ముక్కుసూటి మనిషిగా ఆయన బహుముఖ శక్తిగా, వ్యక్తిగా సుపరిచితులు. పశ్చిమ గోదావరి జిల్లా గుండుకొలను గ్రామంలో 1880, నవంబర్ 24 న ఆరువేల నియోగి బ్రాహ్మణుల ఇంటిలో పట్టాభి జన్మించారు. ప్రాథమిక విద్య స్థానికంగా బందరులోనే చదివి ఉన్నత విద్యకై మద్రాసు (నేటి చెన్నై) వెళ్ళి మద్రాసు క్రైస్తవ కళాశాల నుండి బి.ఏ. డిగ్రీ పొందిన పట్టాభి ఎం.బి.సి.ఎం. డిగ్రీ సాధించి డాక్టరు కావాలనే తన ఆశయాన్ని నెరవేర్చు కున్నారు. 1906లో మచిలీపట్నంలో వైద్యవృత్తిని చేపట్టారు. స్వాతంత్ర్య సమర యోధునిగా, కాంగ్రెస్ నాయకుడిగా ఉంటూనే చదువు పూర్తి చేసిన తర్వాత మచిలీ పట్నంలో డాక్టరుగా ప్రాక్టీసు పెట్టారు, కాని తన వృత్తి, ప్రవృత్తి అది కాదని ఎంచి, లాభదాయక మైన సంపాదనను వదులుకొని గాంధీజీచే ప్రభావితులై, బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమములో పాల్గొన్నారు. అయితే గాంధీజీ పిలుపు మేరకు 1916 లో ఆ వృత్తిని వదిలి పెట్టడమే కాకుండా, భారత్‌కు స్వాతంత్ర్యం సిద్ధించే వరకు ఎటువంటి వృత్తిని చేపట్ట కూడదనే ధ్యేయంతో ముందుకు సాగారు. సామాన్య ప్రజలకు బ్యాంకులు అందుబాటులో లేని రోజుల్లో, అప్పులకోసం అన్నదాతలు ఎదురు తెన్నులు చూస్తున్న రోజుల్లో వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం నేడు దేశంలో ప్రముఖ బ్యాంకుగా చలామణి అవుతున్న ఆంధ్రా బ్యాంక్‌ను 1923లో స్థాపిం చారు. అంతేకాకుండా ఆయన స్థాపించిన ఆంధ్ర ఇన్సూరెన్స్ కంపెని (1925), హిందుస్తాన్ ఐడియల్ ఇన్సూరెన్స్ కంపెని (1935) లు తరువాతి కాలంలో ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌లో విలీనమయ్యాయి. కాంగ్రెస్ పార్టీలో పట్టాభి గాంధీజీకి అతి సన్నిహితంగా ఉండేవారు. 1939లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి అతివాద కాంగ్రెస్ అభ్యర్థి అయిన సుభాష్ చంద్రబోస్ కు వ్యతిరేకంగా, మహాత్మా గాంధీ అభిమతానికి దగ్గరైన వాడిగా, పట్టాభి పోటీలో పాల్గొని ఓటమి పాలైనారు. తమిళ ఆధిపత్యమున్న కొన్ని జిల్లాలను భావి తెలుగు రాష్ట్రములో కలపటానికి మద్దతు నిస్తున్నాడన్న భావన ఆయన ఓటమికి ప్రధాన కారణమయ్యింది. పట్టాభి ఓటమి తన ఓటమిగా గాంధీజీ భావించి బాధపడ్డారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమ ప్రారంభములో కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ వర్గంలో పనిచేస్తూ ఉండగా మొత్తం కార్యాచరణ వర్గ సహితంగా పట్టాభిని అరెస్టు చేసి జైలు పాలు చేయగా, మూడేళ్ల పాటు పట్టాభి తన దినచర్యను విస్తారమైన డైరీలో రాసుకున్నారు. దీనిని తదనంతరం ఫెదర్స్ అండ్ స్టోన్స్ (ఈకలు మరియు రాళ్ళు)గా ప్రచురించారు. 1948లో జైపూర్ కాంగ్రెస్ సమా వేశం నాటికి కాంగ్రెస్ అధ్యక్షుని స్థాయికి ఎదిగారు. 1948లో జరిగిన కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలలో పురుషోత్తమ్ దాస్ టాండన్ పై గెలిచి స్వతంత్ర భారత తొలి కాంగ్రెస్ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించారు. 1952–57 మధ్యకాలంలో మధ్యప్రదేశ్ రాష్ట్ర గవర్నర్‌గా వ్యవరించారు. రాష్ట్రం బయట పనిచేసిననూ తెలుగు భాషపై మమకారం కోల్పోలేదు. తను స్థాపించిన ఆర్థిక సంస్థలలో ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులోనే జరగాలని సూచించారు. తెలుగు భాషకు, తెలుగు జాతికి ఎన్నో చిరస్మరణీయ సేవలను ఆయన చిత్తశుద్ధితో అందించారు. నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమైన ఆయనకు రాష్ట్ర మంత్రి వర్గంలో అవకాశం తలుపు తట్టినా, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉప కులపతి పదవి గుమ్మం వరకు వచ్చినా సున్నితంగా తిరస్కరించి ప్రజా సేవలో, రాజకీయాల్లో మునిగిపోయిన మహనీయుడు డాక్టర్ పట్టాభి సీతారామయ్య. ప్రత్యేక తెలుగు రాష్ట్ర ఉద్యమానికి ఆయన చేసిన కృషి మరిచి పోలేనిది. తెలుగు ప్రజలకు ఒక ప్రత్యేక రాష్ట్రం ఉండాలని దాని కొరకు పట్టాభి ఎంతగానో కృషి చేశారు. పట్టాభి చొరవతోనే ఆంధ్ర రాష్ట్రోద్యమానికి అంకురార్పణ 1908లో బందరులో జరిగింది. బందరు సమావేశంలో తెలుగు జిల్లాల ప్రముఖులందరూ సమావేశమై ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం గురించి చర్చించారు. ఆ తరువాతనే 1913లో బాపట్లలో తొలి ఆంధ్ర మహాసభ జరిగింది. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఆవశ్యకత గురించి పట్టాభి ఆంగ్లంలో ఒక గ్రంథమే రచించారు. పట్టాభి కృషి వల్లనే 1920లో కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు సూచన ప్రాయంగా ఆమోదించింది. పట్టాభి సీతారామయ్య ఎన్నో ఆర్థిక సంస్థలను స్థాపించారు. ఆంధ్రా బ్యాంకు (1923లో స్థాపన), ఆంధ్రా ఇన్స్యూరెన్స్ కంపెనీ, భారత లక్ష్మీ బ్యాంకు, కృష్ణా కో–ఆపరేటివ్ బ్యాంకు మొదలగు వాటి స్థాపనలో విశేష కృషి సల్పారు. ఆంధ్రా బ్యాంకు ద్వారా వ్యవసాయ దారులకు రుణాలిచ్చి వ్యవసాయా భివృద్ధికి ఎనలేని కృషి చేశారు. చిన్న మొత్తంలో డిపాజిట్లు సేకరించి పొదుపును అధికంగా ప్రోత్సహించారు. ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసమే కాకుండా తెలుగు జిల్లాలలో తెలుగు వాడకాన్ని పట్టాభి ఎంతగానో ప్రోత్సహించారు. తాను స్థాపించిన సంస్థలన్నింటి లోనూ తప్పనిసరిగా ఉత్తర ప్రత్యుత్తరాలు, లావాదేవీలు తెలుగులోనే జరగాలని నియమ నిబంధనలు పెట్టి ఆచరింప చేశారు. ఆయన వేష, భాషల్లో ఎప్పుడూ తెలుగు తనం ఉట్టిపడుతూ ఉండేది. అఖిల భారత కాంగ్రెస్ అయిననూ, గవర్నర్‌గా మధ్య ప్రదేశ్ వెళ్ళిననూ వేష, భాషల్లో మార్పు రాలేదు. పట్టాభి రచించిన గ్రంథాలలో కాంగ్రెస్ చరిత్ర అన్నింటికంటే ప్రధానమైనది. సుమారు 1600 పుటల కాంగ్రెస్ చరిత్రను కేవలం 2 మాసాలలో పూర్తిచేశారు. స్వాతంత్ర్యం తరువాత 1948లో తొలి జాతీయ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని చేపట్టి, తరువాత 1952లో రాజ్యసభ సభ్యునిగా ఎన్నికై పార్లమెంటులో ప్రవేశించారు. 1952 నుండి 1957 వరకు మధ్య ప్రదేశ్ గవర్నరుగా పని చేశారు. తెలుగు ప్రజలకు ఎంతగానో తోడ్పాటు అందించిన పట్టాభి 1957, డిసెంబర్ 17న మరణించారు.

# ప్రతిభ గల దర్శకులు ప్రకాశరావు




కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే అని నిరూపించారు ప్రఖ్యాత సినీ దర్శకులు తాతినేని ప్రకాశరావు. టూరింగ్ టాకీస్‌లో అసిస్టెంట్ ఆపరేటర్ ఉద్యోగంతో ప్రారంభించి, అందిన అవకాశాలను అంది పుచ్చుకుని, సహాయ దర్శకునిగా తన లక్ష్యానికి బాటలు వేసుకుని, గొప్ప దర్శకునిగా నిలిచి పోయారు. వివిధ భాషల్లో ఆయన దర్శకత్వం వహించిన చిత్రాలలో అధికంగా శత దినోత్సవాలు జరుపు కోవడం విశేషం. టి.ప్రకాశరావు లేదా తాతినేని ప్రకాశరావు (నవంబరు 24, 1924 – జూలై 1, 1992) సుప్రసిద్ధ తెలుగు, తమిళ, హిందీ సినిమా దర్శకు లుగా ఖ్యాతి గడించారు. కృష్ణా జిల్లా కపిలేశ్వర పురంలో జన్మిం చారు. సినిమా రంగంలో యల్.వి. ప్రసాద్ షావుకారు సినిమాకు, కె.వి.రెడ్డి గారి వద్ద పాతాళ భైరవి సినిమాకు అసిస్టెంటుగా పని చేశారు. తర్వాత పరివర్తన, పల్లె టూరు, జయం మనదేరా మొదలైన ఎన్నో తెలుగు చిత్రాలకు దర్శకత్వం వహించారు. శివాజీ గణేశన్, జెమినీ గణేశన్, యం.జి.ఆర్. మొదలైన అగ్రనటులతో ఎన్నో తమిళ చిత్రాలకు దర్శకత్వం వహించారు. హిందీలో దాదాపు పెద్ద నటులందరి తోనూ 25 పైగా చిత్రాలకు దర్శకత్వం వహించారు. సుమారు 60 పైగా దర్శకత్వం వహించిన వాటిలో కొన్ని చిత్రాలు శతదినోత్సవాలు జరుపు కున్నాయి. ఆయన తాష్కెంట్ చలన చిత్రోత్సవం లోను, ఉజ్ బెకిస్థాన్ లోను రెండు సార్లు డెలిగేషన్ లో పాల్గొన్నారు. కొత్త తరం దర్శకులుగా, తెలుగు చిత్ర సీమకు చక్కని చిత్రాలు అందించ గల ప్రతిభ గల దర్శకులుగా 50వ దశకంలో తాతినేని ప్రకాశరావు, సి.ఎస్.రావు, డి. యోగానంద్, కె.బి. తిలక్, ఆదుర్తి సుబ్బారావు లను పరిగణించేవారు. వారంతా యువరక్త ప్రభావ ఫలితంగా కుటుంబ కథా చిత్రాలు, ప్రయోగా త్మక, ప్రయోజనాత్మక చిత్రాలను రూపొందించినవారే. అంతేకాదు వారి చిత్రాల్లో మనోల్లాస పాటలకూ ప్రాధాన్యత ఉండేది. తాతినేని ప్రకాశరావు పుట్టింది 1924లో నవంబరు 24. కృష్ణాజిల్లా లోని కపిలేశ్వర పురంలో. తండ్రి వీర రాఘవయ్య కాంగ్రెస్‌వాది. అయినా విప్లవ భావాలుండేవి. ప్రకాశరావుని దత్తత తీసుకున్న చిన్న తాత సుబ్బయ్య ఆయనలోని విప్లవ ఆలోచనల కారణం గానే ప్రకాశరావును తండ్రి వద్దకు పంపేసారు. తండ్రి నుంచి రాజకీయం, విప్లవ భావాలు వార సత్వంగా సంక్రమించడంతో పాటు, అదనంగా సినిమా ఆసక్తి ఏర్పడింది. టూరింగ్ టాకీస్‌లో ఉచితంగా సినిమాలు చూసే అవకాశం కలిగించు కున్నారు. చిన్న తనంలోనే విద్యార్థిగా వుంటూనే రాజకీయాలు వేపు ఆసక్తి చూపారు. ఆయన ఉచితంగా సినిమా చూసే టూరింగ్ టాకీస్‌లో అసిస్టెంట్ ఆపరేటర్ ఉద్యోగం సంపాదించు కున్నారు. అదీ వదిలేయాల్సి వచ్చింది కొంత కాలానికి. ప్రజానాట్య మండలి వేపు, కమ్యూనిస్ట్ సిద్ధాంతాలు వేపు ఆకర్షితులయ్యారు తాతినేని ప్రకాశరావు. ప్రజానాట్య మండలి ప్రదర్శించే కళా కార్యక్రమాలను నిర్వహించే పనిలో పడ్డారు. మీటింగు కని ప్రకాశరావు 1946లో మద్రాసు వెళ్లగా, అక్కడ దర్శకుడు ఎల్.వి.ప్రసాద్‌తో పరిచయం ఏర్పడగా అది పెంపొందించు కున్నారు. మళ్ళీ కృష్ణాజిల్లాక తిరిగి వచ్చేసినా, ఏడాది పూర్తి కాకుండానే తను నిర్వహించే రాజకీయ సాంస్కృతిక వ్యవహా రాలకు స్వస్తి చెప్పి, మద్రాసు చేరుకుని ఎల్.వి.ప్రసాద్ దర్శక త్వంలో కె.ఎస్.ప్రకాశరావు హీరోగా రూపొందిన ద్రోహి చిత్రానికి అసిస్టెంట్ డైరక్టర్ అయ్యారు. ఎల్.వి.ప్రసాద్ వద్దనే మనదేశం, సంసారం, షావుకారు, పెళ్ళి చేసి చూడు చిత్రాలకు. కె.వి.రెడ్డి వద్ద పాతాళ భైరవి చిత్రానికి సహాయ దర్శకుడుగా పనిచేసారు. పీపుల్స్ ఆర్ట్స్ సంస్థ నిర్మించిన పల్లెటూరు చిత్రంలో దర్శకుడ య్యారు ప్రకాశరావు. సంక్రాంతి పండుగ సందర్భంగా సంబరాలు, గ్రామాల్లో ఉండే చెడుగుడు ఆట వంటివి అత్యంత సహజంగా చిత్రీకరించడమే కాకుండా సంక్రాంతి పండుగ గురించి ఒక పాట, దేశ భక్తిని ప్రబోధించే పాట ఒకటి, తెలుగు తేజం వివరించే చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా.. పాటని చిత్రీకరించారు. ఎన్టీఆర్, ఎస్వీఆర్, సావిత్రి, నాగభూషణం ఈ చిత్రాలకి ముఖ్య పాత్రధారులు. పల్లెటూరు అందాలు, ఆనందాలు వర్ణించిన ఈ చిత్రం 1952లో విడుదలై విజయం సాధించింది. 1953లో ఎన్టీఆర్ నటించిన పిచ్చి పుల్లయ్యని డైరక్ట్ చేసారు. తరువాత అన్నాచెల్లెలు నాటకం ఆధారంగా అక్కినేని, ఎన్టీఆర్, సావిత్రి ప్రధాన పాత్రలు పోషించగా పరివర్తన చిత్రం రూపొందించారు. ఈ చిత్రం తమిళంలో డబ్ అయి ఘన విజయం సాధించింది. 1954లో విడుదలైన ఆ చిత్రంలో నీతి నియ మాలు, మానవతా విలువలు ఆదర్శాలు చక్కగా చిత్రీకరించారు. అక్కినేనితో నిరుపేదలు చిత్రాన్ని తీసి 1954లోనే విడుదల చేసారు. 1959లో విడుదలైన ఇల్లరికం సాధించిన విజయం అందరికీ తెలిసిందే. 1958లో 'అమర్‌దీప్' అనే హిందీ చిత్రానికి దర్శకత్వం వహించడం ద్వారా బాలీవుడ్ లోనూ ప్రవేశించారు. జయం మనదే, మా బాబు, మైనర్ బాబు, సంసారం, చిరంజీవి రాంబాబు, గాలి పటాలు, గంగా భవాని, పొగరు బోతు, ఆశా జ్యోతి, భారతంలో అర్జునుడు తదితర చిత్రాలకు తెలుగులో దర్శకత్వం వహించారు. తాతినేని ప్రకాశరావు కజిన్ అయిన తాతినేని రామారావు, ప్రకాశరావు వద్ద అసిస్టెంట్ డైరక్టర్‌గా పనిచేసి ఆయన కూడా ఆయన బాటలో ప్రయాణం చేసి, తెలుగు చిత్రాలు, హిందీ చిత్రాలు డైరక్ట్ చేసారు. హిందీలో స్టార్ డైరక్టర్‌గా పేరు తెచ్చుకున్నారు. కె.ప్రత్యగాత్మ కూడా తాతినేని ప్రకాశరావు శిష్యుడే. ప్రత్యగాత్మ హిందీ చిత్ర రంగాన్నీ ఏలారు కె.పి.ఆత్మగా. వి.మధుసూదన రావు, గుత్తా రామినీడు, కె. హేమాంబరధర రావు, తాతినేని ప్రకాశరావు వద్దనే దర్శకత్వ శాఖలో శిక్షణ పొంది హిట్ చిత్రాల దర్శకులుగా రాణించారు. తెలుగు హిందీ భాషలలో కొన్ని చిత్రాలను డైరక్ట్ చేసిన టి.ఎల్.వి.ప్రసాద్, తాతినేని ప్రకాశరావు కుమారుడు. ఆయన తాతినేని ప్రసాద్ కూడా కొన్ని చిత్రాలను డైరక్ట్ చేసారు. వినోదంతో పాటు విజ్ఞానం కూడా అందించాలని సమాజంలోని సమస్యలను కూడా చర్చించాలని, కుటుంబ పరమైన సమస్యలు, సరదాలు చక్కగా చూపించాలని ప్రయత్నించి, సఫలం చెందేవారు. దర్శకుడుగా, అందుకే తాతినేని ప్రకాశరావు చిత్రాలలో కథబీ కథనం నాటకీయంతో ఆకట్టుకునేలా ఉండేది. తాతినేని ప్రకాశరావు 1992, జూలై 1న మృతి చెందారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...

# కన్నడ రెబల్ స్టార్ అంబరీష్

అంబరీష్ ( 1952 మే 29 – 2018 నవంబర్ 24 ) సినిమా నటుడు, రాజకీయ నాయకుడు. కన్నడ సూపర్‌స్టార్, రెబల్ స్టార్. అంబరీష్ అసలు పేరు మాలవల్లి హుచ్చే గౌడ్ అమర్నాథ్. ఆయన 1952 మే 29వ తేదీన మైసూర్ స్టేట్ (ప్రస్తుత కర్ణాటక రాష్ట్రం), మండ్య జిల్లా, దొడ్డ రాశినకెరే గ్రామంలో హుచ్చె గౌడ, పద్మమ్మ దంపతుల ఏడుగురు సంతానంలో ఆరవ వాడిగా జన్మించాడు. ఆయన పోషించిన పాత్రలకు గాను రెబెల్ స్టార్ గా పేరు పొందాడు. ఆయనకు మాండ్యా మనిషి అనే ముద్దు పేరు ఉంది. అమర్‌నాథ్ ప్రాథమిక విద్యా భ్యాసం మండ్య పట్టణంలో జరిగింది. మైసూరులో ఉన్నత విద్యాభ్యాసం చేశాడు. సినిమాల్లో మొదటగా ప్రతినాయక పాత్రలు పోషించి తర్వాత కథానాయకుడిగా మారి సుమారు ఐదు దశాబ్దాల పాటు సినీ రంగంలో ఉన్న ఆయన 200కు పైగా చిత్రాల్లో నటించారు. పలు తెలుగు సినిమాల్లోనూ కీలకపాత్రలు పోషించారు. ఆయన చివరి సినిమా 'అంబి నింగే వయస్సాయ్తో' సైతం బాక్సాఫీసు వద్ద కలెక్షన్లు కురిపించింది. ప్రముఖ కన్నడ చలనచిత్ర దర్శకుడు పుట్టణ్ణ కనగాళ్ తన నాగరహావు చిత్రానికి ప్రతినాయకుని పాత్రకు సరైన నూతన నటుని కోసం వెదుకుతూ అంబరీష్‌ను ఎంపిక చేశాడు. ఆవిధంగా అంబరీష్ 1972 తొలి సారిగా సినిమాలలో అడుగు పెట్టాడు. ఇదే నాగరహావు చిత్రం ద్వారా విష్ణువర్ధన్ కథా నాయకునిగా పరిచయ మయ్యాడు. అప్పటి నుండి అంబరీష్ అనేక కన్నడ, తమిళ, మలయాళ, తెలుగు, హిందీ చిత్రాలలో నటించాడు. ఇతడు అత్యధిక సినిమాలలో నటించి రాజ్‌కుమార్ (206 చిత్రాలు), విష్ణువర్ధన్ (230 చిత్రాలు)ల రికార్డును బద్దలు చేశాడు. చక్రవ్యూహ, నాగరాహువు, రంగనాయకీ, మసంద హూవు, గండు బేరుండ' వంటి పలు ప్రఖ్యాత ప్రేక్షక, అభిమానుల ఆదరణ పొందిన సినిమాలు ఆయన ఫిల్మోగ్రఫీలో ఉన్నాయి. చిరంజీవి 'శ్రీమంజునాథ' సినిమాలో మహారాజు పాత్రలో అంబరీష్ కనిపించాడు. ఆ చిత్రం తెలుగు, కన్నడ భాషల్లో తెరకెక్కింది. అంబరీష్, ప్రముఖ తెలుగు నటి సుమలత హీరో హీరోయిన్లుగా 'ఆహుతి, అవతార పురుషా, శ్రీమంజునాథ, కళ్లరాలై హూవగీ' తదితర సినిమాల్లో నటించారు.



వీరి పరిచయం ప్రేమగా మారడంతో 1992లో సుమలత అంబరీశ్ వివాహం చేసుకున్నారు. వారి కుమారుడు అభిషేక్ గౌడ కూడా సినిమా నటుడే. 1994 లో అంబరీష్ కాంగ్రెస్ పార్టీలో చేరాడు. నటనకు స్వస్తి చెప్పిన ఆయన కన్నడ రాజకీయాల్లో కీలక పాత్రను పోషించాడు. కాంగ్రెస్ పార్టీకి విశేష సేవలు అందించాడు. 1996 ఎన్నికల్లో పార్టీ టెకెట్ దక్కక పోవడంతో జనతాదళ్ పార్టీలో చేరి 1998 నుంచి మండ్య నియోజక వర్గం నుండి ఎన్నిక య్యాడు. మళ్ళీ కాంగ్రెస్ పార్టీలో చేరి రెండు పర్యాయాలు మాండ్య లోక్‌సభ నియోజకవర్గం నుంచి గెలుపొందాడు. 1998 నుంచి 2009 వరకు లోకసభ సభ్యుడిగా కొనసాగారు. 2006 నుంచి 2008 వరకు14వ లోక్‌సభలో కేంద్రమంత్రి వర్గంలో సమాచార శాఖా మంత్రిగా కొనసాగారు. కావేరి జలాల విషయంలో నిరసనగా తన పదవికి రాజీనామా చేశాడు. 2009లో సాదరణ ఎన్నికల్లో పరాజయం పాలయ్యాడు. 2013 ఎన్నికల్లో శాసనసభకు ఎన్నికైన అంబరీష్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రిగా పనిచేశారు.

# ప్రభుత్వ ఆశయం నెరవేర్చడంలో హౌసింగ్ అధికారుల నిర్లక్ష్యం.

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులు అవస్థలు.
- ఇందిరమ్మ ఇండ్లు బేస్మెంట్ నిర్మాణం పూర్తి చేసి నెలలు గడుస్తున్న బిల్లు లేదు.
- మండల వ్యాప్తంగ నిర్మాణాలు జరుగుతున్న బాధితుల ఆరోపణ.



ఖానాపురం, నవంబర్ 23 (వుదయం ప్రతినిధి): ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన పేద వాళ్ళ ఇంటి నిర్మాణం అయ్యే కల స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఆశయం నెరవేర్చడంలో హౌసింగ్ అధికారుల నిర్లక్ష్య ధోరణితో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేసుకుంటున్న లబ్ధిదారుల బిల్లులు సకాలంలో రాక లబ్ధిదారులు నానా ఇబ్బందులు పడుతూ ఇండ్ల నిర్మాణానికి ముందుకు వచ్చే పరిస్థితి లేకుండా పోతుందని మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేసుకుంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నరు. మండలంలోని వేపచెట్టుతండా గ్రామ పంచాయతీ పరిధిలోని రేవతండాకు చెందిన నునావత్ మంగమ్మ ఇంటికి ఇందిరమ్మ కమిటీ సభ్యులు సంబంధిత అధికారులు వెళ్లి నీకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయింది త్వరగా ముగ్గు పోసి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేయాలని తెలపడంతో సంతోషపడి ఇందిరమ్మ కమిటీ సభ్యులు సంబంధిత అధికారుల సమక్షంలో ముగ్గు పోసి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసి నిర్మాణం మొదలుపెట్టి బేస్మెంట్ లెవల్ పూర్తి చేసి నెలలు గడుస్తున్న నేటివరకు ఖాతాలో బేస్మెంట్ పూర్తి అయిన మొదటి బిల్లు పడకపోవడంతో మంగమ్మ అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా అధికారులు ఇదిగో వస్తుంది అదిగో వస్తుందని దాటవేసి ధోరణి వహిస్తున్నారే తప్ప పూర్తి విషయం అధికారులు గానీ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గానీ చెప్పకపోవడంతో విసుగుచెంది తెలిసిన వారితో ఇటి విషయం చెప్పగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు లిస్టును పరిశీ

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్నిప్రారంభించిన ఆలంపూర్ శాసనసభ్యులు



అలంపూర్ నవంబర్ 23 (వుదయం ప్రతినిధి): జోగులంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అలంపూర్ ఎక్స్ రోడ్ చౌరస్తా నందు ఆదివారం రోజు అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగి దొడ్డి దొడ్డప్ప చేతుల మీదుగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు అనం తరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు లేకుంటే నేటి సమాజానికి తినడానికి తిండి లేదు కావున రైతుల పట్ల ప్రభుత్వాలు సానుకూలంగా ఉంటూ రైతులకు పండిం చిన పంటకు గిట్టుబాటు ధర లభించే విధంగా ప్రభుత్వం ఉండాలని ఎమ్మెల్యే అన్నారు అనంతరం నా రైతులకు నేను అండగా ఉంటానని ఆయన అన్నారు, అలాగే రైతులు ఎమ్మెల్యేకి శాలువతో సత్కరించడం జరిగింది ఈ కార్య క్రమంలో అయిజ మండల బిఆర్ ఎస్ పార్టీ ఇంచార్జీ వావిలాల రంగారెడ్డి ఆర్ కిషోర్ ఆలంపూర్ నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# నేటి నుంచి మండలంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

- మండల వ్యాప్తంగా ఉన్న మహిళా సంఘాలకు 8768 చీరలు.
- మొదటి విడతలో మహిళా సంఘాలకు మాత్రమే చీరల పంపిణీ.
- రెండో విడుదల 18 సంవత్సరాలపైకి ఉన్న మహిళలందరికీ చీరలు పంపిణీ.
- చైతన్య మండల సమైక్య ఏపిఎం రమాదేవి.



ఖానాపురం, నవంబర్ 23 (వుదయం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా తయారు చేయించిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంను మండలంలో సోమవారం నుంచి చీరల పంపిణీ కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు చైతన్య మండల సమైక్య ఏపిఎం రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ మొదటి విడతలో మండల వ్యాప్తంగా ఉన్న మహిళా నేడు సోమవారం నాలుగు గ్రామ పంచాయతీల పరిధిలోని మహిళా సంఘాలకు చీరలను పంపిణీ చేస్తున్నట్లు ఏపీఎం తెలుపుతూ, ఉదయం 9 గంటలకు ఖానాపురం, 9:30కు బుధరావుపేట, 10 గంటలకు మంగళ వారిపేట, 10:30 రకు ధర్మరావుపేట గ్రామాల్లోని మహిళా సంఘాలకు చీరలను పంపిణీ చేయనున్నట్లు ఏపీఎం తెలుపుతూ, పైన పేర్కొన్న గ్రామాల్లోని మహిళా సంఘాల సభ్యులు అధిక సంఘాలలోని సభ్యులకు 8768 చీరలు చైతన్య మండల సంఖ్యలో హాజరుకావాలని ఏపీఎం మహిళసంఘాల సమైక్య కార్యాలయానికి వచ్చినట్లు ఏపీఎం తెలుపుతూ, బాధ్యులకు సభ్యులకు తెలిపారు.

# ఆదర్శ పాఠశాలలో ఘనంగా "ఎన్సిసి" ఆవిర్భావ దినోత్సవం




తుంగతుర్తి (శాలిగౌరారం), నవంబర్ 23,(వుదయం ప్రతినిధి): నల్గొండ జిల్లా, శాలిగౌరారం మండల పరిధిలోని "వల్లాల ఆదర్శ పాఠశాల"లో ఎన్సిసి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం నవంబర్ నెలలోని నాల్గవ ఆదివారం ఎన్సిసి ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటారని ఎన్సిసి ఉపాధ్యాయుడు కుక్కడపు శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఎన్సిసి విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ ఉపాధ్యాయులు దామెర్ల కృష్ణయ్య, చిత్తలూరి సత్యనారాయణ, మైదాసు సంపత్ కుమార్, కుక్కడపు శ్రీనివాస్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎన్సిసి ఉపాధ్యాయుడు కుక్కడపు శ్రీనివాస్ మాట్లాడుతూ...ఎన్సిసి ద్వారా విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తి , సేవాభావం, బాధ్యత, స్వీయ నియంత్రణ, ఐకమత్యం, దృఢ సంకల్పం, సమయం విలువ తెలుసుకుంటారని తెలిపారు.

## జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నేడు మెగా క్రికెట్ టోర్నమెంట్

- ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట నవంబర్ 23 (వుదయం ప్రతినిధి): జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మార్గదర్శకత్వంలో నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను సోమవారం ఉదయం 9 గంటల నుండి జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో జిల్లా పరిధిలోని 12 పోలీస్ స్టేషన్ల నుండి 24 యువకుల జట్లు, అదనంగా పోలీస్, మీడియా, రెవెన్యూ శాఖల ప్రత్యేక టీంలు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ మెగా క్రికెట్ టోర్నమెంట్లో యువతలో క్రీడాస్ఫూర్తి, శారీరక సౌష్టవం, జట్టు భావన లీడర్షిప్ లక్షణాలు పెంపొందించడంతో పాటు పోలీసు–ప్రజల మధ్య సాన్నిహిత్యం మరింత బలపరచడం ఈ టోర్నమెంట్ ప్రధాన లక్ష్యం అని ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. సమాజ అభివృద్ధికి క్రీడలు ఎంతో అవసరమని, యువత అధికంగా క్రీడల్లో పాల్గొంటే చెడు అలవాట్ల నుండి దూరంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.

## డ్రైవర్లకు మద్దతుగా బిజెపి జిల్లాఓబీసీ అధ్యక్షుడు నిరంజన్ గౌడ్



ఊర్కొండ న్యూస్ 23 (వుదయం ప్రతినిధి):నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ జిన్నింగ్ మిల్లు ఊర్కొండ స్థానికులు లారీ ఓనర్లకు ఉపాధి అవకాశము ఇవ్వాలని బిజెపి జిల్లా అధ్యక్షులు నిరంజన్ గౌడ్ డిమాండ్ చేశారు. స్థానికులకు అవకాశం ఇవ్వకపోతే ధర్నాలు చేపడతామని. మిల్లు యాజమాన్యాన్ని.కాంటాక్ట్ ను. సిసి అధికారులను హెచ్చరించారు. ఊర్కొండ మండల కేంద్రంలోని ప్రతి ఒక్క డ్రైవర్ లారీ ఓనర్లను డ్రైవర్లను లారీలకు ఉపాధి అవకాశం కల్పియాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి, టిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు. ఉరుకొండ పేట ప్రజలు యువకులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి 3వేల రూపాయల ఆర్థిక సహాయం

**–సొసైటీ పిఐసి చైర్మన్ రామస్వామినాయక్.**



ఖానాపురం, నవంబర్ 23 (వుదయం ప్రతినిది): మండలంలోని కీర్యతండా గ్రామపంచాయతీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త జరుపుల మారు అనారోగ్యంతో ఇటీవలె మృతి చెందగా మృతుని కుటుంబాన్ని మాజీ సర్పంచ్ బాదావత్ హాట్యానాయక్ పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి మండల సొసైటీ పిఐసి చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్ మృతుని కుటుంబానికి పంపించిన మూడు వేల రూపాయలను అందజేసినట్లు మాజీ సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వానికి మారుపేరు సత్యసాయిబాబా

**–ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్**



నారాయణపేట టౌన్ నవంబర్ 23 (వుదయం ప్రతినిధి): మానవత్వానికి మారుపేరుగా సత్య సాయి బాబా నిలిచారని ఆయన సేవలను ఎల్లప్పుడూ స్మరించుకోవాలని ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ అన్నారు. సత్య సాయిబాబా జయంతి సందర్భంగా శత జయంతి ఉత్సవాలను ఆదివారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్ లో అధికారికంగా నిర్వహించారు. ప్రజావాణి హాల్లో భగవాన్ సత్యసాయి బాబా చిత్రపటానికి ట్రైని కలెక్టర్ ప్రణయ్ కుమార్ పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. సాయిబాబా చేసిన సేవలను కొనియాడారు. జిల్లాలో ఏర్పడిన నీటి ఎద్దడిని తీర్చేందుకు ప్రత్యేక పంపులను ఏర్పాటు చేసి తాగు నీటిని అందించిన మహనీయుడన్నారు. ప్రభుత్వం ఎలాగైతే ఉచిత పథకాలను అందిస్తుందో అలాగే భగవాన్ సత్య సాయిబాబా ట్రస్ట్ ద్వారా ఉచితంగా విద్య వైద్యం ఇతర సేవకార్యక్రమాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో ఏవో శ్రీధర్, డి వై ఎస్ ఓ వెంకటేష్ , శివరాజ్, విజయ్ కుమార్ కనిగిరి, మాజీ కౌన్సిలర్ మారుతీ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి మండల ఎంపీడీవో సమక్షంలో అఖిలపక్ష సమావేశం



అలంపూర్ నవంబర్ 23 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా అల్లం పూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండల కేంద్రం శాంతినగర్ పట్టణంలో ఎంపీడీవో కార్యాలయం నందు గ్రామపంచాయతీలకు సంబంధించిన వార్డుల యొక్క మహిళల రిజర్వేషన్లను ఎంపీడీవో రామకృష్ణ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశంలో వివిధ పార్టీల మండల అధ్యక్షులు పాల్గొని లక్కీ డిప్ పద్ధతి ప్రకారం గ్రామ పంచాయతీల వార్డుల యొక్కఎస్సీ ఎస్టీ బిసి మహిళా రిజర్వేషన్లను లక్కీడి పద్ధతి ద్వారా ఎంపిక చేయడం జరిగింది వడ్డేపల్లి మండల కేంద్రంలో మొత్తం 10 గ్రామ పంచాయతీలకు గాను 94 వార్డులు కలవు ఈ వార్డులలో లక్కిడిప్ పద్ధతి ప్రకారం 41 మహిళా రిజర్వేషన్లు కాగా 53 ఆన్ రిజర్వ్ (జనరల్) కేటగిరీలుగా తేలడం జరిగింది ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి మండల బిజెపి అధ్యక్షులు బోయ నాగరాజు వివిధ పార్టీల అధ్యక్షులు ఎంపీడీవో రామకృష్ణ ఎంపీడీవో జూనియర్ అసిస్టెంట్ తిరుపాల్ వివిధ గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదినం సందర్భంగా మెగా బ్లడ్ క్యాంప్



గద్వాల నవంబర్ 23 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన సందర్భంగా గద్వాలలో మెగా బ్లడ్ క్యాంప్ నిర్వహించిన స్వేరోస్ నెట్వర్క్ అధినేత వ్యవస్థాపకుడు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఐపీఎస్ అధికారి అయినా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదినం సందర్భంగా ఆదివారం రోజు గద్వాలలో స్వేరోస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ క్యాంప్ నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నాగర్ దొడ్డి వెంకటరాములు, బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నడిగడ్డలో జన్మించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఒక ఐపీఎస్ ఆఫీసర్గా రాష్ట్రములో ఎన్నో సేవలు అందించారు అట్టడుగు వర్గాల బిడ్డలు ఎదగాలని గురుకులాల కార్యదర్శిగా ఉన్నప్పుడు వారి ఎదుగుదల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగింది ఆకాశమే హద్దుగా ఎదగాలని అక్షరమే ఆయుదంగా వాడాలని జ్ఞానమే వర్ధిల్లాలని అప్పుడే సమాజ హితం జరుగుతుందని కోరుకున్న వ్యక్తుల్లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఒకరు అంబేద్కర్ ఆశయాలను బుద్ధుని బోధనలను కొనసాగించడానికి కృషి చేశాడు నాగర్ కర్నూల్ ఎంపీగా పోటీ చేసిన విషయము తెలిసిందే ఇప్పుడు టిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తున్నారు రాష్ట్రములో తనకంటూ ఒక ప్రత్యేకతను గుర్తింపును పొందిన వ్యక్తులలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఒకరని ఆయన మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఎంతో ఎత్తుకు ఎదగాలని కోరు తూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని చెప్పారు ఈ సంద ర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన స్వేరోస్ నెట్వర్క్ సభ్యులకు కార్య నిర్వా కులకు దివ్య జ్యోతి సేవ సంస్థ సభ్యులకు ధన్యవాదాలు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో స్వేరో టీం నాయకులు రఫీ సునంద, క

# గోవింద క్షేత్రం దేవాలయం కమిటీ అధ్యక్షులుగా తీగల సునేంద్ర






నాగర్ కర్నూల్ నవంబర్ 23(వుదయం ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ లో గల గోవింద క్షేత్రం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం యొక్క నూతన ఆలయ కమిటీని ఆదివారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవాలయ కమిటీ అధ్యక్షులుగా తీగల సునీంద్ర కార్యదర్శిగా ఎం.నాగరాజు, కోశాధికారిగా కందూరు బాలరాజు ఆర్గనైజింగ్ సెక్రటరీ చిగుళ్ళపల్లి రమణకుమార్, అదనపు కోశాధికారిగా వి. కృష్ణమాచార్యులు, గౌరవ సలహాదారులుగా నర్సినీ దత్తాత్రేయులు, ఆకారపు విశ్వనాథం,మలిశెట్టి నరసింహ, ఉపాధ్యక్షులుగా ఆకారపు ఓంకార్,శేఖర్ రెడ్డి,కృష్ణ , శ్రీనివాసులు,సలహాదారులుగా లక్ష్మీనరసింహ గౌడ్, రాజారెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, అదనపు కార్యదర్శులుగా ఉజ్వల్ కుమార్, ప్రశాంత్ రెడ్డి, గాజుల సురేష్, పి.సుధీర్, ప్రసాద కమిటీ కన్వీనర్ గా వి.బాలకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా మిడిదొడ్డి పాండు, నిరంజన్ రెడ్డి, కే. లక్ష్మణస్వామి,సాయిబాబు, దశరథం,పాండు,రాజశేఖర్, జగత్ రెడ్డి,శ్రీధర్ రావు,శేఖర్, పి.సతీష్ లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవాలయ అభివృద్ధికి సభ్యులు సహకరించి ఆధ్యాత్మిక వాతావరణాన్ని ప్రతి ఒక్కరు కల్పించడానికి తోడ్పాటు కావాలని అధ్యక్షులు సునీంద్ర కోరారు. మన ప్రాంతంలో ఆలయులను సంరక్షించుకోవడం ప్రజలలో ఆధ్యాత్మికత పెంపొందించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా చూసుకోవాలని సభ్యులను కోరారు. పూర్వ కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.


## కాంగ్రెస్ సేవాదళ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా బిరుదు రాజు శ్రీధర్ రాజు



హనుమకొండ, నవంబర్ 23 (వుదయం ప్రతినిధి) :కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా హనుమకొండ నగరానికి చెందిన బిరుదు రాజు శ్రీధర్ రాజు ను నియమిస్తున్నట్లు హనుమకొండ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్ తెలిపారు. ఈ నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా బిరుదు రాజు శ్రీధర్ రాజు మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్, కాంగ్రెస్ సేవాదళ్ వరంగల్ పశ్చిమ అధ్యక్షులు తాళ్లపల్లి రాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ తీసుకునే కార్యక్రమంలో పూర్తిస్థాయిలో పాల్గొని కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తానని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు సోషల్ మీడియా ద్వారా వివరిస్తానని బిరుదు రాజు శ్రీధర్ రాజు అన్నారు.

# స్వయం సహాయంతో రోడ్డు బాగుచేసుకున్న రైతులు



బెల్లంపల్లి, నవంబర్23 (వుదయం ప్రతినిధి): "ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదిరి చూసి మోసపోకుమా.. నిజం తెలిసి నిదుర పోకుమా.." అనే ఓ తెలుగు సినిమా పాటలోని వాస్తవాన్ని ఆ గ్రామ రైతులు గుర్తించారేమో. అందుకే అధికారులు వచ్చి ఏదోచేస్తారని వాళ్లు ఎదురుచూడలేదు. తమ సమస్యను తామే సంఘటితంగా పరిష్కరించుకున్నారు. రోడ్డు డ్యామేజి తో వరి పొలాలకు ఆర్వెస్టర్లు రోడ్డు గుండా రాకపోవడంతో రోడ్డును స్వచ్ఛందంగా బాగు చేసుకున్నారు. రైతులు సొంత డబ్బులు పోగేసుకొని రోడ్డు మరమ్మతులు చేసుకున్నారు. జేసీబీ మాట్లాడుకుని రోడ్డును బాగు చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. మంచిర్యాల జిల్లా తాండూరు మండలం కాసిపేట గ్రామ శివారులోని చంద్రపల్లి రోడ్డు నుండి 100 కేవీ విద్యుత్ నియంత్రిక వరకు ఒక కోటి యాభై లక్షలతో బిటి రోడ్డుకు ఐటిడిఎ నిధులు మంజూరు కావడంతో కాంట్రక్టర్ రోడ్డు పనులు ప్రారంభించారు. రోడ్డుపై సాలిగామ మల్లేష్ పొలంవరకు బిటి రోడ్డు వేయగా మిగత దూరం కంకర చిప్స్ వేసి పనులు నిలిపివేశారు. ఈ రహదారి గుండా రైతులతో పాటు వివిధ గ్రామాల ప్రజలు నిత్యం వెళుతుంటారు. ఆగస్టులో కురిసిన భారీ వర్షాలకు కల్వర్టు పై కంకర మట్టి కొట్టుపోయి అధ్వాన్నంగా మారింది. దింతో ప్రజలకు రోడ్డుపై రాకపోకలకు నరక ప్రాయంగా మారింది. సంబంధిత అధికారులు పట్టించుకోలేదు. ఇక లాభం లేదనుకుని రైతులు తమకు తాముగా ముందుకొచ్చి రొడ్డును బాగు చేసుకుందామని నిర్ణయానికొచ్చారు. రైతులంతా తలా కొంత సొంత డబ్బులు పొగేసుకొని రోడ్డును బాగు చేసుకోవాలనే నిర్ణయానికొచ్చి బాగుచేసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. నిత్యం వ్యవసాయ పనుల కోసం వెళ్లేందుకు ఎంతో ఇబ్బందిగా మారుతోందన్నారు. తమ పరిధిలో ఇప్పటికిప్పుడు తాత్కాలికంగా రోడ్డుకు మరమ్మతులు చేసినా, ప్రజల అవసరాల దృష్ట్యా ఈ రోడ్డుకు శాశ్వత పరిష్కారం జరగాలంటే కల్వర్టుపై సిసి రోడ్డు నిర్మాణం చేపట్టి మంజూరు అయిన వరకు బీటీ వేయాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు. రైతుల చొరవ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తోంది.

# ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే

-నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ఇందిరమ్మ రాజ్యం ఏర్పడింది
-పేద ప్రజల సొంతింటికల ప్రజా పాలనలో సీఎంతో సాధ్యమైనది



గద్వాల నవంబర్ 23 (వుదయం ప్రతినిది): గద్వాల నియోజకవర్గం గద్వాల మండలం పరిధిలోని నల్ల దేవుడు పల్లి గ్రామంలో మొట్టమొదటి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు నల్ల దేవుడు పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లలో మొదటి దశలో 1.పావని నర్సింహులుకు మంజూరు కావడం జరిగినది. నేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభిండం జరిగింది నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కానుకను అందజేశారు ఎమ్మెల్యేకి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు ప్రజా పాల నలో భాగంగా గద్వాల నియోజకవర్గంలో గద్వాల మండల పరిధిలోని నల్ల దేవుడు పల్లి గ్రామంలో మొట్టమొదటి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం జరిగినది. నేడు ఇల్లు పూర్తి నిర్మాణం చేసుకొని ప్రారంభించు కోవడం జరిగినది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులను తో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరిగినది గద్వాల నియోజక వర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది. దాదాపుగా 1500 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న. త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి గారి తో సాధ్యమైనది అని పేర్కొన్నారు ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించు కుంటే డబ్బులు రావని అపోహాలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులుకు మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణా నికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డికి గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి గద్వాల నియోజకవర్గ ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలిపారు ఇంది రమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా మా సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి మాకు చాలా సంతోషంగా ఉన్నది మేము ఎల్లప్పుడూ సీఎంకి మంత్రికి మా ఎమ్మెల్యేకి రుణపడి ఉంటామని వారికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, మాజీ సర్పంచ్ వాసు, నాయకులు మైలగడ్డ చంద్రశేఖర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మడివి హిడ్మా ఎన్ కౌంటర్ బూటకం




పెద్దపల్లి నవంబర్ 23(వుదయం ప్రతినిధి): మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటి సభ్యుడు ఆదివాసీ నాయకుడు మడివి హిడ్మా ఇతర మావోయిస్టు నాయకులను నవంబర్ 18న మారెడ్ మిల్లి బూటకపు ఎన్ కౌంటర్లో చంపివేయడాన్ని నిరసిస్తూ ఈ రోజు పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ (TPF), రైతు సమస్యల సాధన సమితి నిరసన తెలిపాయి. ఈ సందర్భంగా పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి మాట్లాడుతూ హిడ్మా కుటుంబ సభ్యులు,ఆదివాసీ పౌర, ప్రజా సంఘాలు,మావోయిస్టు పార్టీ విడుదల చేసి ప్రకటనలను చూస్తే నవంబర్ 15న మడివి హిడ్మాతో పాటు శంకర్, రాజే, చైతు, కమ్లూ, మల్లాల్, దేవేలను పట్టుకొని చిత్రహింసలు పెట్టి కాల్చి చంపినట్లుగా తెలియవస్తున్నదన్నారు. ఇది మడివి హిడ్మాతో జరిగిన మొదటి ఎన్ కౌంటర్ కాదు. గత 22 నెలలుగా కగార్ పేరుతో ఎన్కౌంటర్ హత్యాకాండను కొనసాగిస్తూ ఇప్పటి వరకు 84 ఎన్కౌంటర్లలో సుమారు 780 మందికి పైగా కేంద్ర ప్రభుత్వం హత్య చేసింది. మావోయిస్టు పార్టీ సాయుధ పోరాటం చేయడం అటు రాజ్యాంగపరంగా నేరమే కావచ్చు, ఆ నేరానికి కాల్చి చంపుతామని ప్రకటించి ఈ హత్యాకాండను కొనసాగించడమే పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమన్నారు. మావోయిస్టు ఉద్యమాన్ని చర్చలతో పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. కానీ ప్రభుత్వాలే ముహూర్తం లాగా మార్చి 31, 2026 తేదీని నిర్ణయించి హత్యాకాండను కొనసాగిస్తూ పోవడమనేదే రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పాలన సాగుతుందనేది స్పష్టం. కార్పొరేట్ల కోసమే మావోయిస్టు ఉద్యమాన్ని ఆదివాసీలను రెండేళ్ళుగా మావన హననం చేస్తూ కార్పొరేట్లకు కోట్లాది విలువైన సహజ సంపదను అందించే ప్రయత్నం చేస్తున్నారు. ఒక వైపు అటవీ ప్రాంతంలో రాజ్యాంగంలో హక్కులుగా పేర్కొన్నటువంటి 1996 పేసా చట్టం, 2006 అటవీ హక్కుల చట్టం, 5వ షెడ్యూలు, 6వ షెడ్యూలు, గ్రామ సభ తీర్మాణాలు కచ్చితంగా అమలైనట్లయితే ఆదివాసీ ఉద్యమాలు కొద్దిగానైనా తగ్గేదేమో. అలా కాకుండా రాజ్యాంగం ప్రసాదించిన రాజ్యాంగపు హక్కులను కూడా ప్రభుత్వాలు ఉల్లంఘిస్తే ఆదివాసీలు ఉద్యమించక ఏం చేయగలగుతుతారు. దానికి ప్రత్యక్ష ఉదాహరణే 2021 సిలింగేర్లో గ్రామ సభ ఆమోదం లేకుండానే సాయుధ మిలిట్రీ క్యాంపులకు వ్యతికంగా ప్రారంభమైన ఆందోళన చాలా చోట్ల సుదీర్ఘ కాలం పాటు కొనసాగింది. కార్పొరేట్ల కోసం భారత ప్రభుత్వాం తన పిల్లల్ని తానే చంపుకుంటుందని సుప్రీం కోర్టు న్యాయమూర్తి మాటలను నిజం చేస్తున్నట్లుగా అనిపిస్తున్నది. మాడివి హిడ్మాతోపాటు నవంబర్ 18, 19, 2025 తేదీలలో జరిగిన రెండు ఎన్కౌంటర్లపై న్యాయ విచారణ జరిపించాలని అందులో పాల్గొన్న పోలీసులందరిపై హత్యానేరం కింద కేసు నమోదు చేయాలని ఆపరేషన్ కగార్ను వెంటనే ఆపివేయాలని, దండకారణ్యంలో క్యాంపుల్లో ఉన్న లక్షలాది సాయుధ బలగాలను వెంటనే అక్కడి నుంచి ఉపసంహరించాలని పౌరహక్కుల సంఘం, తెలంగాణ ప్రజా ఫ్రంట్, రైతు సమస్యల సాధన సమితి, దళిత లిబరేషన్ ఫ్రంట్ డిమాండ్ చేస్తుంది. ఈ నిరసన కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి రవి తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముడిమడుగుల మల్లన్న AIFTU రాష్ట్ర ఉపాధ్యక్షులు రత్న కుమార్ పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా నాయకులు నారా వినోద్, యాదనవేణి పర్వతాలు, బండి శంకర్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా నాయకులు పులిపాక రవీందర్, కె. రాజు, బూపెల్లి సుధాకర్, నాంపెల్లి అంజన్న దళిత లిబరేషన్ ఫ్రంట్ జిల్లా కన్వీనర్ రామిళ్ల బాపు ప్రజా సంఘాల నాయకులు బియ్యాల స్వామి పాల్గొన్నారు.

# నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఇందిరమ్మ ఇండ్లు

- ♦ దశాబ్ద కాలంగా నిరీక్షించిన నెరవేరని కల.
- ♦ నేడు ప్రజాపాలనలో ఇందిరమ్మ ప్రభుత్వంలో నిరుపేదల సొంతింటి కల నెరవేర్చిన
- ♦ ఎమ్మెల్యే దొంతి



చెన్నరావుపేట నవంబర్ 23(వుదయం ప్రతినిది):చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామంలో ఏదగిరి ఉమా లక్ష్మీనారాయణ అనే లబ్ధిదారులు చెన్నారావుపేట మండలలో కేంద్రంలో మొట్టమొదటి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేయగా గృహప్రవేశానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి లబ్దిదారుని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అడగకముందే మాకు గూడు అందించినందుకు సంతోషంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మీరు మా పేద ప్రజలకు దొరకడం అదృష్టం అని ఆనందాన్ని వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని అన్నారు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసి గృహప్రవేశం చేసిన లబ్ధిదారులను ఏమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శాలువా కప్పి ఘణంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిద్దన రమేష్,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి,మాజీ ఎంపీపీ కేతిరి వీరారెడ్డి,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి,మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు,మాజీ సర్పంచ్ మందాటి కుమారస్వామి,మాజీ సొసైటీ వైస్ చైర్మన్ రాజబోయిన దూదయ్య,బొంత రాజు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలుగోయ అశోక్ వెనుకతల ఇంద్రయ్య,ఇందూరి రాజు,అజ్మీర శ్రీను, ముదిగొండ బాబు,తాళ్లపెల్లి స్వామి,నరిగే చిన్న కొమురయ్య, ముదిగొండ కుమారస్వామి, నమిండ్ల నర్సయ్య,నియోజకవర్గ నాయకులు,మండల నాయకులు,కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఆచరించకుంటే కటకటాలే...

- • ఆస్తులు వెనక్కి తీసుకునే అవకాశం...
- • వయోవృద్ధులకు వేధింపుల నుంచి రక్షణ...
- • అవగాహన కల్పిస్తున్న సీనియర్ సిటిజన్ అసోసియేషన్...
- • ఉమ్మడి జిల్లాలో 60 ఏళ్లు దాటిన వయోవృద్ధులు...



జగిత్యాల నవంబర్ 23 (వుదయం ప్రతినిధి) ప్రతిరోజు పలువురు వృద్ధులు తమను కన్న కొడుకులు కూతుళ్లు కోడళ్ళు నిరాధారణకు గురి చేస్తున్నారని పోషించడం లేదని తమ భూములను బలవంతంగా రిజిస్ట్రేషన్లు చేయించుకుంటూ ఆ తర్వాత తమను ఇంట్లో నుంచి గెంటి వేస్తున్నారని జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ద్వారా కలెక్టర్లు డివిజన్లోని ఆర్డిఓ లకు ఫిర్యాదులు చేస్తున్నారు ఉమ్మడి జిల్లాలో 60 ఏళ్లు దాటిన సీనియర్ సిటిజన్లు కరీంనగర్ 1,88,465 జగిత్యాలలో 1,20,227 పెద్దపల్లిలో 1, 06,938 రాజన్న సిరిసిల్ల జిల్లా 79,327 భారత ప్రభుత్వం 2007లో తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టంలో తీసుకువచ్చింది ఈ చట్టం ప్రకారం రెవెన్యూ డివిజన్ స్థాయిలో ట్రిబ్యునల్ ఏర్పాటు చేశారు తల్లిదండ్రులను నిరాధారణకు గురి చేసిన వారిని ట్రిబ్యునల్ అధికారి అయిన ఆర్డీవో విచారించి భృతి ఇప్పించాలి తల్లిదండ్రుల నుంచి బలవంతంగా కానీ మాయమాటలు చెప్పి వారి పిల్లలు భూములను రిజిస్ట్రేషన్ చేయించుకుంటే ఆ తల్లిదండ్రులు తమ భూములను తీసుకొని కూడా తమను నిరాదరిస్తున్నారని జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తే ఆ రిజిస్ట్రేషన్లు క్యాన్సర్ చేసి తిరిగి వారి తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేస్తారు తీర్పులు పాటించకపోతే మూడు నెలల జైలు శిక్షతో పాటు జరిమానా విధించి వీరు ఉ ంది వృద్ధుల సంరక్షణకు చర్యలు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ రాష్ట్ర కార్యదర్శి భారీ అశోక్ కుమార్ కలెక్టర్ల ఆధ్వర్యంలో వయోవృద్ధుల కేసులను సంబంధిత ఆర్డీవోలు పరిష్కరిస్తున్నారు.

# సత్య సాయి 100వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఏ.ఓ. భూపాల్ రెడ్డి

-మానవత్వానికి మారుపేరుగా సత్య సాయి బాబా నిలిచారని ఆయన సేవలను ఎల్లప్పుడూ స్మరించుకోవాలని కలెక్టర్ కార్యాలయ ఏ.ఓ. భూపాల్ రెడ్డి అన్నారు.



గద్వాల నవంబర్ 23 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని సత్య సాయిబాబా పుట్టినరోజు సందర్భంగా శత జయంతి ఉత్సవాలను ఆదివారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగవాన్ సత్యసాయి బాబా చిత్రపటానికి ఏఓ భూపాల్ రెడ్డి సత్య సాయిబాబా భక్తులతో కలిసి పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి పూజలు నిర్వహించారు సాయిబాబా చేసిన సేవలను కొనియాడుతూ కరువు జిల్లాలలో ఏర్పడిన నీటి ఎద్దడిని తీర్చేందుకు ప్రత్యేక పంపులను ఏర్పాటు చేసి తాగు నీటిని అందించిన మహనీయుడన్నారు. ప్రభుత్వం ఎలాగైతే ఉచిత పథకాలను అందిస్తుందో అలాగే భగవాన్ సత్య సాయిబాబా ట్రస్ట్ ద్వారా ఉచితంగా విద్య, వైద్యం ఇతర సేవకార్యక్రమాలు చేస్తున్నరన్నారు. సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ మాట్లాడుతూ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు సత్యసాయి బాబా శత జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తుండడం సంతోషకరమన్నారు. అందరినీ ప్రేమించు అందరినీ సేవించండి నినాదంతో బాబా ప్రపంచవ్యాప్తంగా భక్తులను సేవా భావం వైపు నడి పించా రన్నారు శత జయంతిని పురస్కరించుకొని గత రెండు నెలలుగా అనేక సేవ ఆధ్యాత్మిక కార్యక్రమాలను జిల్లాలోని నలుమూలల నిర్వహించినట్లు చెప్పారు బాబా ఆశీ స్సుల తో గద్వాలలో సత్యసాయి విద్యాలయాన్ని ప్రారంభించి విద్యార్థులకు సంస్కారంతో కూడిన విద్యను అందిస్తున్నట్లు పేర్కొ న్నారు అనంతరం సాయి భక్తులు కీర్తనలు ఆలపిస్తూ భజనలు చేశారు ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్ సాయి ప్రకాష్, సభ్యులు సత్తయ్య గుప్తా జయ లక్ష్మమ్మ, లత, గీత, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# వినాయకపురం గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

- ♦ మహిళల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
- ♦ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



అశ్వరావుపేట నవంబర్ 23 (వుదయం ప్రతినిధి ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: అశ్వారావుపేట మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో స్వయం సహాయక సమూహాల మహిళలకు ఇందిరమ్మ చీరలను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పంపిణీ చేశారు. మహిళల సంక్షేమం, వారి ఆర్థిక- సామాజిక స్థితిని బలోపేతం చేయడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన విధానమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన “ఇందిరమ్మ చీర” కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అందరికీ ప్రయోజనం చేకూరేలా విస్తృతంగా అమలు చేస్తున్నట్టు ఎమ్మెల్యే వివరించారు. పేద మరియు మధ్యతరగతి మహిళలకు కనీసం ఒక్క పండుగ రోజైనా సంతోషం కలిగించే సంక్షేమ కార్యక్రమంగా దీన్ని ప్రభుత్వం రూపుదిద్దిందని అన్నారు. 46 వేల మంది డ్వాక్రా మహిళలకు మొదటి విడత పంపిణీ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ “అశ్వారావుపేట నియోజకవర్గం మొత్తం మీద 46 వేల మంది డ్వాక్రా మహిళలకు మొదటి విడతగా ఇందిరమ్మ చీరలను అందిస్తున్నాం. లబ్ధిదారుల వివరాలను పూర్తిగా ధ్రువీకరించి పారదర్శకంగా పంపిణీ చేస్తున్నాం. రెండో విడతలో అర్హులైన ప్రతి మహిళ కూడా చీర తప్పకుండా పొందేలా చర్యలు తీసుకుంటాం, అని తెలిపారు. పారదర్శక విధానాల పట్ల కట్టుబాటు ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ పథకం ఎవరి ప్రభావానికి గురికాకుండా నేరుగా ప్రజలకు చేరేలా ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. “సంక్షేమంపై కోతల కంటే ప్రజల అవసరాలను గుర్తించి వాటిని తీర్చడమే మా ప్రభుత్వ ధ్యేయం. ముఖ్యంగా మహిళలకు అన్ని రంగాల్లో అధిక ప్రాధాన్యతను ఇస్తూ అవకాశాలు కల్పిస్తున్నాం” అని అన్నారు. మహిళా శక్తి ద్వారా సమన్వయం ఇందిరమ్మ చీరల పంపిణీకి సంబంధించి ఇందిరా మహిళా శక్తి సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, స్థానిక స్వయం సహాయక సంఘాలతో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రజలలో హర్షం చీరలను స్వీకరించిన మహిళలు తెలంగాణ ప్రభుత్వంపై సంతోషం వ్యక్తం చేశారు. పండుగ సందర్భాల్లో ఇలాంటి కార్యక్రమాలు తమ కుటుంబాలకు ఎంతో తోడ్పాటుగా ఉంటాయని వారు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ సహాయంతో సమూహాల కార్యకలాపాలు మరింత బలపడుతున్నాయని తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ, రాబోయే కాలంలో మహిళల ఆరోగ్యం, ఉపాధి, స్వయం ఉపాధి, శిక్షణ కార్యక్రమాలతో కూడిన మరిన్ని పథకాలను ప్రభుత్వంతో కలిసి ప్రజలకు అందించనున్నట్లు స్పష్టం చేశారు. “ప్రతి ఇంటికీ సంక్షేమం చేర్చాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ప్రజల ఆశలు, అభిలాషలు నెరవేర్చేందుకు మేము శ్రమిస్తాం” అని తెలిపారు.

# ఇల్లందలో ఇందిరమ్మ చీరలను పంపిణీచేసినఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య



రాయపర్తి నవంబర్ 23 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర మహిళలకు నాణ్యమైన చీరలను అందించాలనే ఉద్దేశముతో సీఎం.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ఈ వర్ధన్నపేట మండలం,ఇల్లంద గ్రామంలోవర్ధన్నపేట ఎఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, బ్లాక్ అధ్యక్షుడు అభిడి రాజీ రెడ్డి జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్న గౌడ్ , మహిళా మండల అధ్యక్షురాలు మారుపట్ల అరుణ సాయికుమార్ మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మండల అధ్యక్షుడు ఎద్దుసత్యనారాయణమాట్లాడుతూరాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వర్లను చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అన్నారు. మహిళా ఉన్నతే-తెలంగాణ ప్రగతి అనే నినాదంతో రాష్ట్రంలోని మహిళలను గౌరవించాలనే ఉద్దేశంతో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇంతకుముందు ప్రభుత్వములో మహిళలకు ప్రాధాన్యత ఎలా ఉన్నది ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో ఎలా ఉందో మార్పును గమనించాలని కోరారు. గత పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంఘాల్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. మళ్లీ ప్రజా ప్రభుత్వం వచ్చాక మహిళా సంఘాలను బలోపేతం చేసి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో దురదృష్టవశాత్తు మహిళా సంఘం సభ్యురాలు చనిపోతే వారు తీసుకున్న రుణాన్ని తిరిగి వసూలు చేసే వారని, కానీ ఇప్పుడున్న ప్రజా ప్రభుత్వంలో మహిళ ప్రమాద వశాత్తూ చనిపోతే తీసుకున్న రుణము మాఫీ చేయడంతో పాటుగా 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. పావలా వడ్డీ రుణాలు,మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, మహిళలు ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరులను చేయడానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటిలు ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాల కల్పన ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా పెట్రోల్ పంపులు, వడ్డీ లేని రుణాలు, అద్దె ఆర్టీసీ బస్సుల నిర్వహన, మహిళా శక్తి క్యాంటీన్ లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, పేదలకు తెల్ల రేషన్ కార్డులు , సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు కుటుంబ బాధ్యతలు తీసుకుంటారని ఇందిరమ్మ ఇళ్లు, కళ్యాణ లక్ష్మి చెక్కులు మహిళలకే ఇస్తున్నట్లు చెప్పారు. 18 సంవత్సరాలు వయస్సు దాటిన ప్రతి మహిళా సంఘం సభ్యులకు ఉచితంగా ఒక చీర ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు టెంపుల్ డైరెక్టర్ గుం టి కుమార స్వామి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గడ్డం సమ్మయ్య గౌడ్,మండల ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు మద్దతు తెలిపిన టిఆర్పి జిల్లా అధ్యక్షులు రవి పటేల్




భూపాలపల్లి ,నవంబర్ 23 (వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా టౌన్ కలెక్టర్ ఆఫీస్ ముందు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారు రిలే నిరాహార దీక్ష చేయడం జరుగుతుంది వారికి మద్దతుగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ మద్దతు తెలపడం జరిగింది అనంతరం రవి పటేల్ మాట్లాడుతూ జర్నలిస్టులు వారికి కేటాయించిన 37 ఫ్లాట్స్ కు సంబంధించి నిన్నటి నుండి రిలే దీక్షలు చేయడం జరుగుతుంది వారికి మద్దతుగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఉంటుందని గత ప్రభుత్వం అవలంబించిన తీరు ప్రస్తుత ప్రభుత్వం కూడా కొనసాగిస్తుంది తిని టిఆర్పి భూపాలపల్లి పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది నిస్వార్థంగా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఒక రూపాయి కూడా ఆదాయం లేకుండా సొంత ఖర్చులతో వారి కుటుంబాన్ని పోషించుకోలేని పరిస్థితిలో కూడా ప్రజల కోసం పాటుపడుతున్న జర్నలిస్టు సోదరులకు వెంటనే వారికి కేటాయించిన ప్లాట్లను అందించాలి అలాగే కొత్తగా వచ్చిన ఆశావాగులకు కూడా ఫ్లాట్స్ తో పాటు గృహాలు కూడా నిర్మించి నల్గొండ ఇవ్వాలని రవి పటేల్ డిమాండ్ చేయడం జరిగింది గత రెండు సంవత్సరాల నుండి నీ ఇష్టం అని వీరిని మాటలతో సమయాన్ని దాటవేస్తూ ఉన్నారు కొద్ది రోజులైతే స్థానిక సంస్థల ఎన్నికలు వస్తాయి అవి కనీసం ఆరు నెలల వరకు ఉంటాయి వీరికి ఉన్న గడువు తక్కువ మూడు సంవత్సరాలు అయితే వీరికి ఇచ్చిన పట్టాలు చెల్లవు కనుక వెంటనే స్థానిక ఎమ్మెల్యే కలెక్టర్ స్పందించి జర్నలిస్టులకు కేటాయించిన ప్లాట్లు ఇల్ల నిర్మాణం త్వరితగతిన చేయాలని రవి పటేల్ డిమాండ్ చేయడం జరిగింది లేనియెడల పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలకు దిగుతామని రవి పటేల్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇనుగాల ప్రణయ్ అనంతుల సంపత్ సామల చంద్రశేఖర్ ప్రణీత్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# నేటి 4 కే రన్ ను విజయవంతం చేయండి

◆ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దోకూరు తిరుపతిరెడ్డి



నారాయణపేట టౌన్ నవంబర్ 23 (వుదయం ప్రతినిధి): నారాయణపేట జిల్లా కేంద్రం లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఈ నెల 24న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే సర్దార్ ఏ150 యూనిటీ ఫర్ 4 కే రన్ లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దోకూర్ తిరుపతి రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ఉదయం9.30 గంటలకు పట్టణంలోని బారం బావి దగ్గర నుండి ప్రారంభం అయ్యి సత్యనారాయణ చౌక్ మీదుగా స్టేడియం గ్రౌండ్ లో ముగుస్తుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాలమూరు ఎంపి.డికె.అరుణ, జిల్లా కలెక్టర్ శిక్తా పట్నాయక్ ,జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్ పాల్గొంటారనీ తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ యంత్రాంగం, పాఠశాల కళాశాల విద్యార్థులు జిల్లా లోని యువకులు మేధావులు వివిధ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# శ్రీకంఠమహేశ్వర స్వామి విగ్రహ పునఃప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిలి



చెన్నారావుపేట నవంబర్ 23 ( వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి విగ్రహ పునఃప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొన్నారు. గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం సమీపంలో గౌడస్తుల ఆరాధ్య గౌడ దైవం సురమాంబ సమేత కంఠమ హేశ్వర స్వామి, వనం ఎల్లమ్మ, వనం మైసమ్మల విగ్రహ పునఃప్రతిష్ఠాపన, పూజా కార్యక్రమాలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గీత కార్మికులు, మహిళలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రథమ సంవత్సరం అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ క్లాసులు ప్రారంభం

❖ ప్రిన్సిపాల్ మల్లం నవీన్



నర్సంపేట నవంబర్ 23 (వుదయం ప్రతినిధి): అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ తరగతులు ప్రారంభమైనట్లు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ తెలియజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేటలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందిన విద్యార్థినీ విద్యార్థులకు సంబంధించిన పరిచయ కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందిన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతిరోజు కళాశాలకు వెళ్లలేని విద్యార్థుల కోసం కార్యకలాపాలను నిర్వహించుకుంటూ నే సెలవు దినాలలో అనగా ఆదివారాలలో విద్యను నేర్చుకునే విధంగా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఇలాంటి అవకాశాన్ని కల్పిస్తుందని కావున ప్రతి విద్యార్థి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో ని బాగా కష్టపడి చదివి ప్రయోజకులు కావాలని సూచించారు. కోఆర్డినేటర్ డాక్టర్ వి. పూర్ణచందర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి క్రమశిక్షణను కలిగి ఉండి నిరంతరం కష్టపడడం మూలంగా తాము అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా చేరుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దివ్య. ఆఫీస్ సిబ్బంది, కె.నరేష్, బి.శివ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సత్య సాయిబాబా శతవర్ష జయంతి వేడుకలు

❖ నివాళులర్పించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు






కోరుట్ల నవంబర్ 23 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కల్లూరు రోడ్డులో గల సత్య సాయి బాబా ఆలయంలో శ్రీ సత్య సాయిబాబా శతవర్ష జయంతి ఉత్సవాలను శ్రీ సత్య సాయి సేవ ట్రస్ట్ సమితి భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు ఇందులో భాగంగా ఉదయం 4 గంటల 45 నిమిషాలకు సుప్రభాత సేవ 5 గంటలకు నగర సంకీర్తన 7 గంటల 10 నిమిషాలకు ప్రశాంతి పతాకావిష్కరణ భూదాత వేముల లక్ష్మీబాయి మాణిక్యం చేతుల మీదుగా చేపట్టారు 7 గంటల 35 నిమిషాలకు శ్రీ సత్య సాయి బాబా దివ్య పాదుకల అభిషేకం శ్రీ సత్య సాయి సేవ ట్రస్ట్ కోశాధికారి గుండేటి ప్రమీల ఆనంద్ ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు సత్యసాయి సేవాదళ్ రిజిస్ట్రేషన్ 9 గంటలకు బజన 10 గంటలకు హారతి నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సేవా కార్యక్రమాలను కొనియాడారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు శీలం వేణుగోపాల్ దాసరి రాజశేఖర్ ఆడేపు మధు పెంబేరి నాగభూషణం ఎతి రాజం నర్సయ్య శ్రీరాముల అమరేందర్ భూదాత వేముల మాణిక్యం లక్ష్మీబాయి ట్రస్టీస్ మేనేజింగ్ ట్రస్ట్ శ్రీ సత్య సాయి సేవ సమితి చింత అశోక్ రూపాలత జీవిత ట్రస్టీస్ గుండేటి ఆనంద్ గోనె సదానంద్ నేత కడకుంట్ల సదాశివ్ దర్శనాల ఆనంద్ ఉప్పులకు భూపతి భీమనాతి వంశీధర్ గుర్రాల అమరేందర్ బాల గంగాధర్ మచ్చ మధు గోనె ఉమాపతి ఏడెల్లి రాజారాం భోగ రవికుమార్ తుమ్మనపల్లి మహేష్ అడవాల ప్రభాకర్ అడవాల స్వరూప ఏనుగుల భాగ్యలక్ష్మి అడ్డగట్ల రాజేశం బిల్లా క్రిషన్ ప్రసాద్ ఏ వెంకటరాములు ఏ సుభాష్ ప్రమీల మాలతి సునీత రేఖ సరస్వతి గోదావరి శారద భక్తబృందం కన్వీనర్ చింత అశోక్ సమితి సభ్యులు గుంటుక నందం పాతర్ల విజయ్ గుంటుక రఘువీర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నిరాశ్రయులైన వృద్ధురాలు అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

❖ ఔదార్యాన్ని చాటుకున్న కోరుట్ల లయన్స్ క్లబ్



కోరుట్ల నవంబర్ 23 (వుదయం ప్రతినిధి) నిరాశ్రయురాలైన వృద్ధురాలి అంత్యక్రియలకు కోరుట్ల లయన్స్ క్లబ్ ఆర్థిక సహాయం అందించి ఔదార్యాన్ని చాటుకున్నారు వివరాల్లోకి వెళితే కోరుట్ల పట్టణానికి చెందిన ఆడెపు భూదేవి అనే వృద్ధురాలు కన్ను మూసింది కోరుట్ల లయన్స్ క్లబ్ సభ్యులు స్పందించి అంత్యక్రియల చేసి ఓదార్యాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి లయన్ గుంటుక చంద్ర ప్రకాశ్ కోశాధికారి నల్ల గంగాధర్ మాజీ కౌన్సిలర్ పుప్పాల ప్రభాకర్ అల్లాడి ప్రవీణ్ ఉషాకిరణ్ వనపర్తి చంద్రం నరేంద్రా భూషణ్ పిడుగు గుణాకర్ రెడ్డి బైరి విజయ్ కుమార్ చౌకి రమేష్ బెజ్జంకి శ్రీనివాస్ రావు మంచాల జగన్ కుందారపు మహేంధర్ స్వరాజ్ గంగుల రాజశేఖర్ కె రాజేంద్రప్రసాద్ గౌరిప్రసాద్? తదితరులు పాల్గొన్నారు

# కేదార్ నాథ్ కేఫ్ ను ప్రారంభించిన శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి





నాగర్ కర్నూల్ నవంబర్ 23(వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రంలో పోలీస్ క్వార్టర్స్ ఎదురుగా ఉన్న కేదార్ నాథ్ కేఫ్ ను ఆదివారం నాడు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ప్రారంభించారు. నేటి సమాజంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అధునాతన వసతులు ఏర్పాటు చేస్తున్న యువతకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. యువత ఉపాధికి తోడ్పాటు అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో హకీమ్ కిషోర్ దంపతులు, కంచర్ల శ్యామ్ సుందర్ దంపతులు పాల్గొన్నారు.

# వడ్డెర వృత్తులను ప్రభుత్వం ఆదుకోవాలి

జిల్లా వడ్డెర సంఘం సభ్యుడు నరసింహులు



గద్వాల నవంబర్ 23(వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా కృష్ణారెడ్డి బంగ్లా కాలనీకి చెందిన జిల్లా వడ్డెర సంఘం సభ్యుడు వడ్డెర నరసింహులు గారు మాట్లాడుతూ.. ప్రభుత్వపరంగా వడ్డెర వృత్తి వారికి అన్ని విధాల ప్రభు త్వం ఆదుకోవాలి అన్నారు.

మరియు కొన్ని రాయితీలు,సబ్సిడీలు,బ్యాంక్ లోన్స్, ప్రభుత్వ పథకాల పరంగా వడ్డెర వృత్తుల వారికి మొదటి అవకాశం ఇవ్వాలి. అలాగే వృత్తులను ప్రభుత్వం ఆదుకోకపోతే సాంస్కృతి సంప్రదాయాలకు ఇది విడ్డూరమని ఆయన అన్నారు. వృత్తులు అనేవి అంతరించి పోవడానికి ఈ రోజుల్లో సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడం వలన వృత్తులు అంతరించిపోతున్నాయని ఆయన గుర్తు చేశారు. అలాగే వృత్తుల వారికి వృత్తిపని దొరకకుండా పోతుందని ప్రభుత్వానికి ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. వెంటనే ప్రభుత్వం ఆదుకొని వృత్తులను అభివృద్ధి చేయాలని ఆయన కోరారు.

# సత్య సాయి శత జయంతి వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ







గద్వాల నవంబర్ 23 (వుదయం ప్రతినిధి): జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రఖ్యాత ఆధ్యాత్మిక గురువు, సేవా తత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన సత్య సాయి బాబా 100వ జన్మది నోత్సవాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, జిల్లా పోలీస్ సిబ్బంది పాల్గొని బాబా బోధనలను స్మరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సత్య సాయి బాబా అందించిన ప్రేమే నా రూపం సేవే నా ధర్మం అన్న సందేశం ప్రతి ఒక్కరి జీవితంలో అను సరణీయమన్నారు. బాబా జన్మదినం కేవలం పుట్టిన రోజు కాదని సేవ, ప్రేమ, సత్యం, నీతి, శాంతి, అహింస వంటి విలువలను జీవనంలో అమలు చేసే అవకాశదినం అని ఎస్పీ పేర్కొ న్నారు సమాజ భద్రత కోసం పనిచేసే పోలీసు సిబ్బంది తమ సేవలో నిస్వార్థత క్రమశిక్షణ, సహనం పాటించడంలో బాబా బోధనలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని అన్నారు విద్య ఆరోగ్య రంగాల్లో బాబా చేసిన సేవలను ఎస్పీ సిబ్బంది స్మరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ ఇ్యలు విజయ భాస్కర్ ట్రాఫిక్ వింగ్ నుండి బాలచంద్రుడు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి పథంలో గ్రామాలు



వెల్దండ నవంబర్ 23 (వుదయం ప్రతినిధి) ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో గ్రామాలు అభివృద్ధి పథంలో కొనసాగుతున్నాయని నాయకులు లింగారెడ్డిపల్లి మాజీ ఉప సర్పంచ్ మహమ్మద్ అలీ పేర్కొన్నారు గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కై 5,00,000 నిధులు మంజూరైనట్లు తెలిపారు లింగారెడ్డి పల్లి నుంచి జూపల్లి వరకు రోడ్డు నిర్మాణం 3,60,000 నిధుల పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమం లో పోతేపల్లి మాజీ సర్పంచ్ వావిల వెంకటమ్మ,మాజీ కదురామ్, ఇతర గ్రామ లీడర్లు, వారితో పాటుగా కొప్పు శ్రీనుగారు, మహమ్మద్ షాబుద్ధిన్, కొప్పు ప్రదీప్, కొప్పు రాణి, వట్టేపు జంగయ్య, జోగు లింగామయ్య, జోగు రత్నమయ్య, మల్లెపాకుల నందయ్య, కొమ్ము పెంటయ్య, కొమ్ము కృష్ణయ్య, కొప్పు రాజు, ఐనలా రాజేష్, కొమ్ము రాకేష్, అకినామాని అశోక్, మినుగా అల్లాజీ, శివ, శ్రీకాంత్ పాల్గొన్నారు

# బిల్లా శివాని రేడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్లను తండావాసులకు పంపిణి చేసిన ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రేడ్డి



రాయపర్తి నవంబర్ 23 (వుదయం ప్రతినిధి): మండలం మైలారం గ్రామం,చెక్రు తండాలో స్థానిక తండావాసులకు బిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో. హై జెనిక్ మినరల్ వాటర్ క్యాన్లను తండా వాసులందరికీమాజీ టీపీసీసీ కార్యదర్శ బిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుఈదులకంటి రవీందర్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడంలోనే అసలైన ఆనందం ఉందని మాజీ టి పి సి సి కార్యదర్శి బిల్లా సుదీర్ రెడ్డీ అన్నారు,పేదవారికి ఏదో ఒక విధంగా సహాయం అనే దృఢ సంకల్పంతో బిల్లా శివాని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, రానున్న రోజుల్లో ట్రస్ట్ సేవలు విస్తరిస్తామని,తండాల్లో ఏ సమస్యలో ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సహకారంతో సమస్యల పరిష్కారానికి సహకరిస్తానానీ అని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరూ సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు భూక్య సమ్మయ్యమండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్లయ్య, మండల సీనియర్ నాయకులు ఊళ్ళేంగుల నర్సయ్య,ఊళ్ళేంగుల యాదగిరి బీరం వెంకటరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఐరెడ్డి ఎల్లారెడ్డిలి మాజీ సర్పంచ్ లేతకుల సుమతి- యాదవ రెడ్డి,బండ యాదగిరి చిర్ర సామేలు గ్రామ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర శ్రీధర్, గుగులోతు వెంకన్న,లక్ పతి , తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ కుటుంబానికి పరామర్శ

◆ సొసైటీ పిఐసి చైర్మన్ రామస్వామినాయక్



ఖానాపురం, నవంబర్ 23 (వుదయం ప్రతినిధి): చెన్నారావుపేట మండల మాజీ ఎంపీపీ జక్కా అశోక్ యాదవ్ తండ్రి మాజీ సర్పంచ్ జక్కా కొమురయ్యయాదవ్ ఇటీవలె అనారోగ్యంతో మృతి చెందగా మృతుని చిత్రపటానికి మండల సొసైటీ పిఐసి చైర్మన్ గుగులోత్ రామస్వామి నాయక్ పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ ఉడుగుల రాజుయాదవ్, మాజీ సర్పంచ్ కాస ప్రవీణ్ కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ముద్దంగుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సురభి నవీన్ కుమార్



కోరుట్ల నవంబర్ 23 (వుదయం ప్రతినిధి) కోరుట్ల సాక్షి దినపత్రిక (ఆర్సి) పాత్రికేయులు ముక్కెర చంద్రశేఖర్ లత దంపతుల కుమారుడు హేమంత్ శ్రీవేద ల వివాహం కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలోని ముదిరాజ్ ఫంక్షన్ హాల్ లో జరగగా ఇట్టి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ కార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువ మోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


# జిల్లాలో ధాన్యం కొనుగోలుపై జిల్లా అధికారులతో సమీక్ష

◆ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



జగిత్యాల నవంబర్ 23 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర ఎస్సీ ఎస్టీ వయోవృద్ధులు వికలాంగులు ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ లతో కలిసి ఆదివారం కలెక్టరేట్ కార్యాలయంలో సివిల్ సప్లై అధికారులు పలు జిల్లా అధికారులతో కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు సరఫరా నిల్వలు మిల్లింగ్ ప్రక్రియలు ఎఫ్‌సీఐ తరలింపులు రైస్ మిల్లర్ల అనుసరణ వాహనాలు హమాలీలు వంటి అంశాలను సమావేశంలో సమగ్రంగా చర్చించారు ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా వేగంగా ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ధాన్యం నష్టం జరగకుండా అన్ని కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు సిబ్బంది తూకాల పరికరాలు సిద్ధంగా వాహనాలు హమాలీ లు సిద్ధంగా ఉంచాలని సూచించారు రైస్ మిల్లర్లు కేటాయించిన సమయానికి ధాన్యాన్ని లిఫ్ట్ చేసేందుకు అధికారులు రైస్ మిల్లర్ లతో సమన్వయంతో చేసుకోవాలని సూచించారు ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) బి రాజ గౌడ్ డిఆర్డిఓ రఘువరన్ డిసిఓ మనోజ్ కుమార్ డిఎం జితేందర్ ప్రసాద్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సురభి నవీన్ కుమార్



కోరుట్ల నవంబర్ 23 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కార్యకర్త కోడిదల లక్ష్మణ్ కుమార్తె వివాహం కోనరావుపేట గ్రామంలో జరుగగా ఇట్టి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ కార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువ మోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

♦ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

♦ ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్



కోరుట్ల నవంబర్ 23 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ తొమ్మిదో వార్డులో కాంగ్రెస్ పార్టీ తొమ్మిదవ వార్డు ఇంచార్జ్ ఎడ్ల రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ వేడుకలు నిర్వహించారు ఇట్టి వేడుకలకు ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ లు విచ్చేసి రిబ్బన్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎడ్ల రమేష్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## డిసిసి అధ్యక్షులకి ఘన సన్మానం



హనుమకొండ, నవంబర్ 23 (ఉదయం ప్రతినిధి) : హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన కూడా చైర్మన్ వెంకటరామిరెడ్డి ని ఇనుగాల యువసేన జిల్లా అధ్యక్షులు బొజ్జ భాను మర్యాదపూర్వకంగా కలిసి శాల్వాతో సన్మానించారు. అనంతరం పూలబొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శ



ఖానాపురం, నవంబర్ 23 (ఉదయం ప్రతినిధి): మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు చిర్రగోని బిక్షపతి సాంబయ్యల తల్లి కొమురమ్మ ఇటీవలె మృతి చెందగా మృతురాలి చిత్రపటానికి మాజీ సర్పంచ్ కాస ప్రవీణ్ కుమార్ పూలమాల వేసి నివాళులర్పించి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు నేలమర్రి నాగరాజు, నాయకులు ఎస్.కె మౌలానా, వేల్పుల లింగయ్య, షేర్ శీను, కడారి రమేష్, బొల్లం వీరస్వామి, చెడిపాక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



ఖానాపురం, నవంబర్ 23 (ఉదయం ప్రతినిధి): మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు భూక్య స్వామిపార్వతీపూర్ణ దంపతుల కుమార్తె వివాహానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులు అఖిలప్రవీణ్ లపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బోడ పూలునాయక్, మాజీ సర్పంచ్ అజ్మీర సాంబయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు బంధాలపు శ్రీనివాస్ గౌడ్, నాయకులు దాసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మట్టా పరామర్శ



సత్తుపల్లి నవంబర్ 23 (ఉదయం ప్రతినిధి):అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందిన డాక్టర్ మట్టా దయానంద్ స్నేహితుడు గొట్టిపళ్ళ భాస్కర్ రావు సతీమణి సరళ పార్థివ దేహానికి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నివాళి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు వివాహ బర్త్డేకార్యక్రమాల్లో పాల్గొన్న గట్టు తాజా మాజీ సర్పంచ్ యు ధనలక్ష్మి







గద్వాల నవంబర్ 23 (ఉదయం ప్రతినిధి):జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గం కేంద్రంలోని గట్టు మండలం లో వివాహ మహోత్సవంలో బర్త్డే ఫంక్షన్ లో పాల్గొన్న గట్టు గ్రామ మాజీ సర్పంచ్ యు ధనలక్ష్మి కృష్ణమూర్తి వివాహ మహోత్స వంలో పాల్గొని నూతన దంపతులకు ఆశీర్వ చనాలు అందిస్తూ, దైవ అనుగ్రహంతో ఆయురారోగ్య ఐశ్వర్యాలతో సుఖసం తోషాలతో నిండిన దాంపత్య జీవితం గడపాలని ఆకాంక్షిం చారు వీరితోపాటు నాయకులు యు యుగేందర్ అడ్వకేట్ గట్టు మండల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు యు శ్రీనాథ్ నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాల్గొ న్నవారు బోయ దేవన్న ఉప్పరి శీను వివాహ మహోత్సవానికి పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, అభిమానులు, నాయకులు కార్యక్రమ నిర్వాహకులు ఘనంగా హాజరయ్యారు.

# మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి

★ ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభం...

★ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరిలక్ష్మణ్ కుమార్





జగిత్యాల నవంబర్ 23 (ఉదయం ప్రతినిధి) మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి పేరిట ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలోని కలెక్టరేట్ లో చేపట్టారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ వికలాంగుల వయోవృద్ధుల ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ లతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలనే ఉద్దేశ్యంతో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ కార్యక్రమం ప్రారంభించామని అర్హులైన మహిళలందరికీ ఇందిరా మహిళా శక్తి చీరలు అందజేస్తామని తెలిపారు పండగ వాతావరణంలో జిల్లాలో చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్ద పీఠ వేస్తుందని తెలిపారు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొదటి సంతకం ఆరు గ్యారంటీ లో భాగంగా మహాలక్ష్మి పథకం అమలు చేస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని తెలిపారు మహిళా అభివృద్ధి కోసం ప్రభుత్వం సోలార్ పవర్ ప్లాంట్ లు పెట్రోల్ బంక్ లు అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా పాఠశాల పర్యవేక్షణ మరమ్మతులు స్కూల్ యూనిఫామ్ లు కుట్టడం మహిళా శక్తి బజార్ లు మహిళ కోసం అమలు చేస్తున్నామని ప్రతి జిల్లాలో మహిళలకు శిక్షణ నైపుణ్యత కోసం 5 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణం ప్రారంభించి పూర్తి చేసుకోబోతున్నామని తెలిపారు ఒక అన్న చెల్లెకు అందించే కానుకగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి అర్హులైన ప్రతి మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు ప్రజా ప్రభుత్వం రాబోవు కాలంలో మహిళల సంక్షేమం అభివృద్ధికై అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు ఈ చీరల కార్యక్రమం ప్రారంభించడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా మహిళలందరికి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మట్లాడుతూ ఉక్కు మహిళా భారత మొదటి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చీరల ప్రారంభిచడం ఆనందంగా ఉందని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ కార్యక్రమం ద్వారా అందిస్తున్న చీరలు అర్హులైన ప్రతి మహిళలకు అందించాలని కోరారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మట్లాడుతూ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి ఆధ్వర్యంలో జిల్లా లో ఆదివారం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ప్రారంభించామని తెలిపారు జిల్లాలో మొత్తం మహిళా సంఘాలు 15,244 ఉండగా అర్హులైన మహిళా సంఘ సభ్యులు 1,77,055 లతో కలుపుకొని అర్హులైన మహిళలు మొత్తం 2,35,439 మంది ఉన్నారు జిల్లాకు ఇప్పటి వరకు 1,89,715 చీరలు రాగా ఆదివారం సాయంత్రం వరకు 45,724 జిల్లాకు చేరతాయని తెలిపారు నియోజకవర్గాల వారిగా మండలాల వారిగా గ్రామాల వారిగా ఉన్న ప్రత్యేక అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు జిల్లా మండల గ్రామ మహిళా సమాఖ్యలు సెర్ప్ సిబ్బందిని సమన్వయం చేసుకోని తగు ప్రోటోకాల్ పాటిస్తూ పండగ వాతావరణంలో ఈ చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టాలని సూచించారు తదనంతరం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి ఆధ్వర్యంలో చీరల పంపిణీ చేస్తూ మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థల ) బి రాజ గౌడ్ డీఆర్డీఓ రఘువరన్ జగిత్యాల జిల్లా సమాఖ్య కార్యదర్శి ఆమని జిల్లా స్థాయి అధికారులు జిల్లా మండల సమాఖ్య లు సెర్ప్ సిబ్బంది పెద్ద ఎత్తున మహిళలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు

❖ రూ. 20 వేలు ఆర్థిక సహాయం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,నవంబర్ 23 (ఉదయం ప్రతినిధి): ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లుతో పాటు సర్వం కోల్పోయిన ఒక కుటుంబానికి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించారు. వివరాల్లోకెళితే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం కె గంగవరం మండలంలోని కోట గ్రామానికి చెందిన గంగుమళ్ల ధర్మయ్య గృహం అగ్నిప్రమాదంలో కాలిపోయింది. కట్టుబట్టలతో, నిలువ నీడలేని పరిస్థితి. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ విచారం వ్యక్తం చేస్తూ తన తండ్రి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంకు ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని సూచించారు. మంత్రి సుభాష్ ఆదేశాల మేరకు వాసంశెట్టి సత్యం ఆదివారం గంగుమళ్ల ధర్మయ్య కుటుంబానికి రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందించడంతోపాటు, నిత్యవసరాలు బియ్యం, కూరగాయలు, దుస్తులు అందించి ధైర్యం చెప్పారు. ఆ కుటుంబానికి గృహ నిర్మాణ పథకం ద్వారా ఇల్లు మంజూరు చేయించి, నూతన గృహం నిర్మించుకునేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. కష్టంలో ఉన్న తమకు మానవత్వంతో ఆర్థికంగా సహాయం అందించిన మంత్రి సుభాష్ కు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి పార్టీ నాయకులు కంచుమర్తి బాబురావు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానవసేవే పరమ ధర్మం ఇదే సత్య సాయి జీవితం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,నవంబర్ 23 (ఉదయం ప్రతినిధి): సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసా ఆయుధాలుగా.. మానవ సేవయే మాధవ సేవగా భావించి సమాజానికి సేవలందించిన మహానుభావులలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా అగ్రభాగాన నిలిచారని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. ఆదివారం రామచంద్రపురం బ్రాడీపేటలోని శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీసత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ సత్యసాయిబాబా సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకొని సేవా కార్యక్రమాల ద్వారా ప్రేరణ పొందాలన్నారు. బాబా సూచించిన నిస్వార్థ సేవ,కరుణ, నిజాయితీ అనే విలువలు ప్రతి ఒక్కరూ ఆచరించాలన్నారు. ఆంధ్ర, తమిళనాడు, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో ప్రజలకు తాగునీరు సౌకర్యం కల్పించారని కొనియాడారు. ఎల్లప్పుడూ సేవ చేస్తూనే ఉండాలి..ఎవరిని నొప్పించకూడదు అనే సిద్ధాంతంతో శ్రీ సత్య సాయి బాబా జీవించారన్నారు. అనంతరం సత్య సాయి సేవా సమితి సమకూర్చిన దుప్పట్లను వాసంశెట్టి సత్యం చేతులు మీదుగా పేదలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం తహసీల్దార్ బండి మృత్యుంజయరావు, ఆర్ ఐ సత్య ప్రసాద్, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది, వీఆర్వోల సంఘం అధ్యక్షులు మద్దాల బాపూజీ, పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉండవిల్లి శివ, కంచుమర్తి బాబురావు, సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## అశోక చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ను ప్రారంభించిన

❖ ఎమ్మెల్యే నాయిని





హనుమకొండ, నవంబర్ 23 (ఉదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ నగరంలో సుబేదారి రోడ్డులోని అసంత భవన్లో నూతనంగా ఏర్పాటు చేసిన అశోక చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ను నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. మానసిక శారీరక లోపాలు ఉన్న పిల్లలకు సేవలు అందిస్తూ వారిలో భాష, శారీరక, మానసిక, సామాజిక నైపుణ్యాలను మెరుగుపరుస్తున్న అశోక చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ సేవలు అభినందనీయమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సంస్థ వ్యవస్థాపక డైరెక్టర్లు డాక్టర్ రాహుల్ గుల్వే మాట్లాడుతూ ఆటిజంతో పాటు పిల్లల భవిష్యత్తు అభివృద్ధికి ఆటంకం అవుతున్నా అనేక సవాళ్లను అధిగమించేందుకు లోపాలున్న పిల్లలను తమ సెంటర్ లో చేర్పించాలని కోరారు. డాక్టర్ కిరణ్ కుమార్ గుల్వే, డాక్టర్ సచిన్ కుమార్ గుల్వే లు మాట్లాడుతూ మానసిక శారీరక లోపాలను పిల్లలను తమ సెంటర్లో చేర్పించడం ద్వారా వారికి నిష్ణాతులైన వైద్యుల సారధ్యంలో వారి లోపాలు తొలగిపోయే విధంగా సేవలందించి వారు సమాజంలో ఉన్నతులుగా ఎదిగేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ సైకాలజిస్ట్ డాక్టర్ నవితా రాహుల్ గుల్వే, కార్పొరేటర్లు తోట వెంకన్న, వేముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల నవంబర్ 23 (ఉదయం ప్రతినిధి) కోరుట్ల సాక్షి ఆర్సి రిపోర్టర్ ముక్కెర చంద్రశేఖర్ అనే కుమారుడు హేమంత్ శ్రీవేద వివాహ వేడుకలు కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలోని ముదిరాజ్ ఫంక్షన్ హాల్లో జరగగా ఇట్టి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం కోరుట్ల నియోజకవర్గంలో జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ బంకెట్ హాల్ ప్రారంభోత్సవ వేడుకల్లో జువ్వాడి నర్సింగరావు



మెట్ పల్లి నవంబర్ 23 (ఉదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ రానవేణి సుజాత సత్యనారాయణ దంపతులు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ బంకెట్ హాల్ ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు శ్రీ బంకెట్ హాల్ నిర్వాహకులు మెట్పల్లి మున్సిపల్ మాజీ చైర్పర్సన్ రానవేణి సుజాత సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నేషనల్ మిల్స్ కం మెటీరియల్ స్కాలర్షిప్ పరీక్ష (ఎన్ఎంఎంఎస్) 2025- 26

జగిత్యాల నవంబర్ 24 (ఉదయం ప్రతినిధి) జిల్లాలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు తేదీ 23 11 2025న జిల్లాలోని 6 పరీక్షా కేంద్రాలలో నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ పరీక్షలకు 1474 మంది విద్యార్థులకు గాను 1416 మంది విద్యార్థులు హాజరయ్యారు పరీక్ష హాజరు 96 శాతం ఇట్టి పరీక్షల నిర్వహణకు జగిత్యాలలో 3 కోరుట్లలో 2 మెట్పల్లిలో 1 కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా విద్యాధికారి కే రాములు తెలిపారు

## సత్య సాయి బాబా శతవర్ష దినోత్సవ వేడుకలు

-భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్





కోరుట్ల నవంబర్ 23 (ఉదయం ప్రతినిధి) భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతవర్ష జన్మదిన వేడుకలను కోరుట్ల పట్టణ శివం రోడ్డులో గల శ్రీ సత్య సాయి బాబా మందిరంలో నిర్వహించారు ఇట్టి వేడుకలకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ విచ్చేశారు ఈ కార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువ మోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



కోరుట్ల నవంబర్ 23 (ఉదయం ప్రతినిధి) కోరుట్ల సాక్షి ఆర్సి రిపోర్టర్ ముక్కెర చంద్రశేఖర్ లత దంపతుల కుమారుడు హేమంత్ శ్రీవేద వివాహ వేడుకలు కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలోని ముదిరాజ్ ఫంక్షన్ హాల్లో జరగగా ఇట్టి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ ఉపాధ్యక్షులు శశిధర్ రెడ్డి నాయకులు నగునూరి గంగాధర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చక్కని ఆరోగ్యం

## షుగర్ పేషెంట్లకు ఈ ఆకు ఒక వరం



ప్రతి రోజూ ఒక జామకాయ తినటం చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా దయాబెటిస్ వ్యాధిత్ బాధపడుతున్నవారు కచ్చితంగా రోజూ జామకాయ తినమని సూచిస్తున్నారు. అంతేకాదు.. జామకాయను పేదవాడి యాపిల్‌గా పిలుస్తారు. పోషకాలు పుష్కలంగా ఉండి, అందరికీ అందుబాటు ధరలో లభిస్తుంది జామకాయ. కేవలం జామ కాయలే కాదు జామ ఆకులతో కూడా ఆరోగ్య ప్రయోజనాలు అనేకం ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అన్ని కాలాల్లో అందుబాటులో ఉండే, ఈ జామ ఆకులను తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. ఉదయం లేవగానే ఖాళీ కడుపుతో జామ ఆకులను నమలడం ద్వారా అనేక వ్యాధుల నుంచి ఉపశమనం పొందవచ్చు. జామ ఆకుల్లో ఫైబర్, విటమిన్ ఎ, విటమిన్ సి, ఫోలిక్ యాసిడ్, డైటరీ మినరల్స్, పొటాషియం, కాపర్, మాంగనీస్ పుష్కలంగా ఉంటాయి. ఉదయాన్నే పరగడుపున జామ ఆకులను నమలడం వల్ల బెల్లీ ఫ్యాట్ తో పాటు బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

ఉదయం లేవగానే ఖాళీ కడుపుతో జామ ఆకులను నమలడం ద్వారా అనేక వ్యాధుల నుంచి ఉపశమనం పొందవచ్చు. జామ ఆకుల్లో ఫైబర్, విటమిన్ ఎ, విటమిన్ సి, ఫోలిక్ యాసిడ్, డైటరీ మినరల్స్, పొటాషియం, కాపర్, మాంగనీస్ పుష్కలంగా ఉంటాయి. ఉదయాన్నే పరగడుపున జామ ఆకులను నమలడం వల్ల బెల్లీ ఫ్యాట్ తో పాటు బరువు తగ్గడానికి సహాయపడుతుంది. జామ ఆకులను రోజూ తీసుకోవడం వల్ల మధుమేహంలో మేలు చేస్తుంది. బ్లడ్‌షుగర్ అదుపులో ఉంటుంది. దీనిలో ఉండే ఫినోలిక్ రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. జామ ఆకు రసంలో ఉండే యాంటీ హైపర్ గ్లైసెమిక్ లక్షణాలు రక్తంలో చక్కెరను కూడా నియంత్రిస్తాయి. పరగడుపున జామ ఆకులను నమలడం వల్ల జీర్ణక్రియకు మేలు చేస్తుంది. జామ ఆకుల్లో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఈ ఆకులను నమలడం వల్ల అజీర్ణం, మలబద్ధకం, గ్యాస్, ఎసిడిటీ వంటి కడుపు సమస్యలు వచ్చే అవకాశం తక్కువ. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు కూడా జామ ఆకులను ప్రతిరోజూ పరగడుపున తీసుకుంటే ఇమ్యునిటీ పెరుగుతుంది. జలుబు, దగ్గు, తలనొప్పి, జ్వరం లాంటి చిన్న చిన్న సమస్యలను చాలా సులువుగా అధిగమించేలా రోగనిరోధకశక్తి పెంచుతుంది. జామ ఆకులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల బీపీ అదుపులో ఉంటుంది.

జామ ఆకులను ఉదయాన్నే ఖాళీ కడుపుతో పొట్టతో నమిలితే ఎక్కువ ప్రయోజనాలు శరీరానికి అందుతాయంటున్నారు నిపుణులు. ఇందుకోసం ఆ ఆకులను రెండు నిమిషాలపాటూ నీటిలో నానబెట్టాలి. ఆ ఆకులపై ఉన్న మురికి పోతుంది. అలా శుభ్రంగా కడిగిన తరువాత రెండు ఆకులను నమలడం మంచిది. ఆ సారాన్ని మింగేస్తే ఎన్నో విధాలుగా ఉపయోగపడుతుంది.

## టైం లేదని బాత్రూంకి వెళ్లకుండా వాయిదా వేస్తున్నారా?



నేటి బిజీ లైఫ్ స్టైల్ వల్ల చాలా మందికి ఉదయాన్నే సరిపడినంత సమయం ఉండటం లేదు. దీనితో కనీసం ప్రశాంతంగా బాత్రూంకి కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఈ అలవాటు అంత మంచిది కాదని హెచ్చరిస్తున్నారు ఆరోగ్య నిపుణులు.. బిజీ లైఫ్‌లో ఉదయం పూట టాయిలెట్‌కి వెళ్లేందుకు కూడా చాలా మందికి సమయం సరిపోదు. ఉదయం నిద్రలేచిన వెంటనే మలవిసర్జన చేయడం ఎంత ముఖ్యమో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇది మన ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో చాలా మందికి తెలియదు. బాత్రూమ్‌కి వెళ్లేందుకు సమయం లేకపోవడం చాలా మంది వాయిదా వేస్తుంటారు. ఈ అలవాటు అంత మంచిదికాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పనిచేసే కార్యాలయంలో అపరిశుభ్రత కారణంగా ఆఫీసు మరుగుదొడ్లను ఉపయోగించడం చాలా మందికి అసౌకర్యంగా ఉంటుంది. దీంతో వారు మలమూత్రాలను బలవంతంగా ఆపేస్తుంటారు. ఇది వారి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని పలువురు నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు వస్తాయో ఇక్కడ తెలుసుకుందాం.. తరచుగా మూత్రాన్ని నిలుపుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. కొంతమంది పరిశుభ్రత కారణాలతో బహిరంగ మరుగుదొడ్లను ఉపయోగించడానికి ఇష్టపడరు. ఇలాంటి వారికి అనుకూలమైన వాతావరణం ఉండాలి. దీంతో వారు బాత్రూంకి వెళ్లరు. కాలక్రమేణా ఇదే అలవాటుగా మారుతుంది. అయితే కడుపులోని ప్రేగులు కూడా ఈ అలవాట్లకు అంతరాయం కలిగిస్తాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఉబ్బరం, మలబద్ధకం కాకుండా, రెక్టల్ ప్రోలాప్స్‌కు కూడా కారణమవుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, రెక్టల్ ప్రోలాప్స్.. పురీషనాళం దిగువ భాగం, పెద్ద ప్రేగు దిగువ భాగం, జీర్ణవ్యవస్థ చివరిలో కండరాలు వెలుపలకు జారిపోయినప్పుడు సంభవిస్తుంది. ఇది తీవ్రమైన నొప్పి, అసౌకర్యాన్ని కలిగిస్తుంది. ఎక్కువ సమయం కడుపులో మూత్ర విసర్జన చేయకుండా నిలుపుకుంటే ఈ సమస్య సంభవిస్తుంది. దీంతో బాత్రూంకి వెళ్లినప్పుడు తీవ్రమైన నొప్పులతో పాటు మలద్వారం చుట్టూ పగుళ్లు ఏర్పడతాయని వైద్యులు చెబుతున్నారు. వృద్ధులలో కూడా అధిక ఒత్తిడి రక్తపోటును పెంచుతుంది. కాబట్టి ఇది మరింత ప్రమాదకరం. ఇది గుండెపోటు లేదా స్ట్రోక్‌కి కూడా దారితీయవచ్చు. ఎందుకంటే హేమోరాయిడ్ రోగులలో గుండె జబ్బులు వచ్చే ప్రమాదం కనీసం 27 శాతం ఎక్కువగా ఉంటుందని అధ్యయనం చెబుతోంది. హేమోరాయిడ్ రోగులలో గుండె జబ్బుల పెరుగుదలకు దారితీసే కారకాలు ఎక్కువగా ఉన్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

## బ్రెయిన్ స్ట్రోక్ వచ్చేముందు కనించే లక్షణాలు



జీవనశైలి వ్యాధుల్లో బ్రెయిన్ స్ట్రోక్ ఒకటి. ఇది రావడానికి ముందు మన శరీరంలో కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. ఇవి కనిపించిన వెంటనే వైద్యుడిని సంప్రదిస్తే ప్రమాదం నుంచి బయటపడొచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. మెదడులోని ఒక భాగంలో రక్తప్రసరణ సరిగ్గా జరగనప్పుడు స్ట్రోక్ వస్తుంది. దీని లక్షణాలను ముందుగా గుర్తిస్తే ప్రాణాపాయం నుంచి బయటపడొచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం.. యునైటెడ్ స్టేట్స్‌లో సంభవిస్తున్న అధిక మరణాల్లో స్ట్రోక్ ప్రధాన కారణం. మెదడులోని ఒక భాగంలో రక్తప్రసరణ సరిగ్గా జరగనప్పుడు స్ట్రోక్ వస్తుంది. దీని లక్షణాలను ముందుగా గుర్తిస్తే ప్రాణాపాయం నుంచి బయటపడొచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం.. యునైటెడ్ స్టేట్స్‌లో సంభవిస్తున్న అధిక మరణాల్లో స్ట్రోక్ ప్రధాన కారణం. ప్రతి సంవత్సరం 795,000 కంటే ఎక్కువ మంది అమెరికన్లు స్ట్రోక్‌తో బాధపడుతున్నారు. మెదడు కణాలు, కణజాలం దెబ్బతినడం వల్ల నిమిషాల్లో మరణిస్తున్నారు. అందువల్ల స్ట్రోక్ లక్షణాలను గుర్తించి చికిత్స తీసుకోవడం చాలా ముఖ్యం. మెదడులో రక్తం సరఫరా సరిగా లేకపోవడం వల్ల కణజాలం, కణాలు దెబ్బతింటాయి. ఇది స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది. దీని వల్ల శరీరంలోని ఇతర అవయవాలు కూడా దెబ్బతింటాయి. స్ట్రోక్‌తో బాధపడుతున్న వ్యక్తికి ఎంత త్వరగా చికిత్స అందిస్తే, అంత మెరుగ్గా ఆరోగ్యం ఉంటుంది. సరైన జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా అనేక రకాల నరాల వ్యాధులు సంభవిస్తున్నాయి. వాటిల్లో మైగ్రేన్లు, స్ట్రోక్స్, మూర్ఛలు, అనేక రకాల క్యాన్సర్లు, మెదడు కణితులు వంటివి వస్తున్నాయి. నేటి కాలంలో ఇవి చాలా సాధారణమైపోయాయి. ప్రతి సంవత్సరం 40 నుండి 50 వేల మంది బ్రెయిన్ ట్యూమర్‌తో మరణిస్తున్నారు. భారతదేశంలోని యువతలో బ్రెయిన్ స్ట్రోక్ కేసులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. గత 5 సంవత్సరాలలో 25 శాతం పెరిగాయి. చాలా కేసులు 25-40 సంవత్సరాల వయస్సు గల వ్యక్తులలో సంభవిస్తున్నాయి. బ్రెయిన్ స్ట్రోక్ వైపు మాత్రమే కాకుండా షుగర్, హై బీపీ వంటి జీవనశైలి వ్యాధులు కూడా పెరుగుతున్నాయి. నిద్రలేమి, గుండె సంబంధిత వ్యాధులు, అధిక రక్తపోటు, ఒత్తిడి, టెన్షన్ వంటి అనేక సమస్యలు కనిపిస్తే వైద్యుడిని సంప్రదించాలి. వాయు కాలుష్యం కూడా బ్రెయిన్ స్ట్రోక్‌కు కారణం అవుతున్నాయి. తలకు ఎలాంటి గాయాలు కాకుండా చూసుకోవాలి. అలాగే ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ధూమపానం, ఒత్తిడిని నివారించాలి. సాధారణ వ్యాయామం కూడా చాలా అవసరం. వ్యాయామం, నడక మధుమేహం, ఊబకాయం, హై బీపీ, డైస్లిపిడెమియా మొదలైన వ్యాధుల నుంచి కాపాడుతుంది. తగిన జాగ్రత్తలు తీసుకుంటే నరాల సంబంధిత వ్యాధులు దూరమవుతాయి. భారతదేశంలో ప్రతి సంవత్సరం 1 లక్షా 85 వేలకు పైగా బ్రెయిన్ స్ట్రోక్ కేసులు నమోదవుతున్నాయి. ప్రతి 40 సెకన్లకు ఒకరు స్ట్రోక్‌కు గురవుతున్నారు.

## మాటిమాటికీ ఆకలిగా అనిపిస్తుందా?



అనారోగ్యానికి ప్రధాన కారణం చక్కెర అధికంగా తీసుకోవడం. నిపుణులు కూడా అదే అంటున్నారు. అయితే చాలామంది దీనిని పెద్దగా పట్టించుకోరు. దీంతో ప్రతిరోజూ చక్కెర ఆహారాలు అధికంగా లాగించేస్తుంటారు. తద్వారా అధికంగా తీపి మీ శరీరంలోకి ప్రవేశిస్తుంది. తర్వాత అది రకరకాల ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. చక్కెర ఎక్కువగా తినడం వల్ల మరింత ఆకలి వేస్తుంది. ఎందుకంటే ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. అంతే త్వరగా పడిపోతుంది. దీంతో ఆకలి పెరుగుతుంది. చక్కెర మీకు తక్షణ శక్తిని ఇస్తుంది. కానీ మీ రక్తంలో చక్కెర స్థాయిలు పడిపోయినప్పుడు, అలసిపోయినట్లుగా మారి నీరసంగా అనిపిస్తుంది. అధిక చక్కెర కొవ్వుగా మారుతుంది. ముఖ్యంగా బొడ్డు చుట్టూ ఇది పేరుకుపోతుంది. దీంతో శరీరం అదనపు కేలరీలు కొవ్వుగా మారి కడుపు చుట్టూ నిల్వ చేస్తుంది. అంతే.. వేగంగా బరువు పెరిగిపోతారు. అధిక చక్కెర మొటిమలు, ఇతర చర్మ సమస్యలను కలిగిస్తుంది. ఇది ఇన్సులిన్ స్థాయిలను పెంచుతుంది. ఇది వాపుకు కూడా దారితీస్తుంది. చక్కెర నోటిలో బ్యాక్టీరియాను ఫీడ్ చేస్తుంది. ఇది మరింత కావిటీస్, దంత క్షయానికి దారితీస్తుంది. ఎక్కువ చక్కెర తీసుకోవడం వల్ల మీ రక్తపోటు పెరుగుతుంది. మీ గుండె సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు హెచ్చుతగ్గులు రావడం మూడ్ స్వింగ్స్‌కు కారణం అవుతుంది. అంటే మూడీగా, ఆత్రుతగా లేదా చిరాకుగా అనిపిస్తుంది. అలాగే ఎక్కువ చక్కెర తినడం వల్ల స్వీట్లను ఎక్కువగా తినాలని అనిపిస్తుంది. చక్కెర మీ శరీరంలో మంటను కలిగిస్తుంది. ఇది కీళ్ల నొప్పులు, ఇతర తాపజనక సమస్యలకు దారితీస్తుంది. చక్కెర మీ నిద్రకు కూడా భంగం కలిగిస్తుంది. దీంతో నిద్ర పట్టడం కష్టమవుతుంది. మీకు ఈ లక్షణాలలో దేనినైనా అనుభవిస్తే, ఆలస్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించండి. అలాగే వెంటనే స్వీట్లు తీసుకోవడం తగ్గించండి. ఆరోగ్యాన్ని కాపాడుకోండి. స్వీట్లు తినాలనుకున్నప్పుడు దానికి బదులు ఇతర పదార్థాలు తినడానికి ట్రై చేయాలి.

## ఆరోగ్యానికి మేలు చేసే ఎండు ఉసిరి



ఆరోగ్య సిరి అంటారు..ఎందుకంటే.. ఉసిరి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఆయుర్వేద నిపుణులు పదే పదే చెబుతుంటారు. ఉసిరిని తీసుకోవడం వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని సూచిస్తున్నారు. విటమిన్ సి పుష్కలంగా ఉండే ఉసిరిని రోజూ తీసుకోవటం వల్ల మనలో రోగనిరోధక శక్తి బలపడుతుంది. సీజనల్ వ్యాధులైన జలుబు, గొంతునొప్పి వంటి సమస్యలకు మంచి చికిత్సగా పనిచేస్తుంది. అంతేకాదు..ఆరోగ్యంతో పాటు అందానికి కూడా ఉసిరి దివ్యౌషధంగా పనిచేస్తుంది. అలాంటి ఉసిరిని సీజన్ వచ్చేసింది. వీటిని పెద్దమొత్తంలో తెచ్చుకుని ముక్కలుగా చేసుకుని ఎండబెట్టి కూడా వాడుకొవచ్చునని నిపుణులు చెబుతున్నారు. ఇలా ఎండిన ఉసిరిని డయాబెటిస్ సహా అనేక వ్యాధులకు సహజ నివారణిగా వాడొచ్చునని చెబుతున్నారు.. ఉసిరిలో ఉండే విటమిన్ సి ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరానికి కావాల్సిన ఐరన్ శోషణలో సహాయపడుతుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరిస్తాయి, కణాలను దెబ్బతినకుండా కాపాడుతాయి. ఉసిరిలోని టానిన్లు రక్తస్రావ నివారిణిగా పనిచేస్తుంది. యాంటీ ఇన్‌ఫ్లమేషన్ లక్షణాలను కలిగి ఉండే సమ్మేళనాలు. ఫైబర్ అధికంగా ఉండి జీర్ణక్రియ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. ప్రేగు కదలికలను నియంత్రిస్తుంది. ఎండు ఉసిరిలోనూ విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండే పోషకాల గని అంటారు. బాగా ఎండిన ఉసిరిముక్కలు ఏడాది పొడవునా వాడుకోవచ్చు. ఉసిరిలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు ఉసిరిలో ఎక్కువగా ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచటంతో పాటు ఇన్ఫెక్షన్లు, వ్యాధులతో పోరాడటానికి ఇది మెరుగ్గా పనిచేస్తుంది. కొల్లాజన్ కణజాలాన్ని రక్షించి, వృద్ధాప్య లక్షణాలని రాకుండా చూస్తుంది. ఉసిరికాయలలో యాంటీ ఏజింగ్ లక్షణాలతో పాటు, రోగనిరోధక శక్తిని పెంచే గుణాలు కూడా ఉంటాయి. ఎండిపోయిన ఉసిరి ముక్కల్ని తింటే, వృద్ధాప్య లక్షణాలు తగ్గించుకోవచ్చు. చర్మంపై ఏర్పడే ముడతలు, గీతలు వంటి వృద్ధాప్య సంకేతాలను కూడా తగ్గించడంలో సహాయపడవచ్చు. దీన్ని పొడిగా తయారు చేసుకుని, తేనె కలిపి కూడా తీసుకుంటే చక్కటి ఫలితం ఉంటుంది. చర్మం పై ముడతలు రాకుండా ఉసిరి కాపాడుతుంది. ఉసిరి తీసుకోవటంతో నోటి పూతని తగ్గిస్తుంది. డయాబెటిస్ ఉన్నవాళ్లు కూడా ఉసిరిని వాడడం మంచిది. షుగర్ ఉన్నవాళ్లు ఉసిరిని తీసుకుంటే అది వారికి దివ్య ఔషధంలా పనిచేస్తుంది. అంతే కాకుండా, బరువు తగ్గాలనుకునే వాళ్ళు ఉసిరిని తీసుకుంటే సులభంగా బరువు తగ్గడానికి దోహదం చేస్తుంది.. ఉసిరిని మనం జ్యూస్ తయారు చేసుకుని కూడా తీసుకోవచ్చు.

## తెల్లజుట్టు నల్లగా మార్చడానికి హెయిర్‌డై అవసరం లేదు

ప్రస్తుత రోజుల్లో చాలా మంది చిన్న వయసులోనే జుట్టు నెరిసిపోవటం, హెయిర్ డై వాడుతూ సైడ్‌ఎఫెక్ట్స్‌తో ఇబ్బంది పడుతున్నారు. అలాంటివారికి ఓ బెస్ట్ హోం రెమిడీ ఉంది..మీకు అందుబాటులో ఉండే ఔషధ మూలికలతో మీ తెల్ల జుట్టును సహజంగా నల్లగా మార్చేసుకోవచ్చు. ఇది మీ జుట్టుకు సహజమైన కండీషనర్‌గా పనిచేస్తుంది. జుట్టును మృదువుగా, నల్లగా చేస్తుంది. జుట్టు మూలాలను బలోపేతం చేయడంలో, జుట్టుకు పోషణ అందించడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. జుట్టు నెరిసిపోవడం అనేది వయసు పెరిగే కొద్దీ ప్రతి ఒక్కరిలో జరిగే సహజ ప్రక్రియ. సాధారణంగా 30 ఏళ్ల తర్వాత జుట్టు బూడిద రంగులోకి మారుతుంది. వయసు పెరిగే కొద్దీ మెలనిన్ ఉత్పత్తి తగ్గిపోతుంది. లేదంటే ఆగిపోతుంది. దీని వల్ల జుట్టు తెల్లగా మారుతుంది. మెలనిన్ తగ్గింపు ప్రభావం చర్మం, జుట్టు మీద కనిపిస్తుంది. మెలనిన్ తగ్గడం వల్ల జుట్టు రంగు రంగులోకి మారుతుంది. చర్మం తెల్లగా మారుతుంది. అయితే, చిన్న వయసులోనే జుట్టు నెరిసిపోవడం వెనుక జన్యుశాస్త్రం, హైపోథైరాయిడిజం, ప్రోటీన్, ఖనిజాల లోపం, విటమిన్ లోపం, బొల్లి, డౌన్ సింద్రోమ్, కొన్ని వ్యాధులకు మందులు తీసుకోవడం వంటి అనేక కారణాలు ఉన్నాయి.చాలా మంది తెల్ల వెంట్రుకలు కనిపించకుండా ఉండేందుకు తరచుగా జుట్టుకు రంగులు వేస్తారు. ఇలా హెయిర్ డైని ఉపయోగించడం వల్ల జుట్టు మీద సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. హెయిర్ డై ఉపయోగించడం వల్ల మిగిలిన నల్లటి జుట్టు కూడా తెల్లగా మారుతుంది. ఇలాంటి సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయనే భయంతో కొంతమంది చిన్నవయసులోనే వచ్చిన నెరిసిన జుట్టుతో అలాగే జీవించడం మంచిదని అనుకుంటారు. మీరు కూడా జుట్టు నెరసిపోయిన జుట్టు సమస్యతో ఆందోళన చెందుతూ, హెయిర్ డై వాడితే ఏమవుతుందోనని భయపడుతూ ఉంటే, మీరు కొన్ని ప్రత్యేకమైన హోం రెమెడీస్ ఉపయోగించి మీ జుట్టుకు రంగు వేయవచ్చు. కొన్ని మూలికలు, కొన్ని ఔషధాలతో మీ జుట్టు తెల్లబడకుండా నిరోధించడంతోపాటు జుట్టును నల్లగా మార్చుకోవచ్చు అంటున్నారు నిపుణులు.. ఇంట్లోనే జుట్టును నల్లగా మార్చుకోవడం ఎలాగో తెలుసుకుందాం. కరివేపాకు, ఉసిరి, బ్రహ్మి పొడి తెల్ల జుట్టును నల్లగా మార్చడానికి ఉత్తమమైన ఆయుర్వేద మూలికలు. ఔషధ గుణాలు పుష్కలంగా ఉండే కరివేపాకును తీసుకోవడం వల్ల ఆహారం రుచి పెరగడమే కాకుండా జుట్టు నల్లబడుతుంది. కరివేపాకులో జుట్టును నల్లగా చేసే గుణాలు ఎక్కువగా ఉన్నాయి.. కరివేపాకులో జుట్టుకు చాలా మేలు చేసే అనేక పోషకాలు ఉన్నాయి. ఇందులో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ బి, ప్రొటీన్లు తగినంత మొత్తంలో ఉంటాయి. ఇవి జుట్టుకు పోషణనిస్తాయి. కరివేపాకుతో పాటు ఉసిరికాయను ఉపయోగించడం వల్ల జుట్టు నల్లబడటంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఉసిరి జుట్టు మీద సహజమైన కండీషనర్‌గా పనిచేస్తుంది. జుట్టును మృదువుగా చేస్తుంది. జుట్టు మూలాలను బలోపేతం చేయడంలో, జుట్టుకు పోషణ అందించడంలో ఉసిరి చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. బ్రహ్మి పొడిని బ్రెయిన్ టానిక్ అని కూడా అంటారు. ఈ పొడి జుట్టు మీద మ్యాజిక్‌లాంటి ప్రభావాన్ని కలిగిస్తుంది. దీన్ని జుట్టుకు ఉపయోగించడం వల్ల జుట్టుకు మంచి పోషణ అందుతుంది. క్రమంగా జుట్టు నల్లగా మారుతుంది.

## బిజినెస్

### ఆల్ టైమ్ కనిష్ఠానికి రూపాయి.. ఒక్కరోజే భారీగా పతనం




డాలర్ వద్ద భారత కరెన్సీ రూపాయి చారిత్రక కనిష్ఠానికి పతనమైంది. శుక్రవారం డాలర్ తో పోలిస్తే.. రూపాయి విలువ ఏకంగా 98 పైసలు నష్టపోయి..రూ.89.66 వద్ద ముగిసింది. రూపాయి విలువ 89 మార్క్ను దాటడం ఇదే తొలిసారి. 2022 ఫిబ్రవరి 24న రూపాయి 99 పైసలు నష్టపోయింది. గడిచిన మూడేళ్లలో ఎన్నడూలేని రీతిలో ఒక్కరోజులోనే రూపాయి 98 పైసలు నష్టపోయింది. ఏడాది కాలంలో ఇప్పటి వరకూ రూపాయి విలువ 4.6 శాతం మేర క్షీణించి.. ఆసియాలోనే అత్యంత బలహీనపడిన కరెన్సీగా నిలిచింది. దిగుమతిదారుల నుంచి డాలర్లకు ఒక్కసారిగా డిమాండ్ పెరగడం, అంతర్జాతీయ డాలర్ ఇండెక్స్ బలపడటం రూపాయిపై తీవ్ర ఒత్తిడిని పెంచాయని మార్కెట్ నిపుణులు చెప్తున్నారు. భారత్ ఇరాన్ నుంచి చమురు కొనుగోలు చేస్తుండటంతో అమెరికా ఆంక్షలు విధించడం, టెక్నాలజీ షేర్లలో అమ్మకాల ఒత్తిడి, విదేశీ పెట్టుబడుల తరలింపు వంటి అంశాలు కూడా ప్రతికూలమైన ప్రభావం చూపాయి. త్వరలోనే రూపాయి విలువ 90 మార్క్ ను కూడా దాటవచ్చని యా వెల్త్ గ్లోబల్ రీసెర్చ్ డైరెక్టర్ అనూజ్ గుప్తా అంచనా వేశారు.

### అమెజాన్ యాప్‌లో 'ప్రైస్ హిస్టరీ' పేరుతో కొత్త ఫీచర్



ప్రముఖ ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ వినియోగదారుల కోసం ఒక కీలకమైన, సరికొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తెచ్చింది. షాపింగ్ ప్రియులకు ఎంతగానో ఉపయోగపడే 'ప్రైస్ హిస్టరీ' ఫీచర్‌ను తన మొబైల్ యాప్‌లో ప్రవేశపెట్టింది. దీని సహాయంతో వినియోగదారులు ఒక వస్తువు ధర గత 30 నుంచి 90 రోజుల్లో ఎంత పెరిగింది లేదా ఎంత తగ్గింది అనే విషయాన్ని సులభంగా తెలుసుకోవచ్చు.ఇంతకుముందు ఒక వస్తువు ధరల చరిత్రను విశ్లేషించాలంటే కస్టమర్లు థర్డ్ పార్టీ యాప్‌లు లేదా ఇతర వెబ్‌సైట్లపై ఆధారపడాల్సి వచ్చేది. ఈ ఇబ్బందికి చెక్ పెడుతూ అమెజాన్ ఇప్పుడు తన యాప్‌లోనే ఈ సదుపాయాన్ని కల్పించింది. వినియోగదారులు ఏదైనా ప్రొడక్ట్‌ను ఎంపిక చేసుకుని, పేజీలో కిందికి స్క్రోల్ చేస్తే ధర వివరాల పక్కనే 'ప్రైస్ హిస్టరీ' ఆప్షన్ కనిపిస్తుంది.దానిపై క్లిక్ చేయగానే, గత 30 నుంచి 90 రోజుల మధ్య ఆ వస్తువు నమోదైన కనిష్ఠ, గరిష్ఠ ధరలను ఒక గ్రాఫ్ రూపంలో స్పష్టంగా చూపిస్తుంది. ముఖ్యంగా పండుగలు, ప్రత్యేక సేల్స్ సమయాల్లో ఈ ఫీచర్ కొనుగోలుదారులకు సరైన నిర్ణయం తీసుకోవడానికి ఎంతగానో సహాయపడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# జీఎస్టీ తగ్గించినా ధరలు ఎందుకు తగ్గలే




చాలా రకాల వస్తువులపై వస్తు సేవల పన్ను (జీఎస్టీ) రేట్లను గత సెప్టెంబర్ నెలలో కేంద్ర ప్రభుత్వం తగ్గించింది. జీఎస్టీ మండలి ఏదైనా వస్తువు లేదా సేవపై జీఎస్టీ రేటును తగ్గించినప్పుడు వినియోగదారులు ఆయా వస్తువుల ధరలు తగ్గాలని సహజంగా భావిస్తారు. సెక్షన్ 171లోని యాంటీ ప్రాఫిటీరింగ్ రూల్ ప్రకారం పన్ను ఏ మేరకు తగ్గుతుందో ఆ స్థాయిలో వినియోగదారులకు ప్రయోజనం అందించాలి. అయితే, వాస్తవంలో చాలా సందర్భాల్లో పన్ను తగ్గింపు ప్రయోజనం పూర్తిగా వినియోగదారులకు చేరడం లేదు.దీని వెనుక ఉన్న కారణాలను విశ్లేషిస్తూ ప్రముఖ ఆర్థికవేత్తలు పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు.తయారీ ఖర్చుల పెరుగుదల కారణంగా పన్ను రేటు తగ్గినా వస్తువులను తయారు చేయడానికి అయ్యే ముడి సరుకు ఖర్చులు, కార్మిక వ్యయాలు, ఇంధన ధరలు వంటి ఇతర ఉత్పత్తి వ్యయాలు పెరిగితే కంపెనీలు ధరలు తగ్గించలేవు. ఇలా తయారీ వ్యయాల పెరుగుదలతో పన్ను తగ్గింపు ప్రయోజనం వినియోగదారులకు అందించలేరు.అధిక లాభాల లక్ష్యం మరో కారణం. కొన్ని కంపెనీలు ముఖ్యంగా మార్కెట్‌లో బలమైన పట్టు ఉన్నవి జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాన్ని వినియోగదారులకు అందించకుండా ఆ తగ్గింపు మొత్తాన్ని తమ లాభాల మార్జిన్‌ను పెంచుకోవడానికి ఉపయోగిస్తాయి. పన్ను తగ్గినా, ధరను పాత స్థాయిలోనే ఉంచుతాయి. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ సమస్యలు కూడా మరో కారణంగా చెప్పవచ్చు. కొన్నిసార్లు జీఎస్టీ రేటు తగ్గించినప్పుడు కంపెనీలు తీసుకునే ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ మొత్తం తగ్గిపోవచ్చు. ఫలితంగా తయారీకి అయ్యే మొత్తం ఖర్చులో పెరుగుదల కనిపించవచ్చు. ఈ భారాన్ని కంపెనీలు తుది ఉత్పత్తి ధరపై వేస్తాయి. దీంతో ధరల తగ్గుదల పెద్దగా కనిపించదు. కొన్ని వస్తువులపై జీఎస్టీ కోతలు కేవలం కొన్ని నిర్దిష్ట రకాల ఉత్పత్తులకు మాత్రమే వర్తిస్తుంటాయి. కానీ మొత్తం కేటగిరీకి వర్తించకపోవచ్చు. ఈ విధానపరమైన సంక్లిష్టత కారణంగా వ్యాపారులు మొత్తం ధరలను తగ్గించడానికి ఆసక్తి చూపరు. మరోవైపు మార్కెట్‌లో బలమైన పోటీ లేకపోతే ధరలను తగ్గించాల్సిన అవసరం కంపెనీలకు ఉండదు. పన్ను తగ్గింపు ప్రయోజనం కచ్చితంగా వినియోగదారులకు చేరాలంటే ఆ మార్కెట్‌లో ఆరోగ్యకరమైన, తీవ్రమైన పోటీ ఉండాలి. జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలు వినియోగదారులకు చేరేలా చూసేందుకు నేషనల్ యాంటీ ప్రాఫిటీరింగ్ అథారిటీ వంటి సంస్థలను ఏర్పాటు చేశారు. అయినప్పటికీ దేశంలో వందల కోట్ల లావాదేవీల పర్యవేక్షణ ఈ సంస్థకు సవాలుగా మారింది. కేవలం పన్ను కోత మాత్రమే కాకుండా ఉత్పత్తి వ్యయాలు, మార్కెట్ పోటీ, వ్యాపారుల లాభాల ధోరణి వంటి అంశాలు తుది ధరలపై నిర్ణయాత్మక ప్రభావం చూపుతాయి. ఈ సమస్యలను పరిష్కరించగలిగితే జీఎస్టీ పన్ను తగ్గింపు ప్రయోజనాలను గరిష్ఠ స్థాయిలో వినియోగదారులకు చేరేలా చేయవచ్చని ఆర్థికవేత్తలను సూచిస్తున్నారు.

# ఏడాది దాటితే గ్రాట్యుటీ.. కొత్త లేబర్ కోడ్స్‌లో మార్పులివే



మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఉద్యోగుల సంక్షేమం, భద్రతకు పెద్ద పీట వేస్తూ కేంద్రం ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ (కార్మిక స్మృతులు) నోటిఫై చేసింది. దశాబ్దాలుగా అమలులో ఉన్న 29 పాత కార్మిక చట్టాల స్థానంలో వీటిని రూపొందించింది. దేశవ్యాప్తంగా తక్షణమే అమలులోకి తీసుకొస్తున్నట్లు శుక్రవారం ప్రకటన చేసింది. కార్మిక చట్టాల విషయంలో చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఈ సంస్కరణలు ఉద్యోగుల భద్రత, సామాజిక భద్రత, మహిళా సాధికారత, సమాన వేతనాలు సహా అసంఘటిత రంగ కార్మికులకు ప్రధానంగా గిగ్, ప్లాట్ ఫామ్ వర్కర్లకు రక్షణ కల్పించడంలో కీలక మైలురాయిగా చెప్పవచ్చు. కొత్త లేబర్ కోడ్స్ అమలులోకి వచ్చిన క్రమంలో ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో ప్రతి ఒక్కరు కచ్చితంగా తెలుసుకోవాలి. కొత్త చట్టాల్లోని కొన్ని ముఖ్యమైన అంశాలు పరిశీలిస్తే ప్రధానంగా ఉద్యోగులందరికీ నియామక పత్రాలు తప్పనిసరి చేసింది. దీంతో ఉద్యోగ భద్రత, పారదర్శకత, స్థిరమైన ఉపాధికి లిఖితపూర్వకంగా హామీ లభిస్తుందని కేంద్రం పేర్కొంది. అలాగే గిగ్, ప్లాట్ ఫామ్ కార్మికులు సహా ఉద్యోగులందరికీ సామాజిక భద్రత పథకాలైన ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐసీ, బీమా వంటివి కల్పించాల్సి ఉంటుంది.ఫిక్స్‌డ్ టర్మ్ ఉద్యోగులకు ఇకపై శాశ్వత ఉద్యోగులతో సమానంగా అన్ని ప్రయోజనాలు కల్పించాల్సి ఉంటుంది.ఎఫ్‌టీఈ ఉద్యోగులకు 5 సంవత్సరాలకు బదులుగా కేవలం 1 ఏడాది సర్వీస్ పూర్తయిన తర్వాతే గ్రాట్యుటీకి అందించాలి.కార్మికులు అందరికీ కనీస వేతనం అనేది చట్టబద్ధమైన హక్కుగా మారింది.కంపెనీల యజమానులు సకాలంలో వేతనాలు చెల్లించడం తప్పనిసరి.ఐటీ ఉద్యోగులకు నెలలో 7వ తేదీ లోపు వేతనాలు చెల్లించాల్సిందే.బీడీ, సిగరెట్, మైనింగ్ పరిశ్రమల్లో పని చేసే వారు 8-12 గంటల వరకు పని చేయొచ్చు. వారానికి 48 గంటలు మించకూడదు. 30 రోజుల పని పూర్తి చేసుకున్నట్లయితే బోనస్ పొందేందుకు అర్హత లభిస్తుంది.40 సంవత్సరాలు దాటిన ఉద్యోగులకు యాజమాన్యాలు ఉచిత వార్షిక వైద్య పరీక్షలు అందించడం తప్పనిసరి.సమాన పనికి సమాన వేతనం తప్పనిసరి. సంస్థలో ట్రాన్స్‌జెండర్ సహా లింగ వివక్ష చట్టబద్ధంగా నిషేధం. సాధారణ పని గంటలు దాటి పని చేసినట్లయితే రెగ్యులర్ వేతనానికి రెట్టింపు వేతనం చెల్లించాల్సి ఉంటుంది. రాత్రి షిఫ్టుల్లో, అన్ని రకాల పనుల్లోనూ (అండర్ గ్రౌండ్ మైనింగ్ సహా) మహిళలకు అనుమతి. అయితే, అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలి, మహిళల సమ్మతి తప్పనిసరి.

## స్పోర్ట్స్

# ముగిసిన తొలి రోజు ఆట.. సఫారీలదే పై చేయి



గువహటి వేదికగా భారత్‌తో జరుగుతున్న రెండో టెస్టు తొలి రోజు ఆటలో సౌతాఫ్రికా పై చేయి సాధించింది. మొదటి రోజు ఆట ముగిసే సమయానికి దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 6 వికెట్ల నష్టానికి 247 పరుగులు చేసింది. ప్రస్తుతం క్రీజులో ముత్తుసామి (25బి), వెర్రిన్ (1బి) ఉన్నారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ప్రోటీస్ జట్టుకు ఓపెనర్లు మార్క్రమ్ (38), రికెల్టన్ (35) శుభారంభాన్ని అందించారు. బ్యాటర్లకు అనుకూలంగా ఉండే విధంగా పిచ్ తయారు చేయడంతో తొలి వికెట్‌ను సాధించేందుకు భారత బౌలర్లు తీవ్రంగా శ్రమించారు. జస్ప్రీత్ బుమ్రా అద్భుతమైన బంతితో మార్క్రమ్‌ను ఔట్ చేయడంతో భారత్‌కు తొలి వికెట్ లభించింది. అనంతరం ట్రిస్టన్ స్టబ్స్ (49), కెప్టెన్ టెంబా బవుమా (41) నిలకడగా ఆడి ఇన్నింగ్స్‌ను నడిపించారు. అయితే రెండో సెషన్‌లో మాత్రం భారత బౌలర్లు పుంజుకున్నారు. ముఖ్యంగా స్పిన్నర్లు కీలక వికెట్లు పడగొట్టారు. రికెల్టన్, స్టబ్స్, ముల్డర్‌లను కుల్దీప్ యాదవ్ పెవిలియన్‌కు పంపగా.. బవుమాను జడ్డూ బోల్తా కొట్టించాడు. భారత బౌలర్లలో ఇప్పటివరకు కుల్దీప్ యాదవ్ మూడు వికెట్లు పడగొట్టగా.. జస్ప్రీత్ బుమ్రా, సిరాజ్, జడేజా తలో వికెట్ దక్కించుకున్నారు.

### ఒక గ్రూప్‌లో ఐదు జట్లు.. ఆతిథ్య దేశాలతో తలపడేది ఎవరంటే..?



వచ్చే ఏడాది భారత్, శ్రీలంక పురుషుల పొట్టి ప్రపంచకప్ టోర్నీ నిర్వహిస్తున్నాయి. ఫిబ్రవరి 7న విశ్వ క్రీడా సమరం ప్రారంభం కానున్న నేపథ్యంలో అంతర్జాతీయ క్రికెట్ మండలి(%×జజ%) ఇప్పటికే ఇరుదేశాల్లో కలిపి8 నగరాలను ఎంపిక చేసింది. తాజాగా టోర్నీలో ఆడనున్న 20 జట్లను నాలుగు గ్రూప్‌లుగా చేసింది ఐసీసీ. ఆతిథ్య జట్టైన టీమిండియా, శ్రీలంక గ్రూప్ దశలో కఠిన ప్రత్యర్థులతో తలపడనున్నాయి. ఈసారి కూడా దాయాదులైన భారత్, పాక్ ఒకే గ్రూప్‌లో ఉండడంతో మరో ఉత్కంఠ పోరుకోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పొట్టి వరల్డ్ కప్ నిర్వహణ పనుల్లో వేగం పెంచింది ఐసీసీ. టోర్నీకి సమయం దగ్గరపడుతున్నందున వేదికలను ఖరారు చేసిన ఐసీసీ శనివారం 20 జట్లను గ్రూప్‌లుగా విభించింది. ఒక్కదాంట్లో ఐదు చొప్పున నాలుగు గ్రూప్‌లను చేసింది. ఆతిథ్య దేశమైన టీమిండియా గ్రూప్‌లో పాకిస్థాన్ మాత్రమే పెద్ద జట్టు. కానీ, శ్రీలంక గ్రూప్‌లో ఆస్ట్రేలియా ఉండడంతో ఆ జట్టుకు కఠిన సవాల్ ఎదురవ్వనుంది. ఇక గ్రూప్ 3లో ఇంగ్లండ్, వెస్టిండీస్.. గ్రూప్ 4లో దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ వంటి టెస్టు క్రికెట్ ఆడే జట్లు ఉన్నాయి.

గ్రూప్ -1 : భారత్, పాకిస్థాన్, నెదర్లాండ్స్, నమీబియా, యూఎస్ఏ.

గ్రూప్ -2 : శ్రీలంక, ఆస్ట్రేలియా, జింబాబ్వే, ఐర్లాండ్, ఒమన్.

గ్రూప్ -3 : ఇంగ్లండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, నేపాల్, ఇటలీ.

గ్రూప్ -4 : దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, అఫ్గనిస్థాన్, యూఏఈ, కెనడా.

### యాషెస్‌లో ఓ అరుదైన టెస్టు.. చరిత్రను తిరగరాసిన హెడ్, స్టార్క్..!



యాషెస్ సిరీస్‌లో కనీవినీ ఎరుగని అద్భుతం ఆవిష్కృతమైంది. పేసర్ల వికెట్ల వేటతో ఉత్కంఠ రేపిన పెర్త్ టెస్టు ఆశ్చర్యంగా రెండోరోజే ముగిసింది. తొలి రోజే 19 వికెట్లు పడడం ఒక రికార్డు అయితే.. ఆతిథ్య ఆసీస్ గెలుపొందడం మరో రికార్డు. మొత్తానికి యాషెస్ వందేళ్ల చరిత్రలోనే అరుదైన మ్యాచ్‌గా పెర్త్ టెస్టు పుస్తకాల్లోకెక్కింది. పేసర్లు వికెట్ల పండుగ చేసుకున్న చోట ఒకేఒక్కడు ఇంగ్లండ్ నుంచి విజయాన్ని లాక్కున్నాడు. తన అసాధారణ విధ్వంసంతో ఓపెనర్ ట్రావిస్ హెడ్ బంతితో చెమటలు పట్టించిన మిచెల్ స్టార్క్ చరిత్రను తిరగరాశారు. పెర్త్ మ్యాచ్‌లో బద్దలైన రికార్డులేంటో చూద్దాం.. టెస్టు ఫార్మాట్లోని అతిపెద్ద సిరీస్‌లలో ఒకటైన యాషెస్ ఆరంభం 'నభూతో న భవిష్యత్' అనే చెప్పాలి. ఆసీస్ గడ్డపై సిరీస్ విజయంపై గంపెడు ఆశలతో విమానమెక్కి వచ్చిన బెన్ స్టోక్స్ బృందానికి పెద్ద షాక్ తగిలింది. తొలి రోజే 19 వికెట్లు పడడంతో మ్యాచ్ ఫలితం రెండు మూడు రోజుల్లోనే తేలిపోనుందనే అంచనాకు వచ్చారంతా. ఇంగ్లండ్ ఆటగాళ్లు, కంగారూ టీమ్‌లోని స్టార్లు అపసోపాలు పడ్డచోట ట్రావిస్ హెడ్ తుఫాన్ ఇన్నింగ్స్‌తో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఇంగ్లీష్ బౌలింగ్ దళాన్ని కకావికలం చేసిన ఈ చిచ్చరపిడుగు 69 బంతుల్లోనే శతకంతో ఆసీస్ విజయంలో కీలకమయ్యాడు. అంతే.. రెండు రోజుల్లోనే మ్యాచ్ ముగిసి.. ఆతిథ్య ఆస్ట్రేలియా 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. రికార్డుల విషయానికొస్తే.. ఐదోరోజులు రసవత్తర పోరాటం చూడాలనుకున్న అభిమానులకు పెర్త్ టెస్టు రెండో రోజే మ్యాచ్ ముగిసింది. ఇలా రెండురోజుల్లోనే ఫలితం తేలడం ఈ సిరీస్ వందేళ్ల చరిత్రలో ఇదే తొలిసారి. ఇదివరకూ 1921లో ట్రెంట్‌బ్రిడ్జ్‌లో మ్యాచ్ సైతం రెండు రోజుల్లోనే ముగిసింది. బంతుల పరంగానూ పెర్త్ టెస్టు రికార్డు పట్టేసింది. ఈ మ్యాచ్‌లో 847 బంతుల్లోనే మ్యాచ్ పూర్తైంది. యాషెస్ చరిత్రలో ఇంత తక్కువ బంతులు వేయడం ఇది మూడోసారి మాత్రమే. 1888లో ఇంగ్లండ్ గడ్డపై 788 బంతుల్లోనే మ్యాచ్ ముగియగా.. 1894-95 సిడ్నీలో 911 బంతుల్లోనే విజేత ఎవరో తేలిపోయింది.

# ఎస్సీ, ఎస్టీ యువతకు ఉచితంగా సివిల్స్ కోచింగ్

- దరఖాస్తుకు ఈ నెల 26 ఆఖరు తేది
- నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి
- అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వి.ప్రసన్న వెంకటేష్

కడప, నవంబర్ 23,(వుదయం ప్రతినిధి):ఎస్సీ,ఎస్టీ నిరుద్యోగ యువతకు యూపీఎస్సీ సివిల్స్ ఉచిత శిక్షణ ఇస్తున్నామని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఐఏఎస్ వి.ప్రసన్న వెంకటేష్ ఆదివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోని 340 మంది నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ యువతకు యూపీఎస్సి సివిల్స్ ప్రిలిమినరీ ఎగ్జామ్ కి ఉచిత శిక్షణ ఇవ్వనున్నాం.విజయవాడ,విశాఖపట్నం, తిరుపతి డా.బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిళ్లలో ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. 4 నెలల శిక్షణా కాలంలో (10.12.2025 నుంచి 10.04.2026 వరకు) అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తాం. ఈ నెల 13 నుంచి 26 వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించబడతాయి. దరఖాస్తుకు మరో మూడు రోజులలే మిగిలి ఉన్నందున అభ్యర్థులు త్వరగా చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 30.11.2025 న స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తాం. మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తాం. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి, మరిన్ని వివరాలకు https://apstudycircle.apcfss.in వెబ్ సైట్ ని సంప్రదించాలని అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వి.ప్రసన్న వెంకటేష్ తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షేక్ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వి.యస్.ముక్తియార్ కి సన్మానం



ప్రొద్దుటూరు, నవంబర్ 23, (వుదయం ప్రతినిధి): ప్రొద్దుటూరు పురపాలక ఇన్చార్జ్ ఛైర్మన్ గా, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా, ప్రొద్దుటూరు అంజుమన్ అహలే ఇస్లాం కమిటీ అధ్యక్షులుగా, ముక్తియార్ విద్యాసంస్థల అధినేతగా వివిధ విభాగాల్లో తన సేవలు అందిస్తూ నియోజకవర్గంలోని ప్రతి ఒక్క టిడిపి నాయకునికి, కార్యకర్తకు అందుబాటులో వుండి అందరినీ తన ఆత్మీయులుగా భావిస్తూ కులమతాలకు అతీతంగా ప్రజలందరి ప్రేమాభిమానాలు చూరగొని తెలుగుదేశంపార్టీ విజయాలకు వి.యస్.ముక్తియార్ టిడిపి పార్టీకి చేసిన ఎనలేని కృషిని గుర్తించిన అధిష్టానం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షేక్ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ ఛైర్మన్ గా నియమించిన శుభసందర్భంగా ఆదివారం నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో ఆయనను ముస్లిం సాంప్రదాయ పద్ధతిలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సి.గుర్రప్పయాదవ్, తెలుగుదేశంపార్టీ కడప పార్లమెంటరీ మైనారిటీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి టప్పా మహబూబ్ బాష, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, ఉపాధ్యక్షుడు సిజె.వెంకటసుబ్బయ్య, కార్యదర్శి రహంతుల్లా, మేస్త్రి బాష తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి ప్రీ ప్రైమరీ స్కూల్స్ ను బలోపితం చేయాలి సీఐటీయు



ఆత్మకూరు రూరల్ మర్రిపాడు నవంబరు 23 (వుదయం ప్రతినిది): .అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనంతసాగరం ప్రాజెక్ట్ మహాసభ జరిగింది.అనంతసాగరం,మర్రిపాడు మండల అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్లు పాల్గొన్నారు.ఈ మహాసభకు ముఖ్య అతిథిగా వచ్చిన సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సుజాతమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని చెప్పిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్న వేతనాల పెంపు గురించి మాట్లాడటం లేదని అన్నారు.ప్రీ స్కూల్ ను బలోపితం చేయాలని 3నుండి 6సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రాలలో ఉండే విధంగా ప్రభుత్వం %+.ా% ఇవ్వాలని అన్నారు.ప్రీ స్కూల్ పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం అమలుచేయాలని, ప్రీస్కూల్ పిల్లలకు యూనిఫాం, టై, బెల్ట్, బూట్లు ఇవ్వాలని, పిల్లలకు ఇచ్చే మెనూ క్వాంటిటీని పెంచాలని అన్నారు.అలాగే %ఖీ.=.ా% యాప్ రద్దు చేయాలని, అంగన్వాడి లకు అదనపు పని భారం రద్దు చేసి ఆన్లైన్ వర్క్ తగ్గించాలని,ఆన్లైన్ వర్క్ కోసం కొత్త 5%+% ఫోన్లు ఇవ్వాలని అన్నారు. అంగన్వాడి లు ప్రభుత్వ ఉద్యోగులు అనే పదం తొలిగించి రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు పెంచాలని అన్నారు. అనంతరం 15మందితో నూతన ప్రాజెక్టు కమిటి ఎన్నుకొన్నారు.ప్రాజెక్ట్ కమిటి అధ్యక్షులు గా వసుంధర, ప్రాజెక్ట్ కార్యదర్శిగా సునీత, కోశాధికారిగా లక్ష్మి, ఉపాధ్యక్షురాలుగా నాగమణి సహాయ కార్యదర్శిగా ఆదిలక్ష్మి మరియు ప్రాజెక్టు కమిటీ గౌరవ అధ్యక్షులుగా బత్తల రత్తయ్య లను ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయకార్యదర్శి అన్వర్ బాషా, %జ×ఖ% అనంతసాగరం మండల అధ్యక్షులు మీరా మొహిద్దిన్ ,వెలుగు %ఏూా% ల నాయకురాలు లక్ష్మి వ్యవసాయ కార్మిక సంఘం అనంతసాగరం మండల కార్యదర్శి వెంకటేష్ మరియు అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

# పోలీసులు సివిల్ కేసులో కిడ్నాప్ చేస్తారా?

- పోలీసులు డబ్బులు రాబట్టడం కోసం కిడ్నాప్ చేయడం ఏంటి ?
- ప్రొద్దుటూరు లాంటి వ్యాపార కేంద్రంలో పోలీసులు ఇలా ప్రవర్తించడం ఏమిటి
- ఒక్క రోజంతా తీసుకెళ్లిన వాళ్లను పోలీసులు చిత్రహింసలకు గురి చేయడం దారుణం
- బంగారు వ్యాపారి శ్రీనివాస్ కిడ్నాప్ పై ఘాటుగా స్పందించిన ఎమ్మెల్యే వరద




ప్రొద్దుటూరు, నవంబర్ 23, (వుదయం ప్రతినిధి): స్వాతంత్రం వచ్చి 78 ఏళ్ల గడిచిన ప్రొద్దుటూరు ప్రజలకు మాత్రం స్వాతంత్రం రాలేదని శుక్రవారం బంగారు వ్యాపారి తనకంటి శ్రీనివాస్ ఉదంతాన్ని ఉదాహరిస్తూ ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తనదైన శైలిలో పోలీసు శాఖపై ధ్వజమెత్తారు. సివిల్ వుదంతాలలో పోలీసుల ప్రమేయం ఏమిటని ప్రశ్నిస్తూ శ్రీనివాసులు ఆయన సోదరుడు వెంకటస్వామిని పోలీసులు అక్రమంగా ఒక ప్రైవేట్ గెస్ట్ హౌస్ లో బంధించి ఏడు కోట్ల రూపాయల మేర సెటిల్మెంట్ చేయాలని చూశారన్నారు. శ్రీనివాసులు ఇంటికి వెళ్లి దౌర్జన్యంగా కోట్లాది రూపాయల విలువ చేసే ఆస్తి పత్రాలు, బంగారు దుకాణ తాళాలు తీసుకెళ్లారని, రక్షించవలసిన పోలీసులే ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడుతుంటే ప్రజలకు రక్షణ మాటేమిటన్నారు. ఉన్నతాధికారుల మెప్పుకోసం పోలీసులు ఇలా వ్యవహరించడం చట్ట వ్యతిరేకమైన చర్యని ఆయన అభిప్రాయపడుతూ, చట్టాన్ని రక్షించవలసిన పోలీసులే చట్టరీత్య వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటం సబబు కాదని హితువు పలికారు. ప్రొద్దుటూరు ఉన్నత అధికారులు ఈ ఉదంతం పై స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని, ఈ ఉదంతం త్వరలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళతానన్నారు. అనంతరం శ్రీనివాసులు భార్య లక్ష్మి మాట్లాడుతూ, తన భర్త కిడ్నాప్ వెనుక ప్రొద్దుటూరులోని ఒక ప్రముఖ బంగారు వ్యాపారవేత్త హస్తం ఉందని ఆరోపణలు గుప్పించారు. తన భర్తకు సంబంధంలేని అప్పులు తమపై బనాయించి హింసించడం పట్ల ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్తను కాపాడాలని ఎమ్మెల్యే వరదను లక్ష్మి కోరారు.

# కల్తీ మాంసం విక్రయిస్తే కఠిన చర్యలు

- పంచాయతీ ఇఓ నాగభూషణం రెడ్డి



వేంపల్లె, నవంబర్ 23,(వుదయం ప్రతినిధి): కల్తీ మాంసం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక పంచాయతీ ఇఓ నాగభూషణం రెడ్డి హెచ్చరించారు. ఆదివారం మాంసం విక్రయ కేంద్రాలపై తనిఖీ నిర్వహించారు. అనంతరం మృతి చెందిన 8 గొర్రెలను గుర్తించి, వీటిని దహనం చేశారు. అలాగే ఫ్రీజ్ లో దాచి ఉంచిన, చెడిపోయి ఉన్న మాంసాన్ని కాల్చివేశారు. ఈ సందర్భంగా ఇఓ మాట్లాడుతూ ఏవైనా అనుమానస్పదమైన కల్తీ మాంసం విక్రయిస్తే తమ దృష్టికి తీసుకురావాలని, వీటిపై తక్షణమే చర్యలు తీసుకుంటామని కొనుగోలు దారులకు విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆప్ నేత రహంతుల్లా, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ప్రొద్దుటూరు రూరల్ మండలం అధ్యక్షుని నియామకం



ప్రొద్దుటూరు, నవంబర్ 23, (వుదయం ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి ఆదేశాల మేరకు బిజెపి కడప జిల్లా జనరల్ సెక్రటరీ, నూతనంగా ప్రొద్దటూరు, జమలమడుగు, పులివెందుల, ఇంచార్జ్ బాధ్యత అందుకున్న కోనేటి కృష్ణ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నూతన రూరల్ కమిటీ అధ్యక్షుడిగా గోపిరెడ్డి మురళి రెడ్డిని, కమిటీ మెంబర్లను ఎన్నుకున్నారు..ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కో కన్వీనర్ గౌరీ శంకర్ ,1 వ పట్టణ అధ్యక్షుడు నరేంద్ర, 2 వ పట్టణ అధ్యక్షుడు పాలెం కిరణ్ కుమార్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ గురు ప్రసాద్, జిల్లా ఎక్సక్యూటివ్ మెంబర్ రవి శంకర్, అగస్తేశ్వర ఆలయ కమిటీ మెంబర్ విక్రాంత్, కడప జిల్లా సెక్రటరీ జయలక్ష్మి, కడప జిల్లా ఎక్సక్యూటివ్ మెంబర్ కొండయ్య, బిజేవైఎం పట్టణ అధ్యక్షుడు వరప్రసాద్, బోరెడ్డి సుధాకర్ నూతన కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమించిన రూరల్ మండల అధ్యక్షుడు మురళి కృష్ణారెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రూరల్ మండలంలో మరింత బలోపేతం అయ్యేటట్లు కృషి చేస్తానని దానికి కార్యకర్తలందరూ సహకరించి పార్టీ అభివృద్ధికి దోహదపడాలని కోరారు.

# ప్రేమ, సేవలే నిజమైన ఆధ్యాత్మికత

- డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్ రెడ్డి
- సేవ, దయ, సమానత్వం బాబా బోధనలు
- యువతలో సేవాభావం పెంపొందాలి
- మానవ విలువలు సమాజ శక్తి



కర్నూలు నవంబర్ 23 వుదయం ప్రతినిధి :ప్రేమ, సేవలే నిజమైన ఆధ్యాత్మికత అన్న శ్రీ సత్య సాయి బాబా సందేశాన్ని యువత ముందుకు తీసుకెళ్లాలని డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం శ్రీ సత్య సాయి బాబా జయంతి సందర్భంగా నగరపాలకలో బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ సతీష్ మాట్లాడుతూ.. మానవతా విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవనశైలిలో పాటించాలన్న బాబా బోధనలు నేటి సమాజానికి అవసరమని పేర్కొన్నారు. “సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస” వంటి మానవ విలువలను అమలులో పెట్టడం ద్వారా సమాజం మరింత సాత్వికంగా మారుతుందని అన్నారు. సేవ భరతీయ సంస్కృతిలో అత్యున్నతమైన ధర్మమని, పేదలు%-%, లహీన వర్గాల పట్ల ప్రేమ, దయ చూపడం బాబా జీవిత సారాంశమని ఆయన తెలిపారు. యువత సేవా మార్గంలో ముందుండి సమాజ మార్పుకు దోహదపడాలని డిప్యూటీ కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ఆర్ఐ తిప్పన్న, సిబ్బంది వినోద్, గోవిందు, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ అసెస్మెంట్ క్యాంపు



ప్రొద్దుటూరు, నవంబర్ 23, (వుదయం ప్రతినిధి): స్థానిక ప్రొద్దుటూరు మండలం, హౌసింగ్ బోర్డు లో ఆదివారం భవిత కేంద్రం లో మెడికల్ అసెస్మెంట్ క్యాంపు ని సమగ్ర శిక్షా, విద్యా శాఖ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సహిత విద్య సమన్వయ కర్త ఉమ్మడి రమణమూర్తి ఈ కార్యక్రమానికి అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ దివ్యంగులకు మెడికల్ అస్సెస్మెంట్ క్యాంపు అనేది ఒక మంచి అవకాశం. దివ్యంగులు తల్లితండ్రులు ప్రతి ఒక్కరు వీరి పట్ల ప్రేమభిమానాలు కలిగివుండాలని వారికీ సేవ చేసే భాగ్యం అందరికి రాదని, ఈ అవకాశాన్ని మీకు తెలిసిన వెంటనే మీ చుట్టూ పక్కల వారికీ తెలియ జెయాలనీ కొనియాడారు.ఈ సందర్భంగా ఐఈఆర్ పి సంగీత మాట్లాడుతూ తల్లితండ్రులు అందరూ మీ పిల్లల పురోగతి కి తొడ్పాడాలి అని తల్లితండ్రులు దివ్యంగులను చులకన చేయొద్దని చెప్పారు. ఈ కార్యక్రమం లో అలింకో టీం, ఆడియోలోజిస్ట్, ఐఇడిఎస్ఎస్, ఐఇఆర్ పి ఎస్,భవిత సి జి వి ఎస్, ఏపీ హెచ్ బి కాలనీ హెచ్ఎం, దివ్యంగులు పేరెంట్స్ పాల్గొన్నారు. కార్యక్రమం లో అందరు చురుగ్గా పాల్గొన్నారు.ఆడియోలోజిస్ట్ మమతా బధిరులకు పరీక్ష చేశారు.

# రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో జిల్లా క్రీడాకారుల ప్రతిభ



కర్నూలు నవంబర్ 23 వుదయం ప్రతినిధి :విశాఖపట్నంలో ఈ నెల 22 , 23 తేదీల్లో జరిగిన ఏపీ పదవ సబ్ జూనియర్, జూనియర్ వింటర్ ఇంటర్ డిస్టిక్ ఆక్వాటిక్ ఛాంపియన్ షిప్- 2025 రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో జిల్లా స్విమ్మర్స్ ప్రతిభ కనబరిచి ఒక గోల్డ్, 5 సిల్వర్, బ్రాంజ్ 5 మొత్తం 11 మెడల్స్ సాధించారు. ఇందులో గ్రూప్ 1 బాలల, బాలికల విభాగంలో ఇద్దరు క్రీడాకారులు జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారు. గ్రూప్- 1 బాలుర విభాగంలో దేవ్ శృత్ సాయి 800 ఫ్రీ స్టైల్ లో గోల్డ్, 50,100 మీటర్స్ బ్యాక్ స్ట్రోక్, 400 ఫ్రీ స్టైల్ లో సిల్వర్, 200 మీటర్స్ ఫ్రీ స్టైల్ లో బ్రాంజ్ మెడల్స్, బాలికల విభాగంలో పి .హేమలత 100 మీటర్స్ బట్టర్ ఫ్లై, 200 మీటర్స్ ఇండిజువల్ మిడ్లే లో సిల్వర్, 50, 100, 200 మీటర్స్ బ్యాక్ స్ట్రోక్ లో బ్రాంజ్ మెడల్స్, గ్రూప్ - 2 బాలికల విభాగంలో కె. శృతి 200 మీటర్స్ బ్యాక్ స్ట్రోక్ లో బ్రాంజ్ మెడల్ సాధించారు. ప్రతిభ కనబరిచిన సిమ్మర్లను డి ఎస్ డి ఓ భూపతిరావు, స్విమ్మింగ్ కోచ్ నటరాజ్, కర్నూలు డిస్ట్రిక్ట్ ఆక్వాటిక్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహ ఆచారి, సెక్రెటరీ రామకృష్ణ యాదవ్, ట్రెజరర్ పి .దస్తగిరి, జాయింట్ సెక్రెటరీలు రామకృష్ణ, శివరాజ్ అభినందించారు.

# పార్టీ కోసం అంకితభావంతో కలిసి పని చేస్తాము

- మాజీ డిసిసి అధ్యక్షులు కే బాబురావు



కర్నూలు నవంబర్ 23 వుదయం న్యూస్ ప్రతినిధి :పార్టీ కోసం అంకితభావంతో కలిసి పని చేస్తామని మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కే బాబురావు తెలియజేశారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బాబురావు మాట్లాడుతూ భారతదేశంలో సంఘటనలు జరుగుతుంటాయని పార్టీ కార్యాలయంలో జరిగిన సంఘటన యాదృచ్ఛికంగా జరిగిందే తప్ప, ద్వేషాలు మాత్రం నాకు కానీ నా మిత్రుడు నంద్యాల జిల్లా అధ్యక్షులు లక్ష్మి నరసింహ యాదవ్ కి ఎలాంటి అభిప్రాయ బేదం లేదని మేము కాంగ్రెస్ పార్టీ నాయకులము మేము కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసే అలాంటప్పుడు ఎలాంటి ద్వేషాలు ఉండవు ఉండబోవు కూడా కాంగ్రెస్ పార్టీలో పెద్ద పెద్ద నాయకులే పార్టీలో సస్పెండయి మళ్ళీ పార్టీలోకి వచ్చి పార్టీలోన వేసిన విత్తనం మళ్లీ ఏదో ఒక రోజు మొలకెత్తుతుంది. అలాగే కాంగ్రెస్ పార్టీకి పని చేస్తాము. నాయొక్క సస్పెన్షన్ ను ఎత్తి వేసినందుకు ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే , ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ , ఎపిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి ధన్యవాదములు. మా ప్రతి పక్షనేత రాహుల్ గాంధీ నా ప్రత్యేక వందనాలు. రాహుల్ గాంధీ అడుగు జాడలలో మేము నడుస్తాము. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యే వరకు మా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు కాంగ్రెస్ పార్టీకి పని చేస్తాం ఎన్ని ఒరిదుడుకులు వచ్చిన మళ్లీ లేచి పని చేస్తాం. నా సస్పెన్షన్ విషయంలో ఎపిసిసి అధ్యక్షురాలు అమ్మ తల్లి ఈ విధంగా జరిగింది ఇది పరిస్థితి అని చెప్పగానే తక్షణమే క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ లింగం శెట్టి ఈశ్వరరావు తో నేను మాట్లాడి కచ్చితంగా మీకు అండగా ఉంటాము. మీరు పార్టీ కోసం పని చేయండి. మీరు సీనియర్ నాయకులు ఈ సస్పెన్షన్ గురించి మీరు ఏమి భయపడకండి అని తక్షణమే నా సస్పెన్షన్ ను రద్దు చేయడం జరిగింది. ముఖ్యముగా వారికి ధన్యవాదములు అదేవిధంగా ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి నా యొక్క వందనములు క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ లింగం శెట్టి ఈశ్వరరావు కూడా నా వందనములు నా కంట్లో ప్రాణం ఉన్నంత వరకు మేము పార్టీకి పని చేస్తాం మాకు శత్రువులు ఎవరు లేరని మాకు అంత మిత్రువులు మా పార్టీకి శత్రువులుగా ఉంటారో వారిని మేము శత్రువులుగా భావిస్తాం కానీ మా పార్టీలో మేము ఎప్పటికీ శత్రువులము కాము. ఈ పత్రిక ముఖంగా మీకు తెలియజేస్తున్నాము. అదే విధముగా చాలా రోజుల తరువాత మా ఇంటికి వచ్చినట్టుంది సంతోషంగా ఉంది సంతోషంగానే పని చేస్తాము. కలిసి కట్టుగా అందరిని కలుపుకొని పార్టీ బలోపేతం కోసం ముందుకు వెళ్తాం ఇప్పటి వరకు కర్నూలు జిల్లాకు అధ్యక్షులు లేరు దానికి చింతిస్తున్నాము. ఇప్పటికి 9 నెలలు అవుతుంది జిల్లా అధ్యక్షులు లేరు కేంద్ర కమిటీ సభ్యులు వస్తున్నారు వారి ముందే అందరం కలిసి పార్టీ కి పని చేసే మంచి జిల్లా అధ్యక్షుడిని అందరమూ కలిసి అనుకుంటాము. ఈ కర్నూలు జిల్లాలోని ప్రతి నియోజకవర్గం లో మా జండా ఎగరవేస్తాం గతంలో నేను జిల్లా అధ్యక్షులు గా పార్టీకి పని చేసింది 11నెలలు మాత్రమే అయిన నా శక్తికి మించి పని చేశాను. ఇప్పటికయినా పార్టీకి పని చేస్తాము. ప్రతి నియోజకవర్గం లో కూడా కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తాము. రేపు స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా మాకు ఎలాంటి అడ్డంకులు వచ్చిన కూడా మేము కచ్చితంగా పోరాడతాం ప్రతి ఒక లీడర్ కూడా గెలిచేలా పోరాడతాము. అలాగే కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకెళ్తాం. అదే విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా ఉండే నాయకులు కర్నూలు జిల్లా లోనే ఉన్నారని గుర్తు చేస్తాము. ముఖ్యముగా విబేధాలు ఏవి ఉన్న కూడా మేము ఉండేది కాంగ్రెస్ జెండా కిందే మాకు కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి కాంగ్రెస్ పార్టీలో మేము ఒక కుటుంబము లాగే ఉంటామే తప్ప ఎలాంటి విబేధాలు ఉండవు. ఏ ఒక్కరి పైన కోపాలు లేవు ఎ రకాలైన గ్రూప్ లు లేవు మేము కాంగ్రెస్ పార్టీనీ కలిసి కట్టుగా ముందుకు తీసుకెళ్తాము అని బాబురావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సీ బజారన్న, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు డివి సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు ఈ లాజరస్, డిసిసి మాజీ సెక్రెటరీ బి సుబ్రహ్మణ్యం, ఎస్సీ సెల్ సిటీ అధ్యక్షులు డబ్బ్యు సత్యరాజు, ఐఎన్టియుసి సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, ఐదవ వార్డు ఇన్చార్జి హుస్సేన్ భాష మొదలగువారు పాల్గొన్నారు.

# చెట్లను నాటండి, జీవితాలను కాపాడండి



మధిర,నవంబర్ 23(వుదయం ప్రతినిధి) : మధిర మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు సాయినగర్ కాలనీ నందు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమమును షేర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమమునకు ముఖ్య అతిదులుగా కుంద కోటేశ్వరరావు,కుంద ఫౌండేషన్ వ్యవస్థాపకులు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా,ఐతం వెంకటేశ్వర్లు యెన్నం కోటేశ్వరరావు,లంకా కొండయ్య సామాజిక సేవకులు హెల్త్ సూపర్వైసర్ మరియు కాలనీ పెద్దలు వెంకటేశ్వరావు, శ్రీనివాసరెడ్డి, మరియు సాయినగర్ వాసులు పాల్గొని మొక్కలు నటినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యెన్నం కోటేశ్వరరావు మాట్లాడుతూ మొక్కలు ప్రతి మనిషికి అవసరం ఉన్నదని తనవంతుగా వారంలో ఒకసారి మొక్కలకు నీరు అందిచ్చేందుకు సహకారం ఇస్తామన్నారు. పట్టణ అధ్యక్షులు మిరియాల రమణగుప్త మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న మధిరకు మొక్కల అవసరం ఉన్నదని తనవంతు సహకారం అందిస్తామన్నారు. మరొక అతిధి ఐతం వెంకటేశ్వరావు చెపుతూ మొక్కలు నాటే కార్యక్రమము ను దెందుకూరులో ఏర్పాటు చేస్తామని ఈ మొక్కలకు ట్రీ గార్డ్ కర్రలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. సామాజిక సేవకులు మాధవరపు నాగేశ్వరావు రిటైర్డ్ ఎంపీడీఓ మాట్లాడుతూ సత్యసాయి బాబా జయంతి రోజున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉన్నదని తెలిపారు. ముఖ్య అతిధి కుంద కోటేశ్వరరావు మాట్లాడుతూ నాటిన మొక్కలను కాపాడితే ఈ కాలనీ వాసులకు చెట్ల కింద సేదతీర్చుకోటానికి బల్లలు ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమములో సాయినగర్ కమిటీ పెద్దలు మరియు షేర్ సేవా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనాడు రిపోర్టర్ మూర్తి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి తుమ్మల



సత్తుపల్లి ,నవంబర్ 23 (వుదయం ప్రతినిధి ): వేంసూరు మండలంలో ఈనాడు దినపత్రికలో రిపోర్టర్ గా పనిచేస్తున్న మూర్తి సతీమణి ఇటీవల స్వర్గస్తులైనారు. ఈ సందర్భంగా ఆదివారం రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మూర్తి కుటుంబ సభ్యులను పరామర్శించి కర్లపూడి హైమావతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మలతో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పుచ్చకాయల సోమిరెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ ఎండి ఫైజుద్దీన్ మాజీ జెడ్పిటిసి బొమ్మన పోయిన వెంకటేశ్వరరావు కుక్క పల్లి రామకృష్ణ గడిపర్తి రాంబాబు నున్న రంగారావు తుమ్మల అభిమానులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ బలోపేత కృషి యే నా లక్ష్యం

**గ్రూపులు, వర్గాలకు అతీతంగా పార్టీ పటిష్టతకు కృషి చేస్తా**

**తన నియామకానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు**



గజ్వేల్, నవంబర్ 23 (వుదయం ప్రతినిధి) : సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శ్రమిస్తానని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూ%శీ%కుంట అంక్షారెడ్డి స్పష్టం చేశారు. జిల్లా అధ్యక్షురాలుగా నియమితులైన సందర్భంగా జిల్లా ప్రాంతాల నుండి కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున్న నాయకులు కార్యకర్తలు ఆమెను ఆదివారం గజ్వేల్ నియోజకవర్గంలో శుభాకాంక్షలు తెలియజేసి, శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆంక్షా రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకష్టంతోనే తనకు ఈ పదవి దక్కిందని స్పష్టం చేశారు. ముఖ్యంగా వచ్చే సర్పంచ్, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం పొందేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ బలహీనంగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు జిల్లాలో గ్రూపులు, వర్గాలు లేకుండా ప్రతి ఒక్కరిని కలుపుకొని ముందుకు వెళ్తానని, అందరి ఆశీస్సులు తీసుకుంటానని చెప్పారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా కాంగ్రెస్ బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. క్రింది స్థాయి నుండి వచ్చిన తనకు కార్యకర్తల కష్టసుఖాలు తెలుసని, పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా ముందుకెళ్తే ఏదైనా సాధించవచ్చని పేర్కొన్నారు. త్వరలోనే జిల్లావ్యాప్తంగా పర్యటించి పార్టీ శ్రేణులను కలవడంతో పాటు అధిష్టానం ఆదేశాల మేరకు ముందుకెళ్తానని వివరించారు.

# తొండల గోపవరంలో ఇందిరమ్మ చీరల పంపిణీ.



మధిర,నవంబర్ 23,(వుదయం ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశానుసారం ప్రతిష్టాత్మకంగా తెలంగాణలో చేపట్టిన ఆడపడుచులకు ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమాన్ని మధిర మండలం తొండల గోపురం గ్రామపంచాయతీలో సి సి మురళి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ పాల్గొని ఆడపడుచులకు చీరల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ మల్లు భట్టి విక్రమార్క మహిళా సాధికారత కోసం పరితపిస్తూ మహిళలు గౌరవంగా ఉండాలని కోరుకుంటున్నారని ఆ ఆలోచనలో భాగంగా ఈరోజు ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమాన్నిచేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివోవాసిరెడ్డి సుజాత,ఎల్ ఉష చేబ్రోలు కృష్ణ వాని రెడ్డి రవికుమార్,వాసిరెడ్డివెంకటరావు,నరెడ్ల వెంకట రెడ్డి,షేక్ ఖన్నం సాహెబ్,

కాశి బోయిన శేషు కుమార్, వేల్పుల సత్యం, సూర్యదేవర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాగి ముఖేష్‌కు ఘన సన్మానం.



మధిర,నవంబర్ 23(వుదయం ప్రతినిధి) మధిర స్వేరోస్ ఆధ్వర్యంలో నాగులవంచ జూనియర్ కళాశాల అధ్యాపకులు.మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాగి ముఖేష్‌కు ఘన సన్మానం చేశారు. సమాజ సేవ పట్ల అంకితభావంతో ముందుకు సాగుతూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధి,అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలుస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతున్నందుకు గుర్తింపుగా ఈ సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ,మాగి ముఖేష్ సేవా కార్యక్రమాలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని,ఆయన సహకారంతో అనేక కుటుంబాలు వెలుగు చూశాయని పేర్కొన్నారు. మధిర నియోజకవర్గం స్వేరోస్ అధ్యక్షులు శాంపొంగు శ్యామ్ సుందర్ ప్రతినిధులు మాగి ముఖేష్‌ను అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, స్వేరోస్ సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# ఘనంగా పల్లపోతుల ప్రసాదరావు రాజ్యలక్ష్మి దంపతుల షష్టిపూర్తి వేడుకలు

**పెద్దల ఆశీర్వాదాలు మధ్య ఘనంగా షష్టిపూర్తి వేడుకలు**





మధిర,నవంబర్ 23(వుదయం ప్రతినిధి) : మధిర సేవా సమితి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అభిరామ్ అపార్ట్మెంట్లో మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతుల ప్రసాదరావు రాజ్యాలక్ష్మి దంపతులు షష్టిపూర్తి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మధిర సేవా సమితి సభ్యులు ముందుగా పల్లపోతుల ప్రసాదరావు ను ఘనంగా శాలువా కప్పి, ప్రశంసా పత్రం అందజేసి ఆత్మీయ ఆలింగనంతో సన్మానించారు.

ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ అధ్యక్షులు ప్రసాదరావు 60 సంవత్సరాలు పూర్తయినా కూడా నేటికి సమాజంలో తన వంతు కర్తవ్యంగా సమాజ సేవలో విరివిగా పాల్గొనటం సంతోషకరం అన్నారు. వల్లపోతుల ప్రసాదరావు ఆధ్వర్యంలో మధిర సేవా సమితి ద్వారా నిర్వహిస్తున్న ఎన్నో సేవా కార్యక్రమాలునిర్వహించారన్నారుఅనాధలకు అన్నదానం నిర్వహించడంలో, పేదలకు చీరెలు దుప్పట్లు పంపిణీ విషయంలో, వ్యాపారులకు గొడుగులు పంపిణీ విషయంలో ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలను మధిర సేవా సమితి ద్వారా చేయుటం జరిగిందన్నారు. ఆదివారం ప్రసాదరావు రాజలక్ష్మి దంపతులకు షష్టిపూర్తి వేడుకలు ఘనంగా నిర్వహించడం సంతోషకరమన్నారు. మును ముందు ఈ దంపతులు ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొని వారు ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని కోరారు. ముందుగా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు ఆర్యవైశ్య సంఘ నేతలు, ఆర్యవైశ్య ప్రముఖులు కోనా జనార్దన రావు,రంగా వెంకటేశ్వర్లు, రంగా అప్పారావు,రంగా హనుమంతరావు, రంగా శ్రీనివాసరావు, దేవి శెట్టి రంగారావు, పుల్ల ఖండంసత్యనారాయణ మూర్తి, పుల్ల ఖండం చంద్రశేఖర్, డోకుపర్తి సత్యంబాబు,శీలం వెంకటరెడ్డి దంపతులు,వంగవీటి రాజ శేఖర్,చారుగుండ్ల నరసింహమూర్తి,కాకర పర్తి శ్రీనివాస రావు,కుంచం కృష్ణారావు పాల్గొని షష్టిపూర్తి కార్యక్రమం వధూవరులను అష్ట ఐశ్వర్యాలు,ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మధిర సేవాసమితి సభ్యులు,మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ సభ్యులు, సేవాసమితి ప్రధాన కార్యదర్శి మువ్వా రామకృష్ణ,ఆర్గనైజింగ్ కార్యదర్శి జంగా నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు చల్లా సత్యనారాయణ, కోశాధికారి లింగంపల్లి అప్పారావు, షేక్ జహంగీర్, నకిరికంటి గోవింద్, వేముల నవీన్ కుమార్,నకిరేకంటి గోవిందు, వందనపు శ్రీనివాసరావు,చెదేరామకోటేశ్వరరావు, బాణాల శంకరాచారి, కృష్ణ మూర్తి, కళావతి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చీరలు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



సత్తుపల్లి నవంబర్ 23 ( వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నట్లుగా శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలిపారు. ఆదివారం ఎం ఆర్ గార్డెన్లో సాగిన ఇంద్రమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ళు తదితర పథకాలు మహిళల కోసం అమలు చేస్తున్నట్లు తెలిపారు.

దివంగత ప్రధాని ఇందిరాగాంధీ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన నడుస్తుందన్నారు. మహిళా అభివృద్ధి లక్ష్యంగా పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతి మహిళ కాంగ్రెస్ పట్ల విశ్వాసం గా ఉండాలని, వచ్చే పంచాయతీ ఎన్నికల్లో పోటీ జరిగే ప్రతి చోటా కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం కృషి జరపాలని కోరారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఏసిపి వసుంధర యాదవ్ తాసిల్దార్ సత్యనారాయణ సత్తుపల్లి ఎంపీడీవో నాగేశ్వరరావు వేంసూర్ ఎంపీడీవో కావ్య మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ సొసైటీ అధ్యక్షుడు చల్లగుళ్ళ కృష్ణయ్య మందపాటి సుబ్బారెడ్డి గాదే చెన్నారావు పింగళి సామ్యూల్ దొడ్డ శ్రీనివాసరావు ఎండి గఫార్ దూదిపాల రాంబాబు కంటే అప్పారావు నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ కార్యాలయంలో శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు



మహబూబ్ నగర్ ,నవంబర్ 23 (వుదయం ప్రతినిధి) :సత్య సాయి బాబా చూపిన సేవ, ధర్మ మార్గం ఎల్లవేళలా అనుసరణీయం అని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించిన శ్రీ సత్య సాయి బాబా శత జయంతి కార్యక్రమం సందర్భంగా ఆయన చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మానవ సేవే పరమావదిగా సేవా కార్యక్రమాలు చేపట్టి విశిష్ట స్థానం సంపాదించారని అన్నారు. ప్రేమ, ఆధ్యాత్మిక బోధనలతో ప్రపంచవ్యాప్తంగా లక్షలాది భక్తుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని ఆమె అన్నారు .కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,జిల్లా పౌర సంబంధాల అధికారి పి.శ్రీనివాస్,కలెక్టరేట్ ఏ.ఓ సువర్ణ రాజ్,కలెక్టరేట్ సిబ్బందిపాల్గొన్నారు.

# విద్యార్థులకు భగవద్గీత కంఠస్థ పోటీలు



నారాయణపేట ,నవంబర్ 23 (వుదయం ప్రతినిధి) : నారాయణపేట జిల్లా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలు స్థానిక సరస్వతి శిశు మందిర్ లో ఆదివారం నిర్వహించారు. ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత స్థాయి విద్యార్థుల వరకు ఈ పోటీలు నిర్వహించారు. ఒకటవ తరగతి వరకు నిర్వహించిన పోటీలో ప్రథమ మోక్షిత మరాఠీ( ఎస్ఎస్ మందిర్ అశోక్ నగర్ ), ద్వితీయ తనుశ్రీ, (శ్రీ సాయి హై స్కూల్ ధన్వాడ) పొందింది. అలాగే మద్యమిక స్థాయిలో ప్రథమ పి. నందిత(భారతి స్కూల్ మరికల్), ద్వితీయ నితీష్ రెడ్డి(అక్షర స్కూల్ మక్తల్), ప్రాథమిక స్థాయిలో ప్రథమ ప్రణవ్(నోబెల్ హై స్కూల్ మరికల్) ద్వితీయ శ్రీనిధి(అక్షర స్కూల్ మక్తల్) విద్యార్థిని గెలుపొందింది. అలాగే చివరగా ఉన్నత స్థాయిలో ప్రథమ వై. కృష్ణవేణి (శ్రీవాణి హై స్కూల్ మరికల్), ద్వితీయ స్థానంలో ఈ నరేందర్ (శ్రీ సాయి సరస్వతి ధన్వాడ) నిలిచాడు. ప్రథమ కనపరిచిన వారందరికీ బహుమతుల ప్రధానోత్సవం త్వరలోనే ఉంటుందని తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రథమ కనపర్చిన విద్యార్థులు హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలో పాల్గొంటారని తెలిపారు. న్యాయ నిర్ణేతలు గా డాక్టర్ కృష్ణారెడ్డి, మరాటి వెంకట్ రాములు, దత్తు ఆచార్య, పురుషోత్తం, శ్రీనివాస్ రెడ్డి, ఏ రాములు, దత్తప్ప ఆచార్య లు వ్యవహరించగా కార్యక్రమంలో జిల్లా విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి కన్న శివకుమార్, రామ్మోహన్ రావు, ప్రిన్సిపాల్ శేషమ్మ ,

కడదాసు ప్రవీణ్ కుమార్, వడ్ల శ్రావణ్ కుమార్, సందీప్, ఉమాదేవి, సంపంగి కృష్ణ, ఆకాష్, చక్రి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ

- **ఉప్పల ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్**



వెల్దండ నవంబర్ 23 (వు దయం ప్రతినిధి) బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు మండలం కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఉప్పల ట్రస్ట్ చైర్మన్ వెంకటేష్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ అన్ని మండలాల అన్ని గ్రామాల కార్యకర్తల నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారుఆర్.ఎస్.పి పుట్టినరోజు సందర్భంగా ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల వెంకటేష్ మండల వ్యాప్తంగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు పుట్ట రామిరెడ్డి,, వెంకటేశ్వరరావు, చంద్ర మోహన్ రెడ్డి, ఐజాక్, శేఖర్, జోగయ్య, అశోక్, నిరంజన్, ప్రసాద్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.